మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

తిరుపతి | బుధవారం • 22-3-2023 • సంపుటి:7 • సంచిక:77 • పేజీలు:8 • వెల:రూ.5

AMARAVATHI | ANANTHAPURAM | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHBUBNAGAR | WARANGAL | KHAMMAM

చైత్రమాసం, బుధవారం, తిథి: పాడ్యమి, రా. 8.21 వరకు, నక్షత్రం: ఉత్తరాభాద్ర, మ.3.32 వరకు, వర్జ్యం: ఉ.2.50-4.20 వరకు, దుర్ముహూర్తం: లేదు, రాహుకాలం: మ.12.23-1.53 వరకు

ఉరి వేసి చంపడం క్రూరం..

మరేవిధంగా శిక్షను అమలు చేద్దాం

మరణ శిక్షలపై సుప్రీంకోర్టులో విచారణ

న్యూఢిల్లీ, మార్చి 21: కొన్ని కేసుల్లో కోర్టులు మరణశిణ విధిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఇవాళ ఆ అంశంపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. మెడకు ఉరి వేసి చంపడం కన్నా.. నొప్పి లేనటువంటి ఇతర పద్ధతుల్లో ప్రాణాలు తీసే వీలు ఉందా అని ఇవాళ సుప్రీంకోర్టు ప్రశ్నించింది. మెడకు ఉరి వేసి శిక్షించడం కన్నా.. తక్కువ స్థాయిలో నొప్పితో చనిపోయే పద్ధతులగురించి సమాచారాన్ని సేకరించి, ఆ అంశాన్ని చర్చించాలని సుప్రీంకోర్టు కేంద్రాన్ని కోరింది. ఉరిశిక్ష ప్రభావం గురించి స్టడీ చేసి రిపోర్టు ఇవ్వాలని అటార్నీ జనరల్ ఆర్ వెంకటరమణిని సుప్రీంకోర్టు

..మిగతా 2లో

క్షిపణి రావొచ్చు.. ఆకాశాన్ని గమనిస్తూ ఉండండి

ఐసీసీకి మెద్వదేవ్ వార్నింగ్



మాస్కో, మార్చి 21: క్షిపణులతో దాడి చేయగలమంటూ అంతర్జాతీయ న్యాయస్థానానికి హెచ్చరికలు జారీ చేశారు రష్యా సెక్యూరిటీ కౌన్సిల్ డిప్యూటీ ఛైర్మన్ దిమిత్రి మెద్వదేవ్. రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు ఐసీసీ అరెస్టు వారెంట్ జారీ చేసిన నేపథ్యంలో ఈ తీవ్ర

..మిగతా 2లో

అధికార, విపక్షాల పోటాపోటీ నినాదాలు..

పార్లమెంటులో కొనసాగుతున్న వాయిదాల పర్వం..

ఉభయసభలు గురువారానికి వాయిదా

న్యూఢిల్లీ, మార్చి 21: పార్లమెంట్‌లో రభస కంటిన్యూ అవుతూనే ఉన్నది. రెండో విడత బడ్జెట్ సమావేశాలు ప్రారంభమై దాదాపు 10 రోజులు కావస్తున్నా ఉభయసభల్లో వాయిదాల పర్వం మాత్రం ఆగడం లేదు. అదానీ-హిండెన్‌బర్గ్ వ్యవహారంపై

..మిగతా 2లో

గోరుముద్ద మరింత మెరుగ్గా..

మన పిల్లలకు మంచి జరగాలని నా తపన, తాపత్రయం

విద్యార్థులు పౌష్టికాహారలోపంతో బాధపడకూడదు

దాని కోసమే రాగి జావ అందిస్తున్నాం

ఏడాదికి రూ. 86 కోట్ల ఖర్చు

రాష్ట్రవ్యాప్తంగా 44,392 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లోని 37,63,698 మంది విద్యార్థులకు లబ్ధి

పిల్లల మేధో వికాసం పెంపునకు కృషి

సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి

అమరావతి, మార్చి 21 (మనం న్యూస్): పిల్లలకు మంచి మేనమామలా, పిల్లల తల్లులకు మంచి అన్నలా జగనన్న గోరుముద్ద అనే కార్యక్రమాన్ని తీసుకువచ్చాను. ఏడాదికి రూ.1824 కోట్లను గోరుముద్ద కార్యక్రమానికి ఖర్చు చేస్తున్నాం. ఇందులో రోజుకో మెనూతో పిల్లలకు పౌష్టికాహారం అందిస్తున్నాం. గోరుముద్దను మరింత పటిష్టం చేస్తూ పిల్లలకు ఈరోజు నుంచి రాగిజావ అందించే గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నాం అని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. జగనన్న గోరుముద్దలో మరో పోషకాహారం జతచేస్తూ నేటి నుంచి బడి పిల్లలకు ఉదయం పూట రాగి జావ అందించే కార్యక్రమాన్ని సీఎం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్గా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. దేవుడి దయతో ఈరోజు మరో మంచి కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నాం. రాష్ట్ర వ్యాప్తంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ కార్యక్రమంలో పాల్గొంటున్న ప్రతి ఒక్క పాప, బాబుకు, వారి తల్లిదండ్రులకు ప్రతి ఒక్క ఉపాధ్యాయుడుకి, బోధనేతర సిబ్బందికి, గోరుముద్దలో భాగంగా పరిశుభ్రంగా, రుచికరంగా వండిపెడుతున్న అమ్మలకు.. ప్రతి ఒక్కరికీ నా అభినందనలతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నాను. మనం అధికారంలోకి వచ్చిన మొట్టమొదటి రోజు నుంచి కూడా.. ప్రతి అడుగులోనూ బడి మానేసే పిల్లల సంఖ్యను ఎలా తగ్గించాలి.. బడులలో సదుపాయాలు మెరుగుపర్చడం ఎలా.. బడి పిల్లల మేధో వికాసానికి కావాల్సిన వాతావరణాన్ని కల్పించడం ఎలా.. పెద్ద చదువులను చదివించడానికి ప్రోత్సహించడమెలా.. అన్న ఇటువంటి అంశాల మీద ప్రత్యేకమైన దృష్టి పెడుతూ ప్రతి అడుగులోనూ ఇవి తీసుకొచ్చే ప్రయత్నం చేసుకుంటూ వచ్చాం. అందులో భాగంగానే సంపూర్ణ పోషణం అనే కార్యక్రమం..

..మిగతా 2లో

ప్లీజ్ మోదీజీ.. బడ్జెట్ ఆపొద్దు

ప్రధానికి ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ లేఖ

న్యూఢిల్లీ, మార్చి 21: ఢిల్లీలోని ఆప్ ప్రభుత్వం, కేంద్రం మధ్య విభేదాలు మరోసారి భగ్గుమన్నాయి. ఈసారి దిల్లీ బడ్జెట్ రెండు వర్గాల మధ్య తాజా ప్రతిష్టంభనకు కారణమైంది. దీనిపై ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ప్రధాని నరేంద్రమోదీకి లేఖ రాశారు. బడ్జెట్‌ను ఆపొద్దని అందులో కోరారు. '75ఏళ్ల స్వతంత్ర భారత చరిత్రలో ఇలా ఒక రాష్ట్రస్థాయి బడ్జెట్‌ను ఆపడం ఇదే మొదటిసారి. మీరెందుకు ఢిల్లీ ప్రజల పట్ల ఆగ్రహంతో ఉన్నారు. బడ్జెట్ను అడ్డుకోవద్దని దిల్లీ ప్రజలు రెండుచేతులు జోడించి కోరుతున్నారు' అని ఆ లేఖలో పేర్కొన్నారు. మంగళవారం ఢిల్లీ అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టడం లేదని నిన్న కేజ్రీవాల్ వెల్లడించారు. అందుకు కేంద్రప్రభుత్వ వైఖరే కారణమని విమర్శలు గుప్పించారు. ఈ క్రమంలోనే తాజా లేఖను రాశారు. ప్రస్తుతం ఢిల్లీ బడ్జెట్ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా వద్ద నిలిచిపోయింది. ఆప్ ప్రభుత్వం ప్రకటనలపై చేసిన ఖర్చు, ఢిల్లీలో ఆయుష్మాన్ భారత్ అమలు చేయకపోవడం, దేశ రాజధాని నగరంలో అభివృద్ధి పనుల కోసం కేటాయించిన నిధులు తక్కువగా ఉండడం.. వంటి పలు అంశాలపై ఉన్న

..మిగతా 2లో

కేంద్ర మంత్రి గడ్కరీకి బెదిరింపు కాల్స్

ముంబయి, మార్చి 21: మహారాష్ట్రలోని నాగపూర్‌లో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కార్యాలయానికి గుర్తుతెలియని వ్యక్తి నుంచి బెదిరింపు కాల్స్ వచ్చాయి. ఖమ్లా ప్రాంతంలోని గడ్కరీ ప్రజా సంబంధాల కార్యాలయ ల్యాండ్లైన్ నెంబర్కు అజ్ఞాత వ్యక్తి కాల్ చేసి రూ. 10 కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. కాగా ఈ ఏడాది జనవరిలో నితిన్ గడ్కరీ నివాసానికి బెదిరింపు కాల్స్ చేసిన వ్యక్తి తాను దావూద్ ఇబ్రహీం గ్యాంగ్ సభ్యుడినని చెబుతూ రూ. 100 కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. గడ్కరీ పీఆర్ కార్యాలయానికి జనవరి 14న మూడు బెదిరింపు కాల్స్ వచ్చాయి. అప్రమత్తమైన పోలీసులు మంత్రి నివాసంతో పాటు కార్యాలయం వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. ఈ

..మిగతా 2లో

రాష్ట్ర ప్రజలకు శుభాలు జరగాలి

సీఎం జగన్ శ్రీ శోభకృత్ నామ సంవత్సర శుభాకాంక్షలు

అమరావతి, మార్చి 21 (మనం న్యూస్): తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని.. శ్రీ శోభకృత్ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి.. శ్రీ శోభకృత్ నామ సంవత్సరాది సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికి ముఖ్యమంత్రి శుభాకాంక్షలు తెలిపారు. షడ్రుచుల సమ్మేళనంతో ప్రారంభమయ్యే ఉగాది.. తెలుగు లోగిళ్ళలో నూతన సంవత్సర శోభను తెస్తూ, కొత్త లక్ష్యాలకు, కొత్త ఆలోచనలకు, ప్రతి ఒక్కరి ఉజ్వల భవిష్యత్తుకు, తద్వారా రాష్ట్ర సమగ్రాభివృద్ధికి దోహదపడాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. శోభకృత్ నామ సంవత్సరంలో రాష్ట్ర ప్రజలకు అన్నీ శుభాలు జరగాలని; సమృద్ధిగా వానలు కురవాలని

తెలుగువారందరికీ ఉగాది శుభాకాంక్షలు

తెలుగు రాష్ట్రాలకు ప్రగతి శోభ రావాలి

టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు

అమరావతి, మార్చి 21 (మనం న్యూస్): శ్రీ శుభకృత్ నామ సంవత్సర ఘడియలు మరికొన్ని గంటల్లో ముగియనుండగా, శ్రీ శోభకృత్ నామ సంవత్సర శుభ ఘడియలు ప్రవేశించనున్నాయి. ఈ సందర్భంగా టీడీపీ అధినేత చంద్రబాబు ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు వారికి ప్రత్యేకమైన ఉగాది పండుగ సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న తెలుగు ప్రజలతో పాటు...దేశ విదేశాల్లో ఉన్న తెలుగు

..మిగతా 2లో

తెలుగు కుటుంబాలు శోభాయమానం కావాలి

జనసేన అధినేత పవన్ కల్యాణ్

అమరావతి, మార్చి 21 (మనం న్యూస్): తెలుగు సంవత్సరాది ఉగాది సందర్భంగా జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ తెలుగు ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీ శుభకృత్ నామ సంవత్సరం నిష్క్రమిస్తూ శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ప్రవేశిస్తోందని, ఈ శుభ ఘడియల్లో రైతులు, కార్మికులు, వ్యాపార, వాణిజ్యవేత్తలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, సోదర సోదరీమణులందరికీ శుభాకాంక్షలు తెలుపుతున్నట్టు వెల్లడించారు. ఉగాది నాడు తెలుగు కుటుంబాలు శోభాయమానం కావాలని ఆకాంక్షించారు. మన పండుగలన్నీ ప్రకృతితో పెనవేసుకున్నవేనని, అందుకే మన

..మిగతా 2లో

దేశ సరిహద్దుల్లో అప్రమత్తం

అమృత్‌పాల్ సింగ్ కోసం కొనసాగుతున్న వేట..

80 వేల మంది పోలీసులు ఏం చేస్తున్నారు?

అమృత్‌పాల్ పరారీపై న్యాయస్థానం ఆగ్రహం

ఛండీగఢ్, మార్చి 21: వారిస్ పంజాబ్ డీ చీఫ్ అమృత్‌పాల్ సింగ్ దేశం నుంచి తప్పించుకునే అవకాశం ఉన్నందున సరిహద్దు భద్రతా దళం..

..మిగతా 2లో

అమరావతిలో మళ్లీ అలజడి..

ఆర్ 5జోన్ ఏర్పాటు చేస్తూ గెజిట్ జారీ

కోర్టుకు వెళ్లేందుకు సిద్ధమైన రైతులు

అమరావతి, మార్చి 21 (మనం న్యూస్): ఏపీ రాజధాని అమరావతిలో మరోసారి అలజడి మొదలైంది. రైతుల అభిప్రాయాన్ని పట్టించుకోకుండా రాజధానిలో ఆర్ 5 జోన్ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం గెజిట్ జారీ చేసింది. మంగళగిరి మండలం కృష్ణాయపాలెం, నిడమర్రు, కురగల్లు, తుళ్లూరు మండలంలోని మందడం, ఐనవోలు గ్రామాల పరిధిలో దాదాపు 900 ఎకరాలను ఆర్-5 జోన్ పరిధిలోకి ప్రభుత్వం తీసుకొచ్చింది. ఆర్-5 జోన్ ఏర్పాటుపై 2022 అక్టోబరులోనే ప్రభుత్వం జీవో

..మిగతా 2లో

ప్రత్యేక హోదా ముగిసిన అధ్యాయం

మరోసారి తేల్చి చెప్పిన కేంద్రం

న్యూఢిల్లీ, మార్చి 21: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా అనేది ముగిసిన అధ్యాయమని కేంద్ర ప్రభుత్వం మరోసారి తేల్చి చెప్పింది. 14వ ఆర్థిక సంఘం సిఫారసు మేరకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర హోంశాఖ స్పష్టం చేసింది. ఆర్థిక లోటు భర్తీకి 14వ ఆర్థిక సంఘం ఏపీకి నిధులు కేటాయించిందా? అని వైకాపా ఎంపీలు లావు శ్రీకృష్ణదేవరాయలు, బాలశౌరి అడిగిన ప్రశ్నకు కేంద్ర హోం శాఖ సహాయమంత్రి నిత్యానందరాయ్ లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. ''14వ ఆర్థిక సంఘం సిఫారసు ప్రకారం ప్రత్యేక హోదా రాష్ట్రాలకు, ఇతర రాష్ట్రాలకు మధ్య తేడా లేకుండా పోయింది. అందుకే ప్రత్యేక హోదాకు బదులుగా ఆంధ్రప్రదేశ్కు ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించాం. 2015 నుంచి 2018 వరకు ఈఏపీ పథకాలకు తీసుకున్న రుణాలపై వడ్డీని కూడా చెల్లించాం. అందుకోసం రూ.15.81 కోట్లు విడుదల చేశాం'' అని నిత్యానందరాయ్ వెల్లడించారు.

ఢిల్లీలో భూప్రకంపనలు..

భయాందోళనల్లో ప్రజలు!

న్యూఢిల్లీ, మార్చి 21: దేశ రాజధాని ఢిల్లీ, పరిసర ప్రాంతాల్లో భూమి స్వల్పంగా కంపించింది. ఢిల్లీ, నోయిడాతో పాటు ఉత్తర భారతదేశంలోని వివిధ ప్రాంతాల్లో భూ ప్రకంపనలు చోటు చేసుకున్నట్లు అధికారులు ధృవీకరించారు. భూ ప్రకంపనలతో ఇళ్లలోంచి

..మిగతా 2లో

జనసేనతో పేరుకు మాత్రమే పొత్తు

వైసీపీతో బీజేపీ కలిసిపోయిందనే ప్రచారం.. నష్టం చేసింది

బీజేపీ నేత మాధవ్ కీలక వ్యాఖ్యలు

అమరావతి, మార్చి 21 (మనం న్యూస్): ఇటీవల ఏపీలో జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు రాజకీయ పార్టీల్లో కాక రేపాయి. సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని అన్ని పార్టీలు అప్రమత్తమయ్యాయి. ఇవాళ విజయవాడలో జరిగిన పదాధికారుల సమావేశంలో బీజేపీ నేత పీవీఎన్ మాధవ్ ఎమ్మెల్సీ ఎన్నికలపై స్పందించారు. 'జనసేన మాతో కలిసి రావడం లేదని మా ఆరోపణ. జనసేనతో పేరుకు మాత్రమే పొత్తు అనే పరిస్థితి ఉండటం వల్ల ఎమ్మెల్సీ ఎన్నికల్లో నష్టం జరిగింది. బీజేపీకు దూరం కావాలంటే జనసేన ఇష్టం. కలిసి సాగాలనుకుంటే మాత్రం క్షేత్రస్థాయిలో కార్యక్రమాలు చేయాలి. అప్పుడే

..మిగతా 2లో

అవినీతిలో నోబెల్., నటనలో ఆస్కార్ చంద్రబాబుకే

అమరావతి, మార్చి 21 (మనం న్యూస్): టీడీపీ నేతలు, చంద్రబాబుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు మంత్రి గుడివాడ అమర్నాథ్. కుంభకోణాల్లో చంద్రబాబు ఎంత సిద్ధహస్తుడో చెప్పడానికి నారా స్కిల్ స్కామ్ ఉదాహరణ.. ఈ స్కామ్‌లో ఇప్పటికే కీలక నిందితులను ఈడీ విచారిస్తోంది. అరెస్ట్ అవ్వకుండా మిగిలింది చంద్రబాబు., ఆయన కొడుకే. సీమెన్స్‌తో ట్రై పార్టీ ఒప్పందం., గ్రాంట్ ఇన్ ఎయిడ్ అంతా బూటకం. ఈ స్కామ్ వెనుక పుత్రరత్నం ప్రమేయం ఉంది. తండ్రి కొడుకులు పంది కొక్కుల్లా ప్రజాధనం తినేశారు. ఈ విషయం సీమెన్స్ నిర్ధారించింది.. ఏలేరు స్కామ్., స్టాంప్ పేపర్ల కుంభకోణం., హైటెక్ సిటీ నుంచి అమరావతి వరకు చంద్రబాబు హయం అంతా అవినీతి మయం అన్నారు మంత్రి అమర్నాథ్. అవినీతిలో నోబెల్., యాక్టింగ్‌లో ఆస్కార్ చంద్రబాబుకు ఇవ్వాలనేది నా ఆకాంక్ష.ఫోరెన్సిక్ ఆడిట్, షాడో ఫైల్స్ ద్వారా స్కిల్ డవలప్ మెంట్ కోసులో పూర్తి ఆధారాలను దర్యాప్తు సంస్థలు సేకరించాయి.. స్కిల్ స్కామ్

..మిగతా 2లో

మంచిమాట

మనకెప్పుడూ తగినంత కాలం ఉండనే ఉంటుంది. కానీ దానిని జాగ్రత్తగా వినియోగించుకోవడమే తెలుసుకోవాలి.

శుభోదయం

సెలవు

పాఠకులు, ఏజెంట్లు, ప్రకటన కర్తలు, శ్రేయోభిలాషులకు ఉగాది పండుగ శుభాకాంక్షలు. పండుగ సందర్భంగా నేడు (బుధవారం) కార్యాలయానికి సెలవు. కావున గురువారం సంచిక వెలువడదు. పునఃదర్శనం శుక్రవారం

క్షిపణి రావొచ్చు.. ఆకాశాన్ని గమనిస్తూ ఉండండి

(మొదటిపేజీ తరువాయి)

హెచ్చరికలు వెలువడ్డాయి. 'ప్రతి ఒక్కరు భగవంతుడు, క్షిపణులకు జవాబుదారీగా ఉంటారు. ఉత్తర సముద్రంలోని రష్యానౌక నుంచి హేగ్‌లోని భవనంపైకి హైపర్ సోనిక్ క్షిపణి దాడి ఊహించడం సాధ్యమే' అంటూ హెచ్చరించారు. ఆకాశాన్ని సునిశితంగా గమనిస్తూ ఉండండి అంటూ జడ్జీలపై బెదిరింపులకు దిగారు. అలాగే ఐసీసీ ఒక దయనీయ అంతర్జాతీయ సంస్థ అంటూ వ్యాఖ్యానించారు.

ఏప్రిల్ ఒకటి నుంచి నో ఐఫోన్స్

2024 అధ్యక్ష ఎన్నికల సన్నాహాల్లో పాలుపంచుకునే అధికారులు మార్చి చివరినాటికి యాపిల్ ఐఫోన్లను వాడటం ఆపాలని క్రెమ్లిన్ నుంచి ఆదేశాలు వెలువడ్డాయి. ఏప్రిల్ ఒకటి నుంచి తమ ఐఫోన్లను మార్చేయాలని స్పష్టం చేసింది. పాశ్చాత్య నిఘా వర్గాలు ఈ పరికరాల నుంచి సమాచారం సేకరించడానికి వీలుండొచ్చనే అంచనాలతో ముందుజాగ్రత్త చర్యగా ఈ నిర్ణయం తీసుకుంది. ఉక్రెయిన్‌లోని ఆక్రమిత ప్రాంతాల నుంచి రష్యాకు పిల్లలను చట్టవిరుద్ధంగా తరలించడం వంటి యుద్ధ నేరాలకు బాధ్యుడిగా పుతిన్‌ను పేర్కొంటూ ఈ వారెంట్ జారీ చేసినట్లు ఐసీసీ స్పష్టం చేసింది. అయితే.. తాము ఐసీసీని గుర్తించడం లేదని, అందువల్ల దాని చర్యలు రష్యాపై చెల్లుబాటుకావని క్రెమ్లిన్ఇప్పటికే స్పష్టం చేసింది. మరోవైపు.. పుతిన్‌ను అదుపులోకి తీసుకునే అవకాశాలు అసాధ్యమని నివేదికలు చెబుతున్నాయి.

అధికార, విపక్షాల పోటాపోటీ నినాదాలు..

(మొదటిపేజీ తరువాయి)

జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేయాలని విపక్షాలు పట్టుపడుతుండగా.. లండన్‌లోని కేంబ్రిడ్జి యూనివర్సిటీలో చేసిన ప్రసంగంపై రాహుల్ గాంధీ క్షమాపణలు చెప్పాలని అధికారపక్ష సభ్యులు ఎదురుదాడి చేస్తున్నారు. ఇవాళ ఉదయం 11 గంటలకు ఉభయసభలు ప్రారంభం కాగానే ప్రతిపక్ష ఎంపీలు అదానీ అంశంపై జేపీసీ కోసం పట్టుబట్టారు. ఆ వెంటనే అధికారపక్షం ఎంపీలు కూడా రోజులాగే రాహుల్‌గాంధీ స్పీచ్ అంశాన్ని లేవనెత్తారు. రాహుల్గాంధీ క్షమాపణలు చెప్పాలన్న డిమాండ్‌తో ఎదురుదాడికి దిగారు. దాంతో అటు రాజ్యసభలో, ఇటు లోక్‌సభలో గందరగోళం చెలరేగింది. ఇరువర్గాల సభ్యులు పోటాపోటీ నినాదాలతో సభలను హోరెత్తించారు. లోక్‌సభలో స్పీకర్ ఓంబిర్లా, రాజ్యసభలో చైర్మన్ జగదీప్ ధన్కర్ ఆందోళన చేస్తున్న సభ్యులకు నచ్చజెప్పే ప్రయత్నం చేసినా వారు వినిపించుకోలేదు. దాంతో ముందుగా ఉభయసభలు మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదాపడ్డాయి. ఒంటిగంటకు లోక్‌సభ స్పీకర్, రాజ్యసభ చైర్మన్ వేర్వేరుగా ఆల్ పార్టీ మీటింగ్ ఏర్పాటు చేసి మాట్లాడినా ఫలితం లేకుండా పోయింది. మధ్యాహ్నం రెండు గంటలకు ఉభయసభలు తిరిగి ప్రారంభమైనా సేమ్ సీన్ రిపీట్ అయ్యింది. దాంతో ఉభయ సభలు గురువారానికి వాయిదా పడ్డాయి.

ఉరి వేసి చంపడం క్రూరం..

(మొదటిపేజీ తరువాయి)

కోరింది. ఈ అంశంపై నిపుణుల కమిటీ వేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు సుప్రీంకోర్టు చెప్పింది. మరణశిక్ష పడ్డవాళ్లకు నొప్పి లేకుండా చావును ఇవ్వాలన్న అంశంపై దాఖలైన పిటిషన్ విచారణ నేపథ్యంలో కోర్టు ఈ అంశాన్ని పేర్కొన్నది. ఉరికి బదులుగా తుపాకీతో కాల్చడం, ప్రాణాంతక ఇంజెక్షన్ ఇవ్వడం, ఎలక్ట్రిక్ షాక్ లాంటి పద్ధతులను అమలు చేయాలంటూ పిటీషన్‌లో సూచించారు. మెడకు ఉరి వేసి చంపడం అనే చాలా క్రూరమైన పద్ధతి అని లా కమీషన్ లాయర్ రిషి మల్హోత్రా తెలిపారు. ఇది చాలా ఆలోచించాల్సిన అంశమే అని, కానీ దీనిపై సైంటిఫిక్ డేటా అవసరమని, నొప్పుల గురించి స్టడీ చేసిన డేటా ఇవ్వాలని, త్వరలో కమిటీని ఏర్పాటు చేస్తామని సీజేఐ డీవై చంద్రచూడ్ తెలిపారు. ఈ కేసు విచారణను మే 2వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు ఆయన చెప్పారు. కేసు విచారణ సమయంలో.. వివిధ రకాల మరణాల గురించి జడ్జీలు డిస్కస్ చేశారు. అమెరికాలో లీథల్ ఇంజెక్షన్ ఇచ్చి శిక్ష విధించే పద్ధతి అమలులో ఉన్నా.. ఆ పద్ధతిలో కూడా నొప్పి ఉన్నట్లు జస్టిస్ పీఎస్ నర్సింహా అభిప్రాయపడ్డారు. ఇంజెక్షన్ ద్వారా చంపడమూ నొప్పే అని, ఇక షూటింగ్ అంటే అదో మిలిటరీ గేమ్ అవుతుందని, ఇది మానవ హక్కుల్ని ఉల్లంఘించినట్లే అని సీజేఐ చంద్రచూడ్ అన్నారు. ఒకవేళ ప్రాణాంతక ఇంజెక్షన్ విధానాన్ని ఆశ్రయిస్తే, అప్పుడు ఎటువంటి కెమికల్ వాడాలన్న దానిపై రీసర్చ్ చేయాలని జడ్జిలు అభిప్రాయపడ్డారు. ఉరి తీయడాన్ని రాజ్యాంగ వ్యతిరేకంగా ప్రకటిస్తే, అప్పుడు ఇతర పద్ధతుల గురించి తెలుసుకోవాల్సి ఉంటుందని జస్టిస్ చంద్రచూడ్ అన్నారు.

కేంద్ర మంత్రి గడ్కరీకి బెదిరింపు కాల్స్

(మొదటిపేజీ తరువాయి)

ఘటనకు సంబంధించి దర్యాప్తు చేపట్టిన పోలీసులు కాలర్‌ను జయేష్ పూజారిగా గుర్తించారు. తన డిమాండ్ నెరవేర్చకుంటే బాంబుతో మంత్రికి హాని తలపెడతానని అతడు బెదిరించాడు. జయేష్ పూజారి హిందల్గ జైలు ఖైదీ అని, గతంలో ఓ హత్య కేసులో కోర్టు అతడికి మరణ శిక్ష విధించిందని దర్యాప్తులో వెల్లడైంది. మరోవైపు గడ్కరీపై సోషల్ మీడియాలో అభ్యంతరకర కామెంట్స్ పెడుతున్న వ్యక్తిపై నాగపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు.

దేశ సరిహద్దుల్లో అప్రమత్తం

(మొదటిపేజీ తరువాయి)

సశాస్త్ర సీమా బల్‌కి కేంద్రం సందేశం పంపడంతో నేపాల్, పాకిస్తాన్‌తో సహా అంతర్జాతీయ సరిహద్దుల్లో భద్రతా దళాలు అప్రమత్తం అయ్యాయి. ఖలిస్తానీ నాయకుడు అమృతపాల్ సింగ్‌పై వేట సాగుతున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని అంతర్జాతీయ సరిహద్దుల్లో నియమించిన తమ బలగాలను ఆదేశించాలని సరిహద్దు భద్రతా దళం, సశాస్త్ర సీమా బల్ చీఫ్‌లను కేంద్ర హోంశాఖ కోరింది. అతని కోసం వెతుకులాట మంగళవారానికి నాలుగో రోజుకు చేరుకుందని ప్రభుత్వ ఉన్నత వర్గాలు తెలిపాయి. ఇంటెలిజెన్స్ సమాచారం ప్రకారం నేపాల్, పంజాబ్, బంగ్లాదేశ్‌లతో ఉన్న అంతర్జాతీయ సరిహద్దులలోని అన్ని కీలక సరిహద్దు అవుట్‌పోస్టులు, అక్కడ ఉన్న బీఎస్ఎఫ్, ఎస్ఎస్బీ సరిహద్దు యూనిట్ల నుంచి అమృతపాల్ సింగ్ దేశం నుండి తప్పించుకోవచ్చనే సమాచారం ప్రకారం హై అలర్ట్‌గా ఉండాలని సందేశంతో అప్రమత్తం చేశారు. రాడికల్ స్వీయ-శైలి సిక్కు బోధకుడు దేశం విడిచి వెళ్లకుండా ఉండటానికి అంతర్జాతీయ సరిహద్దుల వద్ద అమృతపాల్ సింగ్ చిత్రాలు కూడా ప్రసారం చేయబడ్డాయి. రెండు పారామిలటరీ బలగాలు ఇప్పటికే తమ ఫీల్ యూనిట్లకు అవసరమైన అన్ని ఇన్‌పుట్లను అమృత్‌పాల్ సింగ్ ఫోటోలతో పంపాయని ఒక సీనియర్ అధికారి తెలిపారు.

తెలుగు కుటుంబాలు శోభాయమానం కావాలి

(మొదటిపేజీ తరువాయి)

పండుగలకు అంత శోభ చేకూరుతుందని వివరించారు. సంక్రాంతి నాటికి పంట చేతికందితే, ఉగాదితో వ్యవసాయ పనులు ప్రారంభం అవుతాయని వెల్లడించారు. ఈ తెలుగు సంవత్సరం ప్రజలకు ఆరోగ్యం, సిరిసంపదలు ప్రసాదించాలని కోరుతున్నానని పేర్కొన్నారు. ఈ మేరకు ముందస్తు సందేశం వెలువరించారు.

'గోరుముద్ద' మరింత మెరుగ్గా..

(మొదటిపేజీ తరువాయి)

అంటే గర్భవతులుగా ఉన్న మహిళలు, పాలిచ్చే తల్లులు, ఆరు నెలల వయస్సు నుంచి ఆరు సంవత్సరాల వరకూ అంగన్వాడీలలో ఉంటున్న పిల్లలకు సంపూర్ణ పోషణద్వారా పౌష్టికాహారాన్ని అందిస్తున్నాం.

ప్రతి అడుగులోనూ చేయిపట్టి నడిపిస్తూ..

ఆ తర్వాత విద్యాకానుక, నాడు-నేడు, ఇంగ్లిషు మీడియం, సీబీఎస్ఈ సిలబస్, బైలింగువల్ టెక్స్ట్‌బుక్స్, ఆరో తరగతి నుంచి ప్రతి తరగతిగదిలోనూ ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ (ఐఎఫ్పీ ప్యానెల్స్) ద్వారా డిజిటల్ బోధనను ప్రభుత్వ బడులలో మన పిల్లలందరికీ తీసుకొస్తున్నాం. 8వ తరగతిలోకి వచ్చిన వెంటనే పిల్లలకు ట్యాబులు ఇవ్వడం.. ఇలా ప్రతి అడుగులోనూ పిల్లలను చేయిపట్టి నడిపిస్తున్నాం. పిల్లలను ప్రోత్సహించేందుకు అమ్మ ఒడి అనే కార్యక్రమాన్ని తీసుకొచ్చాం.

ఉన్నత విద్యలోనూ సమూల మార్పులు...

ఉన్నత విద్యలో కూడా సమూలమైన మార్పులు తీసుకొస్తూ.. జాబ్ ఓరియెంటెడ్ కరిక్యులమ్ తీసుకొచ్చాం. ఇంటర్నషిప్పు తప్పనిసరిచేస్తూ.. ఆన్లైన్ వర్టికల్స్ని కరిక్యులమ్కు అనుసంధానం చేస్తున్నాం. విద్యాదీవెన, వసతి దీవెన కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. ప్రతి అడుగులోనూ మన పిల్లలందరికీ భావి ప్రపంచంతో పోటీపడేలా వాళ్లు అక్కడ నెగ్గేలా ప్రతి అడుగు వేస్తున్నాం. అందులో భాగంగానే విద్యాకానుక అమలు చేస్తున్నాం.

మరింత పటిష్టంగా గోరుముద్ద- రాగిజావ

గోరుముద్ద కార్యక్రమాన్ని మరింతగా పటిష్టంగా అమలు చేసేలా అడుగులు వేస్తున్నాం. గోరుముద్దను ఇప్పటికే రోజుకొక మెనూతో అమలు చేస్తున్నాం. ఇందులో ఇవ్వాళ్టి నుంచి రాగిజావ కూడా పిల్లలకు అందిస్తూ.. గోరుముద్దను మరింత మెరుగ్గా చేయడానికే ప్రయత్నాలు చేస్తున్నాం. ఈ జాగిజావ వల్ల పిల్లలకు ఐరన్, కాల్షియం కంటెంట్ పెంచడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది. 1 నుంచి 10 తరగతి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 44,392 స్కూళ్లలో ఉన్న దాదాపు 38లక్షల మంది పిల్లలకు

గోరుముద్ద ద్వారా పౌష్టికాహారాన్ని అందిస్తున్నాం.

గతానికీ ఇప్పటికీ తేడా...

మన ప్రభుత్వం రాకముందు పరిస్థితులు ఎలా ఉన్నాయి.. ఇప్పుడు పరిస్థితులు ఎలా ఉన్నాయి.. ఒక సారి తేడాను గమనించండి. గతంలో మిడ్ డే మీల్స్ అంటూ గత ప్రభుత్వ హయాంలో మొత్తం సంవత్సరం అంతా కలిపినా కూడా ఏడాదికి కేవలం రూ.450 కోట్లు కూడా ఖర్చు చేయలేని పరిస్థితి. వండిపెట్టే ఆయాలకు రూ.1000 ఇస్తూ.. అది కూడా 8-10 నెలలు బకాయిలు పెట్టే పరిస్థితి ఉండేది. చివరకు సరుకులు కూడా 6-8 నెలలుగా బకాయిలు పెట్టే పరిస్థితి. ఇలా బకాయిల పెడితే క్వాలిటీ అనేది ఉండదు. అలాంటి అధ్వాన్నమైన పరిస్థితుల నుంచి గోరుముద్ద అనే కార్యక్రమం ద్వారా రోజుకొక మెనుతో పూర్తిగా మార్చి.. ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపడుతోంది. గతంలో రూ.450 కోట్లు ఉన్న బడ్జెట్ నుంచి ఇప్పుడు ఏడాదికి రూ.1824 కోట్ల రూపాయలు గోరుముద్ద అనే కార్యక్రమం ఖర్చు చేస్తున్నాం. ఇందులో రోజుకో మెనూతో పిల్లలకు భోజనం అందిస్తున్నాం.

మన పిల్లలకు మంచి జరగాలని ప్రతి అడుగులోనూ మంచి చేయాలని తపన, తాపత్రయం పడుతున్న మనందరి ప్రభుత్వానికి దేవుడి చల్లని దయ ఉండాలని ఆశిస్తున్నాను. అదే విధంగా పిల్లలతో పాటు వారి తల్లిదండ్రుల ఆశీస్సులు మెండుగా ఎప్పుడూ ప్రభుత్వానికి ఉండాలని మనసారా కోరుకుంటూ రాగిజావ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నాను.

రాష్ట్రంలో మరో మూడు పాలిటెక్నిక్ కాలేజీలు

ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం.. ఉత్తర్వులు జారీ

అమరావతి: యువతకు మంచి భవిష్యత్తు అందించాలనే ఆలోచనలను ఆచరణలో పెడుతూ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రూ.100 కోట్లతో 3 పాలిటెక్నిక్ కాలేజీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు ప్రభుత్వ కార్యదర్శి సౌరభ్ గౌర్ సోమవారం గెజిట్ విడుదల చేశారు. ఈ వివరాలను ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ తెలిపారు. నంద్యాల జిల్లా బేతంచెర్ల, అనంతపురం జిల్లా గుంతకల్, వైయస్ఆర్ జిల్లా మైదుకూరుల్లో పాలిటెక్నిక్ కాలేజీలను ఏర్పాటు చేయనున్నామన్నారు. ఈ కాలేజీలు అందుబాటులోకి వస్తే మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, సివిల్, కెమికల్, మెటలర్జికల్ విభాగాల్లో డిప్లొమా కోర్సుల కోసం సుదూర ప్రాంతాలు వెళ్లాల్సిన అవసరం ఉండదని చెప్పారు. ముఖ్యంగా గ్రామీణ యువతకు మరింత వెసులుబాటు ఉంటుందన్నారు. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్య శిక్షణ మరింత మెరుగుపడి విద్య పూర్తవగానే ఉపాధి అవకాశాలు మెండుగా లభిస్తాయని తెలిపారు. మంజూరైన 3 పాలిటెక్నిక్ కాలేజీల్లో ఒకదాన్ని రూ.30 కోట్లతో తన నియోజకవర్గం డోన్ పరిధిలోని బేతంచెర్లలో ఏర్పాటు చేస్తుండటం పట్ల సీఎం వైఎస్ జగన్కు బుగ్గన రాజేంద్రనాథ్ కృతజ్ఞతలు తెలియజేశారు. 3 కాలేజీలను వెనుకబడిన రాయలసీమ ప్రాంతానికే కేటాయించడం పట్ల ధన్యవాదాలు తెలిపారు.

దోపిడీ చేసిన వారు తప్పించుకోలేరు

స్కిల్ డెవలప్మెంట్ స్కాం సీఎం వైయస్ జగన్ ట్వీట్

తాడేపల్లి: దోపిడీ చేసిన వారు చట్టం నుంచి, ప్రజల నుంచి తప్పించుకోలేరని ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. స్కిల్ డెవలప్మెంట్ స్కాం సీఎం వైయస్ జగన్ ట్వీట్ చేశారు. చంద్రబాబు ప్రభుత్వ హయాంలో జరిగిన స్కిల్ డెవలప్మెంట్ స్కాం అసెంబ్లీలో సోమవారం వాడి వేడి చర్చ జరిగింది. స్కిల్ డెవలప్మెంట్ స్కామ్ను చంద్రబాబు అండ్ కో ఎంత చాకచక్యంగా చేశారో అసెంబ్లీలో చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి వివరించారు. అనంతరం స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్‌లో స్కాం అసెంబ్లీలో ప్రస్తావించిన కొన్ని అంశాలను సీఎం వైయస్ జగన్ ట్వీట్ చేశారు. 'అర్హులైన వారికి నేరుగా నగదు జమ చేసే డీబీటీని ఈ ప్రభుత్వం చేస్తుంటే..గత ప్రభుత్వం దోచుకో, పంచుకో, తినుకో... అనే డీపీటీ కార్యక్రమం చేసింది. స్కిల్ డెవలప్మెంట్ పేరుతో రూ.371 కోట్ల ప్రజాధనం దోపిడీ జరిగింది. దోపిడీచేసిన వారు చట్టం నుంచి, ప్రజలనుంచి తప్పించుకోలేరు' అని ట్వీట్ చేశారు. కాగా, స్కిల్ పేరిట గత ప్రభుత్వం అడ్డంగా దోచుకుందని అసెంబ్లీలో గత చంద్రబాబు ప్రభుత్వం తీరును ఎండగట్టారు సీఎం జగన్. 'రాష్ట్రంలోనే కాదు దేశ చరిత్రలోనే అతిపెద్ద స్కామ్ ఇది. డబ్బులు దోచేయడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య. డబ్బులు కొట్టేయడంలో చంద్రబాబు చూపించిన అతిపెద్ద స్కిల్ ఇది. రూ.371 కోట్లు హారతి కర్పూరంలా మాయం చేశారు. ఈ డబ్బులను షెల్ కంపెనీ ద్వారా మళ్లించారు. విదేశీ లాటరీ తరహాలో స్కాంకు పాల్పడ్డారు. పక్కా స్కిల్ క్రిమినల్ చేసిన స్కామ్ ఇది.

నారా చంద్రబాబు నాయుడు అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు. కేబినెట్లో ఒకటి చెప్పి వాస్తవంగా మరొకటి చేశారు. ఈ స్కామ్ ఏపీలో మొదలై విదేశాలకు పాకింది' అని సీఎం వైయస్ జగన్ స్పష్టం చేశారు.

సీఎం వైయస్ జగన్ ట్వీట్ ఇలా..

అర్హులైన వారికి నేరుగా నగదు జమచేసే డీబీటీ కార్యక్రమాన్ని ఈ ప్రభుత్వం చేస్తుంటే, గత ప్రభుత్వం దోచుకో, పంచుకో, తినుకోడీపీటీ కార్యక్రమం చేసింది. స్కిల్డెవలప్మెంట్ పేరుతో రూ. 371 కోట్ల ప్రజాధనం దోపిడీ జరిగింది. దోపిడీచేసిన వారు చట్టం నుంచి, ప్రజలనుంచి తప్పించుకోలేరు.

ఎన్టీఆర్ బొమ్మతో రూ.100 నాణెం..

త్వరలో మార్కెట్‌లోకి విడుదల

హైదరాబాద్, మార్చి 21 (మనం న్యూస్): టీడీపీ వ్యవస్థాపకుడు, దివంగత మాజీ సీఎం ఎన్టీఆర్ శత జయంత్యుత్సవాల వేళ కేంద్ర ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. ఎన్టీఆర్ బొమ్మతో రూ.100 వెండి నాణెం ముద్రణపై కేంద్రం మంగళవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. 50 శాతం వెండి, 40 శాతం రాగి, 5 శాతం నికెల్, 5శాతం జింకుతో నాణెం తయారీ ఉండాలని కేంద్రం నిర్ణయించింది. ఎన్టీఆర్ బొమ్మతో రూ.100 నాణెం త్వరలో మార్కెట్లోకి రానుందని అధికారులు వెల్లడించారు.

స్కిల్ కుంభకోణంలో కర్త, కర్మ, క్రియ చంద్రబాబే

మంత్రి మేరుగ నాగార్జున



విజయవాడ: గత ప్రభుత్వంలో స్కిల్ డెవలప్మెంట్ కుంభకోణంలో కర్త, కర్మ, క్రియ చంద్రబాబే అని మంత్రి మేరుగ నాగార్జు విమర్శించారు. మంత్రి మేరుగ మీడియాతో మాట్లాడుతూ.. స్కిల్ డెవలప్మెంట్ స్కాంలో చంద్రబాబు ఏ1 ముద్దాయి. స్కిల్ కుంభకోణంలో కర్త, కర్మ, క్రియ చంద్రబాబే. పథకం ప్రకారమే రూ. 371 కోట్లను దోచుకున్నారు. స్కిల్ కుంభకోణాన్ని పక్కదారి పట్టించేందుకే అసెంబ్లీ సాక్షిగా దళిత ఎమ్మెల్యేలపై దాడి చేయించాడు. దళిత ఎమ్మెల్యేలపై దాడి వ్యవహారంలో చంద్రబాబు, అచ్చెన్నాయుడుపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలి. స్పీకర్ పట్ల టీడీపీ సభ్యులు దారుణంగా వ్యవహరించారు. స్కిల్ స్కాం నుంచి చంద్రబాబును ఎవరూ కాపాడలేరు.

మళ్లీ అధికారం మాదే..

ప్రజలంతా జగనే రావాలని కోరుకుంటున్నారు

మంత్రి ఆర్కే రోజా

అమరావతి, మార్చి 21 (మనం న్యూస్): మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో గెలవగానే మళ్లీ అధికారంలోకి వచ్చేది తామేనంటూ టీడీపీ నేతలు పగటి కలలు కంటున్నారని మంత్రి రోజా ఎద్దేవా చేశారు. 2019లో ఎన్నికలు జరిగినప్పటి నుంచి ఒక్క ఎన్నికలో కూడా టీడీపీ గెలవలేదని... దీంతో, ఆ పార్టీ నేతలు పిచ్చెక్కిపోయారని అన్నారు. శవాల నోట్లో తీర్థం పోసినట్టుగా టీడీపీకి ఊహించని విధంగా మూడు ఎమ్మెల్సీలు వచ్చాయని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆ ఎమ్మెల్సీలు పార్టీ సింబల్ తో, సొంత ఓట్లతో గెలవలేదని చెప్పారు. అయినా ఏదో ఘనకార్యం సాధించినట్టు సంబరాలు చేసుకుంటున్నారని అన్నారు. టీడీపీ నేతలు అహంకారం నెత్తికెక్కి అసెంబ్లీలో స్పీకర్ ను అవమానించి, ఆయనపై దాడి చేయడం దారుణమని చెప్పారు. రాష్ట్ర ప్రజలంతా మళ్లీ జగనే రావాలని కోరుకుంటున్నారని చెప్పారు.

ప్లీజ్ మోదీజీ.. బడ్జెట్ ఆపొద్దు

(మొదటిపేజీ తరువాయి)

అనుమానాలను నివృత్తి చేయాలని కేజ్రీవాల్ ప్రభుత్వాన్ని కోరామని కేంద్ర హోం శాఖ వెల్లడించింది. వీటికి సమాధానం ఇస్తూ.. బడ్జెట్ ప్రతులను మళ్లీ పంపాలని కోరినట్లు చెప్పింది. నాలుగురోజులుగా సమాధానాల కోసం ఎదురు చూస్తున్నట్లు వెల్లడించింది. కేంద్రం వద్ద బడ్జెట్ నిలిచిపోయిందని, మంగళవా రం దానిని ప్రవేశపెట్టడం లేదని, ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఉండవని కేజ్రీవాల్ ప్రకటించారు. దాంతో కేంద్రం నుంచి ఈ స్పందన వచ్చింది. ఇదిలా ఉంటే.. కేంద్రం లెవనెత్తిన ప్రశ్నలు అసంబద్ధమైనవని, తమను ఇబ్బంది పెట్టేందుకే ఈ విధంగా వ్యవహరిస్తున్నారని ఢిల్లీ ఆర్థిక మంత్రి కైలాశ్ గహ్లోత్ ఆరోపిస్తున్నారు.

రాష్ట్ర ప్రజలకు శుభాలు జరగాలి..

(మొదటిపేజీ తరువాయి)

పంటలు బాగా పండాలని, రైతులకు మేలు కలగాలని, సకల వృత్తుల వారు ఆనందంగా ఉండాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, పల్లెల్లో, పట్టణాల్లో ప్రతి ఇల్లూ కళకళలాడాలని, మన సంస్కృతీ సంప్రదాయాలు కలకాలం వర్ధిల్లాలని ముఖ్యమంత్రి అభిలషించారు. శోభకృత్ నామ సంవత్సరంలో ఇంటింటా ఆయురారోగ్యాలు, సిరిసంపదలు, ఆనందాలు నిండాలని అభిలషించారు. కాగా, తెలుగు లోగిళ్లలో ఈ నెల 22వ తేదీన అంటే బుధవారం ఉగాది పండుగను జరుపుకోనున్న విషయం విదితమే. రాష్ట్రంలోని ఆలయాల్లో ఉగాది వేడుకల నిర్వహణకు ప్రత్యేక ఏర్పాట్లు జరుగుతున్నాయి.

తెలుగువారందరికీ ఉగాది శుభాకాంక్షలు

(మొదటిపేజీ తరువాయి)

వారందరికీ ఉగాది శుభాకాంక్షలు. మనందరం శోభకృత్ నామ తెలుగు సంవత్సరంలో అడుగు పెడుతున్నాం. శోభను కలిగించేది శోభకృత్. ఈ ఏడాది తెలుగు రాష్ట్రాలకు ప్రగతి శోభ రావాలి. చీకట్లు తొలగిపోయి అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే నవోదయం రావాలి. ప్రకృతిలో కలిగే మార్పుకు సంకేతంగా ఉగాది జరుపుకుంటాం. అలాగే మన జీవితంలో కూడా కొత్త ఏడాది శుభప్రదమైన మార్పును తేవాలని ఆకాంక్షిద్దాం. ఆంధ్రప్రదేశ్ ప్రజల జీవితాల్లో కొత్త ఏడాది పెనుమార్పులు తేబోతుంది అని ఉగాదికి మూడు రోజుల ముందే మనకు అర్థం అయ్యింది. ప్రజలు ఉగాది పంచాంగం ముందే చెప్పేశారు. ఇది రాష్ట్రానికి శుభసూచకం. శుభప్రదమైన ఆ మార్పును స్వాగతిద్దాం. ఈ ఉగాది మీ ఇంటిల్లిపాదికీ శుభాలను కలిగించాలని, మీ కుటుంబ సభ్యులకు ఆనందాన్ని, ఆరోగ్యాన్ని, అభివృద్ధిని అందించాలని కోరుకుంటూ...తెలుగు ప్రజలందరికీ శోభకృత్ నామ సంవత్సర శుభాకాంక్షలు.

అమరావతిలో మళ్లీ అలజడి..

(మొదటిపేజీ తరువాయి)

విడుదల చేసింది. ప్రభుత్వ నిర్ణయం సరికాదని, జీవోను వ్యతిరేకిస్తూ అప్పట్లో రాజధాని రైతులు కోర్టుకు వెళ్లారు. కనీసం రైతుల అభిప్రాయాలు తీసుకోలేదని కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కోర్టు ఆదేశాలతో అధికారులు రాజధాని గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. ప్రభుత్వ నిర్ణయాన్ని మూకుమ్మడిగా రాజధాని రైతులు వ్యతిరేకించారు. అయినా, రైతుల అభిప్రాయాన్ని పట్టించుకోకుండా ప్రభుత్వం ఆర్-5 జోన్ ఏర్పాటుపై గెజిట్ విడుదల చేసింది. పేద వర్గాల ఇళ్ల కోసం భూములు కేటాయిస్తున్నట్టు గెజిట్లో పేర్కొంది. ప్రభుత్వ నిర్ణయాన్ని మరోసారి కోర్టులో సవాలు చేసేందుకు రాజధాని రైతులు సిద్ధమయ్యారు.

ఏమిటీ ఆర్5 జోన్?

రాజధాని బృహత్ ప్రణాళిక ప్రకారం ఇప్పటి వరకు 4 నివాస జోన్లు ఉండేవి. మాస్టర్ ప్లాన్ ప్రకారం రాజధానిలో ఇంతవరకు ఆర్-1 (ప్రస్తుత గ్రామాలు), ఆర్-2 (తక్కువ సాంద్రత గృహాలు), ఆర్-3 (తక్కువ నుంచి మధ్య స్థాయి సాంద్రత కలిగిన గృహాలు), ఆర్-4 (హైడెన్సిటీ జోన్) పేర్లతో 4 రకాల నివాస జోన్లు ఉండేవి. అయితే, రాజధానిలోని కృష్ణాయపాలెం, వెంకటపాలెం, నిడమర్రు, కురగల్లు, మందడం, ఐనవోలు గ్రామాల పరిధిలోని 967.25 ఎకరాలను నివాస ప్రాంతాలుగా ప్రభుత్వం ప్రకటించింది. అందులోని 900.97 ఎకరాలను ఆర్-5 జోన్గా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం గెజిట్ జారీ చేసింది.

జనసేనతో పేరుకు మాత్రమే పొత్తు

(మొదటిపేజీ తరువాయి)

ప్రజల్లో నమ్మకం ఏర్పడుతుంది. తమ అభ్యర్థికి జనసేన మద్దతుందని పీడీఎఫ్ ప్రచారం చేసింది. పీడీఎఫ్ ప్రకటన ఖండించాలని కోరినా జనసేన చేయలేదు. మేం వైసీపీతో ఉన్నామన్న ప్రచారాన్ని ప్రజలు నమ్మారు. బీజేపీ అధిష్ఠానానికి చెప్పే అన్నీ చేస్తున్నామని వైసీపీ ప్రచారం చేస్తోంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ ప్రచారాన్ని ప్రజలు నమ్మారని భావిస్తున్నాం. వైసీపీతో బీజేపీ కలిసిపోయిందనే ప్రచారం కూడా నష్టం చేసింది. వైసీపీ వేసిన అపవాదును తుడిచివేసేందుకు ప్రయత్నిస్తాం. మే నెలలో రాష్ట్ర ప్రభుత్వంపై ఛార్జ్‌షీట్ వేస్తాం. పొత్తుల విషయంలో అనేక ఆలోచనలు ఉన్నాయి. ఆ విషయాన్ని పార్టీ అధిష్ఠానం చూసుకుంటుంది'' అని మాధవ్ తెలిపారు. ఇటీవల జరిగిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ నేత మాధవ్‌కు 10,884 మొదటి ప్రాధాన్యత ఓట్లు పోలైన విషయం తెలిసిందే. శాసనమండలిలో ఉత్తరాంధ్ర, తూర్పు రాయలసీమ, పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలను తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకుంది.

అవినీతిలో నోబెల్., నటనలో ఆస్కార్ చంద్రబాబుకే

(మొదటిపేజీ తరువాయి)

మరో యూరో లాటరీ లాంటి స్కీమ్.. రాజధానికి ఎమ్మెల్సీ ఎన్నికల ఓటమికి సంబంధం లేదు. పులివెందులలో లోకేష్ పోట

జిల్లా ప్రజలకు పోలీస్ అధికారులకు సిబ్బందికి తెలుగు నూతన సంవత్సరాది శుభాకాంక్షలు

● జిల్లా ఎస్పీ పి. పరమేశ్వర రెడ్డి ఐపీఎస్

తిరుపతి, మార్చి 21, మనం న్యూస్: తెలుగు నూతన సంవత్సరాది శ్రీ శోభకృతు నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులకు సిబ్బందికి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలను జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉగాది పర్వదినాన్ని అన్ని వర్గాల ప్రజలు ఆనందోత్సవాలతో, సుఖ సంతోషాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ సంవత్సరంలో ప్రజలందరి జీవితాల్లో శుభ సంతోషాలు కలిగి వుండాలి అని, ప్రజలంతా రాగద్వేషాలకు అతీతంగా మనం బాగుండాలి... మనతోపాటు అందరూ బాగుండాలి.. అనే మనసుతో అందరూ స్నేహ భావంతో మేలగి సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు.

నగర ప్రజలందరికి తెలుగు నూతన సంవత్సరాది శుభాకాంక్షలు

● నగర మేయర్ డాక్టర్ శిరీష

తిరుపతి, మార్చి 21, మనం న్యూస్: తెలుగు నూతన సంవత్సరాది శ్రీ శోభకృతు నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా నగర ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మేయర్ గారు మాట్లాడుతూ ఉగాది పర్వదినాన్ని అన్ని వర్గాల ప్రజలు ఆనందోత్సవాలతో, సుఖ సంతోషాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షించారు. శ్రీ శోభకృతు నామ సంవత్సరంలో ప్రజలందరి జీవితాల్లో శుభ సంతోషాలు వుండాలి అని, ప్రజలంతా బాగుండాలని కోరుకుంటున్నాను.

చిన్నస్వామి నాయుడు మృతి పార్టీకి తీరని లోటు

● గాలి మురళీ నాయుడు

తొట్టంబేడు, మార్చి 21, మనం న్యూస్: మండలంలోని ఇలగనూరు గ్రామానికి చెందిన చిన్న స్వామి నాయుడు అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం జరిగింది.ఆయన భౌతిక కాయానికి మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళీ నాయుడు, దివంగత నేత మాజీ మంత్రివర్యులు బొజ్జల గోపాల కృష్ణారెడ్డి మేనల్లుడు రాము,పాల సొసైటీ మాజీ చైర్మన్ మునిరాజా నాయుడు,మాజీ ఎంపీటీసీ భాస్కరయ్య, మాజీ సర్పంచులు రామానాయుడు, లక్ష్మమ్మ, మునిరత్నం, మాజీ పార్టీ అధ్యక్షులు భాస్కర్ నాయుడు, శంకర్ నాయుడు, మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు రమా దేవి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం నియోజక వర్గ ఇన్చార్జ్ బొజ్జల సుధీర్ రెడ్డి చరవాణి ద్వారా వారి కుమారుడు ఇలగనూరు పంచాయతీ గ్రామ కమిటీ అధ్యక్షులు సుశేకర్ నాయుడును పలకరిస్తూ మీ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని, మీ కుటుంబంలో ఏ సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకు రావాలని మనోధైర్యంతో ముందుకు సాగాలని భరోసా ఇస్తూ ప్రగాఢ సాను భూతిని తెలియజేశారు.బొజ్జల బృందమ్మ, రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు, మాజీ ఎంపీపీ కోవి పోలమ్మ, మాజీ జెడ్పిటిసి గాలి అనసూ యమ్మ, మాజీ జెడ్పిటిసి సుబ్రహ్మణ్యం, మాజీ సర్పంచ్ మధు నాయుడు తదితర నాయకులు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

శ్రీసిటీని సందర్శించిన సింగపూర్ కాన్సుల్ జనరల్

శ్రీసిటీ, మార్చి 21, మనం న్యూస్: చెన్నైలోని సింగపూర్ కాన్సుల్ జనరల్ ఎడ్గార్ పాంగ్ మంగళవారం శ్రీసిటీని సందర్శించారు. స్థానిక బిజినెస్ సెంటర్ వద్ద శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ఆయనకు సాదర స్వాగతం పలికి, పారిశ్రామికవాడ మౌళిక సదుపాయాలు, సుస్థిరత, హరిత హిత చర్యలు, ప్రగతి, ప్రత్యేకతల గురించి వివరించారు. ఈ పర్యటనపై డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి వ్యాఖ్యానిస్తూ, ఆగ్నేయాసియా దేశాల సంఘం (ఆసియాన్)లో భారతదేశానికి అతిపెద్ద వాణిజ్య మరియు పెట్టుబడి భాగస్వామిగా సింగపూర్ ఎదుగుతున్న నేపథ్యంలో కాన్సుల్ జనరల్ పర్యటన ప్రాముఖ్యతను సంతరించుకుందన్నారు. సింగపూర్ నుండి శ్రీసిటీకి మరిన్ని పెట్టుబడులకు ఈ పర్యటన మార్గం సుగమం చేస్తుందని విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. శ్రీసిటీలో ప్రపంచ స్థాయి మౌళిక సదుపాయాలు, పెట్టుబడిదారుల స్నేహపూర్వక వాతావరణం పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన ఎడ్గార్ పాంగ్, మరింత అభివృద్ధి చెందడానికి అవకాశమున్న అద్భుతమైన ప్రాజెక్ట్ శ్రీసిటీ అంటూ ప్రశంసించారు. శ్రీసిటీలో కొన్ని సింగపూర్ కంపెనీలు ఉండటంపై సంతోషం వ్యక్తం చేసిన ఆయన, భారత్లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి ఉన్న సింగపూర్ కంపెనీలకు శ్రీసిటీ వ్యాపార సామర్థ్యాన్ని తెలిచేయనున్నట్లు పేర్కొన్నారు. శ్రీసిటీ అధికారులతో చర్చల సందర్భంగా, కాన్సుల్ జనరల్ పలు అంశాలపై ప్రశ్నలడిగి విషయాలు తెలుసుకున్నారు. వివిధ రంగాలలో అందుబాటులో ఉన్న పెట్టుబడి అవకాశాలు, రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల ఆర్థిక ప్రోత్సాహకాలు, శ్రీసిటీలో వ్యాపారం చేయడం వల్ల కలిగే నిర్దిష్ట ప్రయోజనాలపై ఆయన ప్రత్యేక దృష్టి సారించారు. ఎంటర్ప్రైజ్ సింగపూర్ ప్రాంతీయ డైరెక్టర్ శబరీష్ నాయర్తో సహా అధికారుల బృందంతో కాన్సుల్ జనరల్ పర్యటనకు విచ్చేశారు. పర్యటనలో భాగంగా శ్రీసిటీ పరిసరాలు వీక్షించడంతో పాటు ప్యాకేజింగ్ మెటీరియల్ను తయారు చేసే సింగపూర్కు చెందిన వైటల్ పేపర్ పరిశ్రమను సందర్శించారు.

9 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

● ఒకరి అరెస్టు

తిరుపతి, మార్చి 21, మనం న్యూస్: బాకరాపేట రేంజి పరిధిలో మంగళవారం ఉదయం 9 ఎర్రచందనం దుంగలను టాస్క్ ఫోర్సు పోలీసులు స్వాధీనం చేసుకుని ఒక స్మగ్లర్ ను అరెస్టు చేశారు. టాస్క్ ఫోర్సు ఎస్పీ కే.చక్రవర్తి ఆదేశాల మేరకు డీఎస్పీ మురళీధర్ అధ్వర్యంలో ఆర్ఐ (ఏఆర్)సురేష్ కుమార్ రెడ్డికి చెందిన ఆర్ఎస్ఐ సురేష్ బాబు టీమ్ భాకరాపేట రేంజ్ చామల ఈస్ట్ బీట్ పరిధిలోని నాగపట్ల సెక్షన్ పరిధిలో కూంబింగ్ చేపట్టారు. అన్నదమ్ముల బండ వద్ద కొందరు వ్యక్తులు ఎర్రచందనం దుంగలను మోసుకుని వస్తూ కనిపించారు. వారు పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేశారు. అయితే వారిలో ఒకరిని పట్టుగోలిగారు. ఆ వ్యక్తిని తిరుపతి పేరూరు గ్రామం శ్రీనివాసపురంకు చెందిన సిద్దరపు శ్రీనివాసులురెడ్డిగా గుర్తించారు. అతనితో పాటు వచ్చిన రేణిగుంట కుర్రకాలువకు చెందిన మణికంఠ, కర్నాటకకు చెందిన వశీం పరారీలో ఉన్నారు. వారి కోసం గాలింపులు చేపట్టారు. శ్రీనివాసులురెడ్డిపై గతంలో ఐదు కేసులు ఉన్నట్లు డీఎస్పీ తెలిపారు. 9దుంగలు 205కిలోలు ఉండగా, రూ.2.10లక్షలు విలువ ఉంటుందని తెలిపారు. ఈ కేసును సీఐ చంద్రశేఖర్ నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.ఆపరేషన్ లో పాల్గొన్నసిబ్బందికి కర్నూలు రేంజి డీఐజీ సెంథిల్ కుమార్ రివార్డులు ప్రకటించారు.

ప్రభుత్వం ఉపాధ్యాయులు కొరత తీర్చాలి

● రాష్ట్ర యూ.టి.ఎఫ్ కార్యదర్శి టి. రఘుపతిరెడ్డి

రామకుప్పం, మార్చి 21, మనం న్యూస్ : రామకుప్పం మండలంలో ఉపాధ్యాయులు కొరత తీర్చాలని మంగళవారం రాష్ట్ర యూ. టి. ఏప్ కార్యదర్శి టి. రఘుపతిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు వై. ఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికలు మునుపు ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చలని ఉపాధ్యాయులు డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు రామకుప్పం మండలంలో పలు పాఠశాలల్లో ఉపాధ్యాయులు కొరత వల్లా విద్యా బోధనలు కుంటుపడింద న్నారు. విద్యార్థుల భవిష్యత్ దృష్ట్యా ఉపాధ్యాయులను నియమించాలన్నారు నానియాలా యూ. పీ. పాఠశాలలో 7 తరగతులకు ఒకే పొజియా అనే ఉపాధ్యాయులు మాత్రమే పనిచేస్తున్నారు విద్యార్థులు భవిష్యత్ దృష్ట్యా ఈమె భర్త మహమ్మద్ బి.ఏ బి.ఈడి 4 సంవత్సరాలు నుండి రెగ్యులర్ టీచర్ శెలితో పనిచేస్తున్నారు వీర్నమల ఎం. పీ. పీ పాఠశాలలో 2021 నుండి 5 తరగతులకు పూర్ణిమ ఒక్కరే పనిచేస్తూ ఈమె భర్త జ్ఞానశేఖర్ తోడుగా పనిచేస్తున్నారు 89 పెద్దురు . ఎం. పీ. పీ పాఠశాలలో 183 మంది విద్యార్థులకు మీనా అనే ఉపాధ్యాయు రాలు ఒక్కరే పనిచేస్తున్నారు సింగసముద్రం ఎం. పీ. పీ పాఠశాలలో 184 మంది 5 తరగతులకు ఇద్దరు బల్ల లో 5 తరగలకు ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రం పనిచేస్తున్నారు సింగల్ టీచరలుగా ఉన్న పాఠశాలో శెలవు పెట్టాలంటే పాఠశాల మూతపడాల్సిందేనన్నారు ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయులు కొరత తీర్చాలని డిమాండ్ చేశారు అనంతరం మండల యూ. టి. టి. ఏప్ కార్యవర్గంలో నూతన కమిటీ ఎంపిక చేసినట్లు మంగళవారం రాష్ట్ర యూ. టి. ఏప్ కార్యదర్శి టి.రఘుపతిరెడ్డి తెలిపారు మండల గౌరవ అధ్యక్షలు గా పాల్ దేవ్ అధ్యక్షాలుగా సాయిగిరీష్ ప్రధానకార్యదర్శిగా సూర్యప్రకాష్ సహాయకులుగా రామమూర్తి నంది విజయ్ కోశాధికారిగా మగేష్ కార్యదర్శులు పార్థ పురుషోత్తం రాజా రామాదాసు రాజావేలు జిల్లాకౌన్సిలర్ నారాయణ రవి షేక్ బాబు జయ కేశవులు ఐఖ్య ఉపాధ్యాయా కన్వీనర్ శివరాజ్ సి.పీ. ఎస్ కన్వీనర్ ఉత్తమకుమార్ మహిళా కన్వీనర్ సుబ్బమ్మ షకీరా 25 కార్యవర్గసభ్యులు గా ఎన్నుకోవడం జరిగిందన్నారు.

దళిత ఎమ్మెల్యే దాడిని ఖండించిన దళిత నాయకులు

● 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి దళితులే బుద్ధి చెప్తారు.

● జడ్పీటిసి సోమశేఖర్, తవణంపల్లి మండల జడ్పీటిసి భారతి మధుబాబు

● దలితులు పూతలపట్టు నియోజకవర్గం సత్తా చూపిస్తాం

● యాదమరి ఎంపీపీ

బంగారు పాళ్యం, మార్చి 21, మనం న్యూస్: పూతలపట్టు నియోజకవర్గం ఐదు మండలాల దళిత నాయకులు బంగారుపాలెం జడ్పిటిసి సోమశేఖర్. తవణంపల్లిమండలం జడ్పిటిసి భారతి మధు. యాదమరి మండలం ఎంపీపీ. ఐరాల .పూతలపట్టు. దళిత నాయకులు 2024 లో ఎమ్మెల్యే వైయస్సార్ పార్టీ అభ్యర్థిని గెలిపించే విధముగా దళిత నాయకులు ముందుందామని బంగారుపాళ్యం జడ్పిటిసి మాజీ ఎంపీపీ రవి . భారతి మధు . ఎంపీపీ దళిత నాయకుల సమీక్ష సమావేశంలో దళితులకు తెలియజేశారు.త్వరలో తెలుగుదేశం పార్టీకి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు వారి ఎమ్మెల్యేలకు బుద్ధి చెప్పే కాలం దగ్గర పడిందని సమావేశంలో తెలియజేశారు. .రాష్ట్ర అసెంబ్లీలో సోమవారం వైసిపి ఎమ్మెల్యే సుధాకర్ బాబు పై టిడిపి ఎమ్మెల్యేలు దాడి చేయడాన్ని పూతలపట్టు నియోజకవర్గంలోని దళిత ప్రజాప్రతినిధులు, దళితులు అందరూ బంగారుపాళ్యం మండల కేంద్రంలో తీవ్రంగా ఖండించారు.ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఒక దళిత ఎమ్మెల్యేపై అసెంబ్లీలో దాడి చేయడం చాలా బాధాకరం అని ఇటువంటివి పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బంగారు పాళ్యం జడ్పిటిసి సోమశేఖర్, యాదమరి ఎంపిపి సురేష్ బాబు, తవణంపల్లి మండల జడ్పిటిసి భారతి మధుకుమార్, పూతలపట్టు జడ్పిటిసి జి.దేవిక రామూర్తి, మండల విప్ హేమచంద్ర, సర్పంచులు రామతులసి,భారతమ్మ,శ్రీనివాసులు,రాష్ట్ర వైసిపి టీఎఫ్ నాయకుడు పాన్నెరి దామోదర, తవణంపల్లి ఎస్సి సెల్ అధ్యక్షుడు మణిరాజ్, ఐరాల ఎస్సి నాయకులు నూతన్ ప్రసాద్, దనంజయ, బుల్లెట్ రాము, ఎద్దులవారిపల్లి వెంకటేష్, బొమ్మాయిపల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పౌష్టికాహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

● ఎంఈఓ

తొట్టంబేడు, మార్చి 21, మనం న్యూస్: విద్యార్థులకు పౌష్టికాహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తొట్టంబేడు మండల ఎంపీపీ ఉన్నం నిర్మల వాసుదేవ నాయుడు, విద్యాశాఖ అధికారిని సిహెచ్ఎం భారతిలు తెలిపారు. మంగళవారం జగనన్న గోరుముద్ద పథకంలో భాగంగా మండలంలోని పెద్ద కన్నలి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ ఉన్నం నిర్మల మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటికే విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ప్రతిరోజు పౌష్టికాహారాన్ని అందిస్తోందని ఇందులో భాగంగానే మంగళవారం రాగి జావ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు వివరించారు. కార్పొరేటు ప్రైవేటు పాఠశాలకు దీటుగా నాడు నేడు కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలలకు కొత్త రూపురేఖలు సంతరించుకున్నాయని దీంతో పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని పేర్కొన్నారు. తల్లిదండ్రులు కూడా విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలకే పంపించాలని ఎంపీపీ కోరారు. ఎంఈఓ భారతి మాట్లాడుతూ మంగళవారం మండలంలోని పెద్ద కన్నలి ప్రాథమిక పాఠశాల, సాంబయ్యపాలెం లోని ప్రాథమిక మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థులకు అందించామన్నారు. సాంబయ్యపాలెంలోని ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలకు సర్పంచ్ సుజాతమ్మ, వైయస్ఆర్సీపీ నాయకులు జగదీశ్వర్ రెడ్డిలు సుమారు 170 మంది విద్యార్థులకు గ్లాసులను అందిస్తామని తెలిపారు. కార్యక్రమాల్లో వైస్ ఎంపీపీలు కన్నలి మల్లికమ్మ, గరటారెడ్డి, పెద్ద కన్నలి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, సాంబయ్యపాలెం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మార్టిన్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంగీలాల్ పలువురు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు రాగిజావా పంపిణీ కార్యక్రమం ప్రారంభం

రామకుప్పం, మార్చి 21, మనం న్యూస్ : మండల కేంద్రమైన రామకుప్పం మండల పరిషత్ పాఠశాల మరియు కేంచనబల్ల లో మంగళ వారం విద్యార్థులకు పౌష్టికాఆహారం కూడిన రాగిజావ కార్యక్రమాన్ని మండల వై. సి. పీ అధ్యక్షుడు బాబురెడ్డి ప్రారంభించారు వేసవికాలం ప్రారంభం కావడంతో విద్యార్థులకు పౌష్టికాఆహారం అందించాలన్న ప్రభుత్వం ద్వేయంతో విద్యార్థులకు మెనూ ప్రకారం అందిస్తున్న మధ్యాహ్నం భోజనంతో పాటు రాగిజావా అందించడం జరుతుంద న్నారు అలాగే మంగళవారం నుండి మండలంలోని అన్ని పాఠశాలలో విద్యార్థులకు రాగిజావా అందించడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచులు ఎం. పీ. టి. సిలు ఉపాధ్యాయులు రాజేంద్రప్రసాద్ విజయ్ కుమార్ వార్డు సభ్యులు ప్రసాద్ పాఠశాల విద్యాకమిటి ఛైర్మెన్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో గోరుముద్ద విజయవంతం

● మాజీ జడ్పీ చైర్మన్

బంగారుపాలెం, మార్చి 21, మనం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం బంగారుపాలెం మండలంలోని స్థానిక జడ్పీ హైస్కూల్. జడ్పీ చైర్మన్ ఎం బి కుమార్ రాజా. మండల ఎంపీపీ అమరావతి. సర్పంచి ఎంబి ఉమాదేవి కృష్ణమూర్తి. టీచర్ యూనియన్ లీడర్ గంటా మోహన్. రాధాకృష్ణ. జనార్దన్ రెడ్డి. ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు ముఖ్యమంత్రి ఇస్తున్నప్రభుత్వ పథకాల్లో భాగముగా మధ్యాహ్నం పూట విద్యార్థులకు గోరుముద్దల్లో మరో పోషక ఆహారమని అన్నారు. బడి పిల్లలు వారానికి మూడు రోజులు ఉదయం పూట రాగి జావా అందించే కార్యక్రమాన్ని చేపట్టిన ఘనత మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దక్కిందని అన్నారు. అలాగే బంగారుపాలెం మండలంలోని మొగిలి ప్రభుత్వ పాఠశాలలో. గుండ్ల కడమించి హై స్కూల్. తమ్ము గాని పల్లి హై స్కూల్. మంగళపల్లి హై స్కూల్ టేకుమంద హై స్కూల్. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఒంటి పూట గోరుముద్ద మరో పోషకాహారమని మాజీ జడ్పీ చైర్మన్ ఎం బి కుమార్ రాజా అన్నారు. అలాగే విద్యార్థులు ఎండాకాలంలో వంటి పూట ఆహారం మంచిదని విద్యార్థులకు తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రములో జిల్లాలో మండలాల్లో ఈ పథకాన్ని ఇవ్వడం చాలా సంతోషకరం గా ఉందని ఎంపీపీ అమరావతి సర్పంచి ఎంపీ ఉమాదేవి కృష్ణమూర్తి తెలిపారు. కార్యక్రమంలో పలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

10వ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి వితరణ

● కలగుంట.భరత్ రెడ్డి

తొట్టంబేడు, మార్చి 21, మనం న్యూస్: మండలంలోని పూడి పంచాయితీ ఉన్నత పాఠశాల నందు పదో తరగతి చదువుతున్న విద్యార్థిని,విద్యార్థులకు పరీక్షా సామాగ్రి (ప్యాడ్, పెన్నులు, పెన్సిల్స్)ను జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవగుంట.భరత్ రెడ్డి సహకారంతో అందజేశారు.ముందస్తుగా విద్యార్థిని,విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసే పరీక్షలను బాగా రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి మండలానికి,పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆశయంతో తొట్టంబేడు మండలం లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని అందజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా. విద్యార్థులు భరత్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవి కుమార్, ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు, పాఠశాల కమిటీ చైర్మన్ చిత్ర, అశోక్, బాలు పూడి గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

మొగిలి వెంకటగిరి పాఠశాలలో సర్పంచి ఆధ్వర్యంలో రాగి గోరుముద్ద

బంగారుపాలెం, మార్చి 21, మనం న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు బంగారు పాలెం మండలంలోని ఎంఈగిరి ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో స్థానిక సర్పంచి దీప శిరీష్ రెడ్డి వారి ఆధ్వర్యంలో మంగళవారం పాఠశాలలో చదువుతున్న పిల్లలకు ప్రభుత్వ అందిస్తున్న రాగి జువా. కార్యక్రమంలో భాగముగా గోరుముద్ద మరో పోషకాహారాన్ని పిల్లలకు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పిల్లల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు చేపండ ఘనత మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దక్కిందని అన్నారు. భాగముగా ఎండాకాలం రావడంతో ఈ పిల్లలకు ఈ పోషక ఆహారం ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో వైఎస్ సర్పంచి కుమార్ స్వామి. ఉపాధ్యాయులు గ్రామ వార్డు నెంబర్లు గ్రామ పెద్దలు విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడుల్లో రాగిజావ ప్రారంభం

● పౌష్టికాహారమే లక్ష్యంగా పంపిణీ

బి.ఎన్. కండ్రిగ, మార్చి 21, మనం న్యూస్: మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలనే సంకల్పంతో జగనన్న గోరుముద్దతో మధ్యాహ్న భోజన పథకం అందిస్తున్న విషయం తెలిసిందే. అందులో భాగంగా నేడు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులందరికీ రాగి జావ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ నేపథ్యంలో మంగళవారం మండలంలోని స్థానిక కల్లివెట్టు ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రమణయ్య ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ తిరుపాలయ్య, గ్రామ పెద్దలు విశ్రాంత ఉపాధ్యాయులు హరిగోపాల్ రెడ్డి, తల్లిదండ్రుల కమిటీ ఛైర్మన్ మునెయ్య లు హాజరై విద్యార్థులకు రాగి జావ పంపిణీ చేశారు.

టీడీపీ ఎమ్మెల్యేలపై దాడి అప్రజాస్వామికం

బుచ్చినాయుడు కండ్రిగ, మార్చి 21, మనం న్యూస్: శాసనసభలో నిరసన తెలుపుతున్న టీడీపీ ఎమ్మెల్యే విరాంజంజనేయ స్వామి పై వైసిపీ ఎమ్మెల్యేలు దాడి చేయడం అప్రజాస్వామికమని మండల టీడీపీ అధ్యక్షులు సుధాకర్ నాయుడు పేర్కొన్నారు.సోమవారం ఏపీ శాసన సభలో చోటు చేసుకున్న పరిణామాలు ప్రజాస్వామ్యం ను అపహాస్యం చేసేలా ఉన్నాయన్నారు. టీడీపీ ఎమ్మెల్యే లపై దాడి చేసి తమ పై దాడి చేసారని వైసిపీ నేతలు చెప్పుకోవడం సరి కాదని ప్రజలు అన్నీ గమనిస్తున్నారని జరగబోయే అసంబ్లీ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. ఎమ్మెల్సి ఎన్నికల్లో ఓటమి ని తట్టుకోలేని వైకపా నేతలు దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రస్తుతం కురుస్తున్న అకాల వర్షాలకు వరి, మిర్చి పంటలు నీట మునిగాయని కల్లాల్లోనే వరి ధాన్యం తడిసి పాయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి నిత్యాన్నదానానికి రెండు లక్షలు విరాళం



కాణిపాకం, మార్చి 21, మనం న్యూస్. శ్రీ స్వామివారి నిత్య అన్నదానం ట్రస్ట్ కి విరాళం - 1,00,000/- రూపాయలు (డి.డి) దాత - శ్రీనాథ్ రెడ్డి , నెల్లూరు వాస్తవ్యులు, మరియు చిత్తూరు చెందిన డి కృష్ణమూర్తి ఒక లక్షా వేయి 116 రూపాయలు చెక్కునువీరికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామి వారి తీర్థప్రసాదాలను అందజేసిన టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ బడులలో చదువుతున్నామని గర్వంగా చెబుతున్న రోజులివి

మంత్రి ఆర్.కె.రోజా

నేటి నుండి 2299 పాఠశాలల్లో జగనన్న గోరుముద్దలో అదనంగా రాగి జావ

జిల్లా కలెక్టర్

తిరుపతిటౌన్, మార్చి 21, మనం న్యూస్: పేద, మధ్య తరగతి కుటుంబాలు ప్రభుత్వ బడులలో చదువుతున్నామని గర్వంగా చెబుతున్న రోజులివి అని జగన్ మోహన్ రెడ్డి లాంటి ముఖ్యమంత్రి మన రాష్ట్రానికి ఉండటం అదృష్టమని రాష్ట్ర పర్యాటక సంస్కృతిక వ్యవహారాలు, యువజన సర్వీసులు, క్రీడా శాఖ మంత్రివర్యులు శ్రీమతి ఆర్.కె.రోజా అన్నారు. మంగళవారం ఉదయం గౌ.రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి జగనన్న గోరుముద్దలో భాగంగా మరో పోషక ఆహారం రాగి జావ అందించే కార్యక్రమాన్ని తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుండి ప్రారంభించగా వర్చువల్ విధానంలో స్థానిక కలెక్టరేట్ లో రాష్ట్ర మంత్రి, జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి, విద్యా శాఖ అధికారులు, బడి పిల్లలు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హాజరయ్యారు. రాష్ట్ర మంత్రివర్యులు ఆర్.కె.రోజా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పిల్లలు చక్కగా చదువుకోవాలని, ఆరోగ్యంగా ఉండాలని ఆర్థికంగా ఎదగాలని, సమాజంలో గౌరవంగా బ్రతకాలని ముఖ్యమంత్రిగా సంతకం చేసిన మొదటి రోజు నుండి ఆలోచిస్తూన్నారని అన్నారు. గత ప్రభుత్వం రూ.450 కోట్లతో మద్యాహ్న భోజనం అమలు చేస్తే మెనూలో మార్పు చేస్తూ రూ.1824 కోట్లు ఖర్చు చేస్తున్నారని బాగా చదవాలని, విద్యార్థులు అలసిపోరాదని తల్లి స్థానంలో ఆలోచించి ముఖ్యమంత్రి బెల్లం కలిపిన రాగి జావను వారంలో

మూడు రోజులు అదనంగా అందించడానికి మరో రూ.86 కోట్లు ఖర్చు చేస్తూ రూ.1910 కోట్ల వ్యయంతో 44,392 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లోని 37,63,698 మందికి అందించేలా నేడు ప్రారంభించారని అన్నారు. పాఠశాలలో నాడు-నేడుతో వసతుల మెరుగు, విద్యా కానుక, అమ్మ ఒడి, బైజుస్ కంటెంట్ ట్యాబ్ లు, గోరుముద్ద వంటి పథకాలతో నేడు పిల్లలు గౌరవంగా ప్రభుత్వ బడులలో చదువుకుంటున్నామని గర్వంగా చెబుతున్నారని అన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పౌష్టికాహార లోప పిల్లలకు ఇది ఎంతగానో ఉపయోగ పడి ఉత్సాహంతో చదువులోను, క్రీడలలోనూ రాణిస్తారని అన్నారు. తిరుపతి జిల్లాకు సంబంధించి 2299 పాఠశాలల్లో 1,55,577 మంది పిల్లలకు నేటి నుండి వారంలో మూడు రోజులు మంగళ, గురు, శనివారాలలో అందించనున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఈ.ఓ. శేఖర్, పాఠశాలల పిల్లలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

భారత్ గ్యాస్ వినియోగదరులకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన విజయకుమార్

శ్రీకాళహస్తి, మార్చి 21, మనం న్యూస్: శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రజలకు, భారత్ గ్యాస్ వినియోగధారులకు భారత్ గ్యాస్ అధినేత విజయకుమార్ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు సుఖ శాంతులతో వర్ధిల్లాలని కోరారు. నియోజ కవర్గం ప్రజలతో పాటు తమ భారత్ గ్యాస్ వినియోగదారులు ఉగాది పండుగ ను ఆనందంగా నిర్వహించుకోవాలని కోరారు.

ఎస్వీ కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ కళాశాల లోఉగాది సంబరాలు

చంద్రగిరి, మార్చి 21, మనం న్యూస్ : తిరుపతి కరకంబాడి మార్గం లోని ఎ స్వీ కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ కళాశాల లో మంగళవారం నాడు ఉగాది సంబరాలు నిర్వహించారు. ఉగాది అనగానే గుర్తొచ్చేయ్ సంస్కృతి , సంప్రదాయాల మేళవింపులతో , సంప్రదాయ వస్త్రాధారణలతో ముచ్చటైన రంగవల్లులతో, కళాశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు , అధ్యాపక ,అధ్యాపకేతర సిబ్బంది ఉగాది సంబరాలను అంబరాన్నంటే విధంగా ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. రంగవల్లులతో, సాంప్రదాయ ఆటలతో, అంత్యాక్షరి, పాటల పోటీలు, కావ్య రచన పోటీలు ,ఫోటోగ్రఫీ పోటీలు, నృత్య పోటీలు , వంటల పోటీలు, కూరగాయల/ పండ్లు చెక్కడం వంటి పోటీలతో ప్రాంగణం అంతా సందడి గా మారింది . ఈ సందర్భంగా జరిగిన సాంప్రదాయ వస్త్రధారణ పోటీలు , జానపద సంగీత నృత్య కార్యక్రమాలను విచ్చేసిన విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తిలకించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ సుధాకర్ రెడ్డి ఈ సందర్భంగా విద్యార్థులకు, సిబ్బందికి ఉగాది శుభాకాంక్షలు తెలియజేసారు. విద్యార్థుల ఆటపాటలతో, కేరింతలతాయో, ఏంటో ఘనంగా ఉగాది సంబరాలు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థిని, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని అందరిని అలరించారు.కళాశాల చైర్మన్ ఏ గంగిరెడ్డి, వైస్ చైర్మన్ ప్రకాష్ అంబవరం మరియు సెక్రటరీ ప్రదీప్ అంబవరం గారు మాట్లాడుతూ ఇలాంటి వినోద భరిత కార్యక్రమాలను , ఆహ్లాదాన్ని, సామరస్యాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.

విశ్వం ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ గా డి.రమణారెడ్డి నియామకం

మదనపల్లి, మార్చి 21, మనం న్యూస్ ప్రతినిధి : మదనపల్లె సమీపం లో గల అంగళ్లు విశ్వం ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ గా డాక్టర్ డి. రమణారెడ్డి నియమితులయ్యారు. రమణా రెడ్డి 2003లో కర్నూల్ జి.పి.ఆర్.ఈ.సి నందు బ్యాచిలర్ డిగ్రీ, 2006లో మద్రాసు ఐఐటి నందు మాస్టర్ డిగ్రీ పూర్తి చేశారు. అనంతరం జె.ఎన్.టి.యు నందు 2015 సంవత్సరం పీ. హెచ్.డి పూర్తి చేశారు. గేట్ నందు ఇండియా లెవెల్ లో 6 వ ర్యాంకు సాధించి బంగారు పతకాన్ని పొందారు. ఇతనికి 17 బోధనలో, పరిశోధనలో 17 సంవత్సరాలు అనుభవము ఉంది. అంతేకాకుండా 75 పరిశోధన పేపర్స్ ప్రచురించారు. సింగపూర్, ఆస్ట్రేలియాల లో జరిగిన అంతర్జాతీయ కాన్ఫరెన్స్ లో పాల్గొని పేపర్స్ ఇవ్వడం జరిగింది. ఇతను 50 వర్క్ షాప్ లలో పాల్గొని 30 పి.జి, 50 యు.జి ప్రాజెక్టులను నిర్వహించడంతో పాటూ 4 పేటెంట్లను కలిగి ఉన్నాడు. ఇతనికి డీన్ ఆర్ అండ్ డి, డీన్ పి.జి విద్య మరియు ప్రిన్సిపాల్ గా ఉంటూ 8 ఐటీ అంతర్జాతీయ కాన్ఫరెన్స్ కన్వీనర్ గా పనిచేసిన అనుభవం ఉంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తనకు ఈ అవకాశం కల్పించిన చైర్మన్ ప్రభాకర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతి విద్యార్థి, విద్యార్థినులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు అధిరోహించడానికి తాను శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు.

చదువుతో పాటు పౌష్టిక ఆహారం

కురబలకోట, మార్చి 21, మనం న్యూస్ : సీఎం జగన్ విద్యార్థులకు చదువుతో పాటు పౌష్టిక ఆహారం అందజేస్తున్నారని మండల ప్రత్యేక ఆహ్వానితులు బైసాని చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీపీ బి. దస్తగిరి, వైస్ ఎంపీపీ ఎన్వి. రమణారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పాఠశాలల్లో రాగి జావ పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. కురబలకోట జడ్పీ హైస్కూల్లో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ విద్యార్థులు పౌష్టిక ఆహార లోపంతో బాధపడకుండా సీఎం జగన్ కొత్తగా రాగి జావ సంకల్పించారన్నారు. వారంలో మూడు రోజుల పాటు ఉదయం దీనిని అందజేయడం జరుగుతుందని ఎంఈఓ ద్వారకనాథ్ తెలిపారు. ఎంపీడీఓ దిలీప కుమార్, సర్పంచ్ సుక్కా సుజాత, హెడ్మాస్టర్ త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

ఉగాదిని సంతోషంగా జరుపుకోండి

కురబలకోట, మార్చి 21, మనం న్యూస్ : మండల ప్రజలు, రైతులు, విద్యార్థులు, మహిళలు, యువకులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలకు జడ్పిటిసి బైసాని జ్యోతి చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీపీ దస్తగిరి, పోరెడ్డి విశ్వ రెడ్డి నులక మనోహర్ రెడ్డి, ఆర్కే కృష్ణారెడ్డి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి హిందువులకు ఎంతో ముఖ్యమైన ఉగాది పండుగను సుఖసంతోషాలతో జరుపుకోవాలన్నారు.ఈ పండగ రోజున ప్రతి ఇంటిలోనూ పలు రకాలతో తయారీచేసిన వంటలను కుటుంబీకులతో కలిసి సంతోషంగా తినాలని కోరారు. ఆరోగ్యంగా ఉండేలా ఉగాది పచ్చడి రుచి చూడాలన్నారు

తెలుగు ప్రజలకు టీటీడీ చైర్మన్ , ఈవో శోభకృత్ నామ సంవత్సర శుభాకాంక్షలు

తిరుపతి, మార్చి 21, మనం న్యూస్: తెలుగు నూతన సంవత్సరాది శోభకృత్ నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి , ఈవో ఎవి ధర్మారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఉగాది పర్వదినాన్ని అన్ని వర్గాల ప్రజలు ఆనందోత్సవాలతో, సుఖ సంతోషాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షించారు. శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆశీస్సులతో శోభకృత్ నామ సంవత్సరంలో ప్రజలందరి జీవితాల్లో శుభ సంతోషాలు నింపాలని వారు ఆకాంక్షించారు...

తిరుపతిలో 23 న సైకాలజిస్ట్ ల నూతన శాఖ ప్రారంభం

మానసిక ఒత్తిడిలకు సైకాలిస్టుల కౌన్సిలింగ్ ఎంతో అవసరం

ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్ ల అసోసియేషన్ వెల్లడి

తిరుపతి ప్రెస్ క్లబ్, మార్చి 21, మనం న్యూస్ : ప్రపంచీకరణలో భాగంగా ఆధునిక దృక్పథాలకు అనుగుణంగా మారుతున్న జీవన విధానాలతో , ప్రతి ఒక్కరు ఎదుర్కొంటున్న మానసిక ఒత్తిడీలు , ఒడిదుడుకులతో ప్రతి కుటుంబంలో ఆర్థిక , ఉద్యోగ , వ్యాపారాలతో ఉద్వేగ పరంగా వస్తున్న , మానసిక శారీరిక ఒత్తిడిలను ఎదుర్కొనే కోణంలో తాము ఇచ్చే కౌన్సిలింగ్ ఎంతో ఉపయోగపడుతుందని ,.... తద్వారా తిరిగి మామూలు స్థితికి (ఒత్తిత్మ) నుండి బయట పడతారని ... ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్ ల అసోసియేషన్ అడ్వైజర్ వీర కిరణ్ వెల్లడించారు. ప్రెస్ క్లబ్లో మంగళవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ... తిరుపతి నందు తమ నూతన బ్రాంచ్ ను స్థానిక కేంద్రీయ విద్యాలయం , ఎం సి ఆర్ కాలనీవద్ద ఈనెల 23వ తేదీ ఉదయం 11 గంటలకు ప్రారంభిస్తున్నట్లు తెలియజేశారు. ఈ అవకాశాన్ని మానసిక రుగ్మతలు కలిగిన ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలన్నారు . ఈ విలేకరుల సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షురాలు రాధా , జనరల్ సెక్రెటరీ రేవతి, ట్రెజరర్ మౌనిక , నీలావతి తదితరులు పాల్గొన్నారు.

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానంపై అభివృద్ధిపై సమావేశం

కాణిపాకం, మార్చి 21, మనం న్యూస్ : శ్రీ స్వామివారి దేవస్థానం అభివృద్ధి పై ఈరోజు విజయవాడ సెకరేట్రేట్ లో గౌరవనీయులైన దేవాదాయశాఖ శాఖా మాత్యులు కొట్టు సత్యనారాయణరావు గారి వద్ద సమావేశం జరిగినది. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ సెక్రటరీ మరియు కమీషనర్ హరిజవహర్ లాల్ ,.జు శ్రీనివాసరావు , గౌరవ పూతలపట్టు శాసనసభ్యులు ఎమ్మెస్ బాబు ,ట్రస్టుబోర్డు చైర్మెన్ మోహన్ రెడ్డి ,ఈ.ఓ వెంకటేశు ,జు.జు వెంకట నారాయణ , పాల్గొన్నారు. దేవస్థానంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించుటకు ఈ సమావేశంలో ఆమోదం లభించింది.

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు రాగి జావా పంపిణీ

గ్రామ సర్పంచ్ ముద్ధి కుప్పం రూప రామమూర్తి

చంద్రగిరి, మార్చి 21, మనం న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం జగనన్న గోరుముద్ద లో భాగంగా స్థానిక ప్రభుత్వ బాలికల పాఠశాలలో గ్రామ సర్పంచ్ ముద్ధికుప్పం రామమూర్తి మంగళవారం బాలికలకు రాగి జావా పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విద్యార్థులకు ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టిన ఘనత దక్కుతుంది అన్నారు. పిల్లలకు వేసవికాలంలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో మంచి పోషక ఆహారం రాగి జావా ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు రామమూర్తి, ప్రధానోపాధ్యాయులు వెంకట నారాయణ చౌదరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యా కమిటీ పాల్గొన్నారు.

హెల్మెట్ ధరించండి ప్రాణాలను కాపాడుకోండి...!

సీఐ ఓబులేష్

చంద్రగిరి, మార్చి 21, మనం న్యూస్ : హెల్మెట్ ధరించండి ప్రాణాలను కాపాడుకోండి...! ఓబులేసు అన్నారు. మండల పరిధిలోని తొండవాడ క్రాస్ లో మంగళవారం ద్విచక్ర వాహనదారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వాహనదారులకు హెల్మెట్ ధరించడం వల్ల లాభాలను ధరించకపోవడం వల్ల వచ్చే నష్టాలను వివరించారు.వాహనాల తలికిలలో భాగంగా మొదటగా హెల్మెట్ ధరించిన వారిని ప్రాధాన్య తీస్తూ గౌరవిస్తాను... సిఐ ఓబులేసుప్రమాదం జరిగినప్పుడు ఒంటిపై తగిలిన గాయాలకు చికిత్స చేసుకోవచ్చు ప్రాణాపాయం నుంచి తపించుకోవచ్చు.హెల్మెట్ ధరించండి ప్రాణాలను కాపాడుకోండి...! వాహనదారులు సురక్షిత గమ్య స్థానానికి చేరుకోండి. అని సీఐ ఓబులేసు వాహనదారులకు తెలియజేశారు.

కౌన్సిలర్ గిరిజా సాయిశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నెహ్రూ మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులకు రాగి జావ పంపిణీ

మదనపల్లి, మార్చి 21, మనం న్యూస్ ప్రతినిధి: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని ,విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా మంగళవారం రాగి జావ పంపిణీ చేశారు. మదనపల్లి నెహ్రూ మునిసిపల్ హైస్కూల్ నందు 23 వార్డు కౌన్సిలర్ గిరిజా సాయి శేఖర్ రెడ్డి రాగి జావ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా వైసిపి నాయకుడు గిరిజా సాయి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ మంగళవారం, గురువారం,శనివారం రాగి జావ ఉదయం పూట అందిస్తారని చెప్పారు.. అన్నమయ్య జిల్లాలో 2353 పాఠశాలలో 303237 మందివిద్యార్థులకు, ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 2457 పాఠశాలలో 1.64 లక్షల మందికి ఈ రాగి జావా అందిస్తున్నట్లు చెప్పారు. మిగిలిన సోమవారం, బుధవారం, శుక్రవారంలో చిక్కీలు ఇచ్చి విద్యార్థులు ఆరోగ్యవంతులను చేస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం హరికృష్ణ, నాగ సులోచన, స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్యం అందించండి

-డబ్బులు వసూలు చేస్తే చర్యలు తప్పవు

-బాధ్యతగా పనిచేసి మంచిపేరు తీసుకురండి

-ఎమ్మెల్యే నవాజ్ బాషా

మదనపల్లె, మార్చి 21, మనం న్యూస్ క్రైమ్: జిల్లా ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే నవాజ్ బాషాపేర్కొన్నారు. మంగళవారం జిల్లా ఆస్పత్రిని తనిఖీ చేశారు. ముఖ్యంగా వార్డుల్లో పర్యటించి రోగులను పరామర్శించి, సేవలపై ఆరా తీశారు. అనంతరం మెడికల్ సూపరింటెండెంట్ చాంబరులో వైద్యులు, సిబ్బందితో సమావేశం. నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆస్పత్రిలోని మెటర్నిటీవారు. ఆపరేషన్ థియేటర్లో రోగి సహాయకుల నుంచి భారీగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. ముఖ్యంగా కాన్పులు, సిజేరియన్లు, ఇతర శస్త్రచికిత్సల కోసం ప్రజల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. ఇలా చేయడం వలన ఆసుపత్రికి చెడ్డపేరు వస్తోందన్నారు. ప్రభుత్వాస్పత్రిలో డబ్బులు వసూలు చేయడం ఏంటని ప్రశ్నించారు. వైద్యులే దగ్గరుండి సిబ్బంది ద్వారా డబ్బులు వసూలు చేయిస్తున్నట్లు తెలిసిందన్నారు. మెటర్నిటీ కేసుల విషయంలో చెడ్డపేరు వస్తోందన్నారు. రూ.వేలు డబ్బులు వసూలు చేసి వాటాలు పంచుకుంటున్నట్లు ఆరోపణలు వినబడుతున్నాయన్నారు. బాధ్యతగా పనిచేసి ఆస్పత్రికి మంచిపేరు తీసుకురావాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. డబ్బులు వసూలు చేసి అవినీతికి పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. తంబళ్లపల్లె మండలం కోసువారిపల్లెకు చెందిన అరుణారెడ్డి ఈనెల 15న జిల్లా ఆస్పత్రిలో మగబిడ్డకు జన్మనిచ్చింది. అయితే డాక్టర్లు సిజేరియన్ చేసి బిడ్డను బయటకు తీశారు. ఆపరేషన్ థియేటర్, మెటర్నిటీవార్డు సిబ్బంది అరుణారెడ్డి కుటుంబసభ్యుల నుంచి రూ.3 వేలు నగదు వసూలు చేశారు. ఈ విషయం ఎమ్మెల్యేకు తెలియడంతో బాధితులను పిలిచివిచారించారు. అలాగే డబ్బులు వసూలు చేసిన సిబ్బందిని చాంబర్ కు రప్పించి మందలించారు. డబ్బులు వసూలు చేసిన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలంటూ ఆర్ఎంవో దివాకర్ కు సూచించారు. దీంతోపాటు ఆపరేషన్ థియేటర్, మెటర్నిటీ వార్డులోని సిబ్బందిని అక్కడి నుంచి తొలగించి ఇతర వార్డుల్లో విధులు వేయాలని సూచించారు. నమ్మకంగా, నిజాయితీగా పనిచేసే వారిని థియేటర్, మెటర్నిటీవార్డులో నియమించాలని స్పష్టం చేశారు.డబ్బులు వసూలు చేసే తంతు చాలారోజులుగా కొనసాగుతోందన్నారు. పలుమార్లు దండించి, మందలించిన సిబ్బందిలో ఎలాంటి మార్పు రాలేదన్నారు. యధాప్రకారం డబ్బులు వసూలు చేస్తూ ఆస్పత్రికి చెడ్డపేరు తీసుకొస్తున్నారని మండిపడ్డారు.ఇందులో భాగంగా నగదు వసూళ్లపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే వైద్యులను, సిబ్బందినివిడివిడిగా, కలివిడిగా విచారించారు. అన్ని విభాగాల్లోనూ నగదు వసూలు చేస్తున్నట్లు రోగి సహాయకులు ఎమ్మెల్యేకు.చెప్పారు. డబ్బు లేనిదే ఆస్పత్రిలో ఎలాంటి పనులు జరగడం లేదని వాపోయారు. డబ్బులు ఇస్తేనే అటెండర్ నుంచి అధికారి వరకూ అందరూ పనిచేస్తారని, లేకుంటే ఇతర ఆస్పత్రులకు రెఫర్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. దీంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు బాధితులు ఎమ్మెల్యేకు చెప్పారు. నిర్లక్ష్యంగా వైద్యం అందిస్తుండడంతోపురిటిబిడ్డకు శరీరం అంతా బొబ్బలు వచ్చినట్లు తెలిపారు. డాక్టర్లు విధుల్లో అలసత్వం వహిస్తూ అందుబాటులో లేకపోవడంతో ఈ పరిస్థితి ఎదురైందని ఎమ్మెల్యేకు విన్నవించాడు. ఇకనైనా పద్ధతి మార్చుకుని రోగులకు మెరుగైనవైద్యం అందించడమే లక్ష్యంగా పనిచేయాలంటూ ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, సిబ్బంది.పాల్గొన్నారు.

ప్రజాఆరోగ్యమే జగనన్న లక్ష్యం

ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

శ్రీకాళహస్తి, మార్చి 21, మనం న్యూస్: శ్రీకాళహస్తి పట్టణంలోని 16 వ వార్డు కుమారస్వామి తిప్ప వద్ద ఉన్న మున్సిపల్ స్కూల్లో వైయస్సార్ కంటి వెలుగు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,డాక్టర్ వైయస్ఆర్ కంటి వెలుగు' ద్వారా రాష్ట్రవ్యాప్తంగా వృద్ధులకు ఉచితంగా నేత్ర పరీక్షలు,మందులు, కళ్లద్దాలు పంపిణీ మరియు అవసరం మేర కంటి శస్త్రచికిత్సలు రూపాయి ఖర్చు లేకుండా తమను చూస్తున్నారు అంటూ అవ్వా తాతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ సిరాజ్ భాష, గోరా,ఫజల్,షాకీర్,సమీర్, ఏమ్.ఐ.ఏమ్ అన్వర్,జూమ్లేష,బాబూలాల్, అన్వర్,అమీన్,ఇబ్బు,చోట తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మురడి అంజన్నకు ప్రత్యేక పూజలు

డి. హి రే హల్ మనం న్యూస్: మండల పరిధిలోని మురడి గ్రామంలో వెలసిన ఎంతో ప్రసిద్ధి గాంచిన అంజన్నకు అమావాస్య ను పురస్కరించు కొని అంజన్నకు ప్రత్యేక అలంకారణ తో దర్శనమిచ్చా రు. ఈ నేపథ్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిం చి తీర్థ ప్రశాదాలతో స్వామి వారికి నైవేద్యం సమర్పించారు.అంతకు ము నుపే కుంకుమాభిషేకం, గంగా భిషే కం, పంచామృత అభిషేకాలతో మంగళహారతి తో పట్టారు. అమావాస్య శుభ సందర్భంగా భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు కర్ణాటక రాష్ట్రం,చుట్టూ పక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు.అనంతరం వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాలను ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించారు.

పేదలకు వరం ముఖ్యమంత్రి సహాయ నిధి

నియోజకవర్గ ఇన్ ఛార్జి మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ, మార్చి 21, మనం న్యూస్: ముఖ్య మంత్రి సహాయ నిధి (సీంఎఆర్ ఎఫ్) నిరుపేదలకు వరం లాంటిదని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు.ఉరవకొండ నియోజకవర్గంలో ముఖ్య మంత్రి సహాయనిధి కింద మంజూరైన చెక్కులను మంగళవారం ఆయన లబ్ధిదారులకు అందజేశారు. పట్టణంలోని స్థానిక క్యాంపు కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది.ఎంపిపి చందా చంద్రమ్మ, జడ్పీటీసీ పార్వతమ్మ, సర్పంచ్ లలిత,వైస్ ఎంపిపి నరసింహులు, ఉప సర్పంచ్ వన్నప్ప, బిసి విభాగం జిల్లా అధ్యక్షుడు వీరన్న తదితరులతో కలిసి 13 మంది లబ్ధిదారులకు రూ.9 లక్షల విలువైన చెక్కులను మాజీ ఎమ్మెల్యే అందజే శారు. ఈ సందర్భంగా విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎన్ని ఉన్నా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అనేక పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు.అనారోగ్యానికి గురై ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్న వారికి సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందజేస్తూ వారి కుటుంబాలకు అండగా నిలుస్తోందని విశ్వేశ్వరరెడ్డి చెప్పారు.కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సరిహద్దుల వద్ద తనిఖీలు నిర్వహించండి

జిల్లా అధికారి ఆదేశం

బళ్ళారి, మార్చి 21, మనం ప్రతి నిధి: త్వరలో విధానసభ ఎన్ని కలు జరుగుతున్న నేపథ్యంలో, ఇప్పటికే ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో సరిహద్దుల వద్ద గట్టి నిగా వహించాలని, జిల్లా అధికారి పవన్ కుమార్ మాలపాటి అధికారులను ఆదేశించారు. జిల్లా అధికారి సభాంగణంలో, అనంతపూర్, కర్నూల్, రెవెన్యూ పోలీస్ ఎక్సైజ్ శాఖ అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తూ, కర్ణాటకలో ఎన్నికలు జరుగుతున్న నేపథ్యం లో, ఇతర రాష్ట్రాల అధికారులు తమతో సహకరించాలని, శాంతి భద్రతల పరిరక్షణ కోసం జిల్లా బార్డర్ల వద్ద, చెకింగ్ పాయింట్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కర్ణాటక అధికారులు ప్రతి వాహనం తనిఖీ చేయాలని, మద్యం బహుమతి వస్తువులు ఇతరత్రా సాగించే అవకాశం ఉన్నందువల్ల గట్టిగా వహించాలని బళ్లారి జిల్లా పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సమావేశంలో, జిల్లా ఎస్పీ రంజిత్ కుమార్ బండారు, ఎక్సైజ్ శాఖ జాయింట్ కమిషనర్, మంజునాథ్, జిల్లా పాలనా విభాగం అసిస్టెంట్ కమిషనర్, వివిధ విభాగాల అధికారులు, జిల్లా ఎన్నికల సిబ్బందిసమావేశంలో పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

బ్రహ్మసముద్రం మార్చి 21.(మనం న్యూస్): బ్రహ్మస ముద్రం మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల లో 2023.-2024. విద్యా సంవత్స రానికి గాను ఐదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ప్రథమ సంవత్సరం ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ ప్రిన్సిపల్ సత్యవతి తెలియజేశారు. ఆసక్తి కలవారు నాలుగవ తరగతి చదువుతున్న ఎస్సీ ఎస్టీ బీసీ పోసి విద్యార్థులు 5వ తరగతి ప్రవేశానికి. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశానికి ఆన్లైన్లో దరఖాస్తులు దరఖాస్తులు చేసుకోవాలని తెలియజేయడం జరిగింది ఈనెల 24 తేదీలోపు దరఖాస్తులు చేసుకోవాలన్నారు వివరాలకు. 96 66 59 48 90. 93 98 5 60 69 నెంబర్లకు సంప్రదించవలేనని ప్రిన్సిపల్సత్యవతి తెలియజేశారు.

జగనన్న గోరుముద్ద కింద రాగిజావ పంపిణీ ప్రారంభం

జిల్లాలో 1,698 పాఠశాలల్లో జగనన్న గోరుముద్ద కింద

2,07,550 మంది విద్యార్థులకు లబ్ధి

విద్యార్థుల్లో రక్తహీనత లోపాన్ని తగ్గించేందుకు

రాగి జావ ఎంతో ఉపయోగం

జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్

అనంతపురము, మార్చి 21 మనం న్యూస్ ప్రతినిధి: తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి మంగళవారం వర్చువల్ విధానం ద్వారా జగనన్న గోరుముద్దలో మరో పోషకాహారం అందించడంలో భాగంగా బడిపిల్లలకు ఉదయం పూట రాగిజావ అందించడాన్ని ప్రారంభించే బృహత్తర కార్యక్ర మంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు.స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్న జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్,డిప్యూటి మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయ భాస్కర్ రెడ్డి, డీఈఓ ఎం. సాయిరాం, ఏడి ఎస్ కృష్ణయ్య, డిప్యూటీ డిఇఓ పద్మప్రియ, ఎం డి ఎం కోఆర్డినేటర్ ముస్తాక్ అహ్మద్ ,టీఎంఎఫ్ కోఆర్డినే టర్ ఎన్.పాండురంగ, ఏపీవోలు నాగరాజు, శ్రీనివాసులు, సూపరిం టెండెంట్ సరళ కుమారి, రాజేంద్ర మున్సిపల్ హైస్కూల్ విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా జిల్లాలో జిల్లాలో 1,698 పాఠశాలల్లో జగనన్న గోరుముద్ద కార్యక్రమం అమలవుతోందన్నారు.ఈ పథకం కింద ప్రతిరోజు 2,07,550 మంది విద్యార్థులు లబ్ధి పొందుతున్నారన్నారు. ఈ పథకం కింద కొత్త మెనూలో భాగంగా వారానికి ఐదు సార్లు కోడిగుడ్లు, వారానికి మూడుసార్లు చిక్కిలు ఇవ్వడం జరుగుతుందన్నారు. విద్యార్థుల్లో రక్తహీనత లోపాన్ని తగ్గించేందుకు (మంగళ, గురు, శనివారాలు) బెల్లంతో కూడిన రాగి జావ అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింద న్నారు.

దీనిద్వారా విద్యార్థులకు ఐరన్, మెగ్నీషియం, కాల్షియం వంటి పోషకాలు అందడంతో వారిలో రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల్లో హాజరుశాతం కూడా పెరుగుతుందన్నారు. ఇలాంటి ప్రత్యేక కార్యక్రమాన్ని అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు.

ధర్మవరంలో నారా దేవాన్ష్ జన్మదిన వేడుకలు

పుట్టినరోజు సందర్భంగా పేదలకు అన్నదానం

ధర్మవరం. మార్చి 21 మనం న్యూస్: తెలుగుదేశం అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మనవడు నారా లోకేష్ కుమారుడు నారా దేవాన్స్ పుట్టినరోజు వేడుకలను మంగళవారం పట్టణంలో తెలుగుదేశం శ్రేణులు జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆస్పత్రి ప్రక్కన గల అన్నా క్యాంటీన్ లో అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు పురుషోత్తం గౌడ్, పోతలయ్య, వెంకటేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.తొలుత నారా దేవాన్స్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేశారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అన్న క్యాంటీన్ల ద్వారా పేదలకు అల్పాహారంతో పాటు భోజనం కూడా అందజేస్తామన్నారు. పేదల డబ్బులను మద్యం, ఇసుక ద్వారా పిండేస్తున్న వైసిపి ప్రభుత్వానికి పేదల కడుపు నింపడానికి మాత్రం మనసు రావడం లేదన్నారు. వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మేధావులు, పట్టభద్రులు, ఉపాధ్యాయులు కలిసి ఓటు వేసి వైసిపి చెంప చెల్లుమనిపించారన్నారు. రాబోవు కాలంలో వైసిపి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్లో తుడిచి పెట్టుకుపోవడం ఖాయమన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో ఇటీవల జరిగిన పట్టభద్రుల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థులకు ఘనవిజయం చేకూర్చిన ఆంధ్రప్రదేశ్ ప్రజలందరికీ చేతులెత్తి శిరస్సు వంచి నమస్కరిస్తూ కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించబోతుందని చెప్పడానికి ఇటీవల జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలే నిదర్శనమ న్నారు.వచ్చేది ప్రజారంజక ప్రభుత్వమేనని అప్పుడు అభివృద్ధి-సంక్షేమం రెండు రెండు కళ్ళుగా భావించి చంద్రబాబు నాయుడు సుపరిపాలన అందిస్తారని నాయకులు పేర్కొన్నారు.

ఉగాది పండుగ సందర్భంగా

కనకదుర్గమ్మకు విశేష పూజలు

బళ్ళారి, మార్చి 21, మనం ప్రతినిధి, నగర ఆరాధ్య దేవత, కనకదుర్గమ్మకు బుధ వారం ఉగాది పండుగను పుర స్కరించుకొని, విశేష పూజలు అలంకరణలు నిర్వహిస్తున్నట్టు, దేవస్థానం ధర్మాధికారి, పూజా రి గాదే ప్ప తెలిపారు. ఉద యం పంచామృత అభిషేకం, మహాభిషేకాల అనంతరం, అ మ్మవారికి బంగారు చీర, ఆభ రణాలతో అలంకరిస్తున్నట్టు, అలాగే వివిధ ధార్మిక కార్యక్రమాలతో పాటు, సాయంత్రం పండితులచే, పంచాంగ శ్రవణం నిర్వహించి, సాంస్కృతిక కార్యక్రమాలుజరుగుతాయని తెలిపారు.

బళ్లారి గ్రామీణ నియోజకవర్గానికి,

విశ్రాంత బ్యాంకు మేనేజర్ దరఖాస్తు

బళ్లారి మార్చి 21 మనం ప్రతి నిధి: బళ్లారి గ్రా మీణ నియోజక వర్గానికి జెడిఎస్ పార్టీ టికెట్ కేటాయించాలం టూ మంగళ వారం, కార్పొరే షన్ బ్యాంక్, యూనియన్ బ్యాంకు లో 39 సంవత్సరాల సుదీర్ఘ సేవలు అందించిన, చిరు పరిచితుడు సంఘనకల్లు.ప్రసాద్, జెడిఎస్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు, సోమలింగన గౌడ, దరఖాస్తు పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ బ్యాంకింగ్ రంగంలో అనేక సంవ త్సరాలు జిల్లాలో పనిచేయడంతో ప్రజలతో తనకు సత్సంబంధాలు ఉన్నా యని, బళ్లారి గ్రామీణ క్షేత్రం రిజర్వేషన్ ఉండడం వల్ల, తనకు కేటాయిస్తే ఎన్నికల్లో విజయం సాధించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రజలకు సేవలు అందించాలని దృఢ సంకల్పంతో, ఉద్యోగ విరమణ తర్వాత జెడిఎస్ పార్టీ సభ్యత్వం పొందడంతో పాటు, పార్టీ విజయానికి త నవంతు తాను కృషి చేస్తానని, తనకు బళ్లారి గ్రామీణ నియోజకవర్గం టికెట్స్ కేటాయిస్తే అందరినీ కలుపుకొని విజయపథం వైపు దూసుకు వెళ్తానని చెప్పారు.

పిల్లల్లో పోషక విలువలు మరింత పెంచేందుకు

సరి కొత్త పథకం అమలు చేసిన మన ముఖ్యమంత్రి

రాప్తాడు మనం న్యూస్ మార్చి 21: మంగళవారం రాప్తాడు మండలం లోని గంగలకుంట గ్రామంలో మండల ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించిన జగనన్న గోరుముద్దలో కొత్త పథకం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాప్తాడు ఎంపీపీ జయలక్ష్మి మాట్లాడుతూ జగనన్న గోరుముద్ద ద్వారా బడి పిల్లలకు వారానికి మూడు రోజులు ఉదయం పూట రాగి జావ అందించే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి తీసుకొని రావడం పిల్లల్ల పట్ల ఉన్న ప్రేమ ఆయనకు ఎంతో ఆనందంకరం.తాజాగా రాగి జావ కోసం ఏటా మరో రూ.86 కోట్లు కలిపి మొత్తం రూ.1,910 కోట్లు వెచ్చిస్తూ పిల్లలకు పౌష్టికాహారాన్ని ప్రభుత్వం సరఫరా చేస్తోంది.గర్భవతులైన మహిళల దగ్గరనుంచి చిన్నారుల వరకూ వచ్చే వరకూ సంపూర్ణ పోషణద్వారా పౌష్టికాహారాన్ని అందిస్తున్నాం. తర్వాత ఇంగ్లిషు మీడియం, సీబీఎస్ఈ సిలబస్, బైలింగువల్ టెక్స్ట్బుక్స్, ఐఎఫ్ఎపీ ప్యానెల్స్ ఆరోతరగతినుంచి ఏర్పాటు, 8వ తరగతి పిల్లలకు ట్యాబులు ఇవ్వడం.అమ్మ ఒడి, విద్యాకానుక అమలు చేస్తున్నాం. పై చదువుల్లో కూడా అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. విద్యాదీవెన, వసతి దీవెన కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. మన పిల్లలు అందర్నీకూడా భావి ప్రపంచంతో పోటీపడేలా వారు నెగ్గేలా ఈ కార్యక్రమాలు చేపట్టాం. గోరుముద్ద కార్యక్రమాన్ని మరింతగా పటిష్టంగా అమలు చేసేలా అడుగులు. ఇవ్వాళ్టి నుంచి రాగిజావ కూడా పిల్లలకు అందిస్తాం. గోరుముద్దను మరింత మెరుగ్గా చేయడానికే ఈ ప్రయ్నతాలు. పిల్లలకు ఐరన్ కాని, కాల్షియం కాని పెరగడానికి ఈ ఆహారం ఎంతగానో ఉపయోగపడుతుంది. 1 నుంచి 10 తరగతి పిల్లలకు దాదాపు 38లక్షల మంది పిల్లలకు పౌష్టికాహారాన్ని అందిస్తున్నాం...రోజుకో మెనూతో పిల్లలకు భోజనం పెడుతున్నాం. ఒక ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న వ్యక్తి పిల్లలు ఏం తింటూ ఉన్నారు అనే ఆలోచన చేసిన పరిస్థితి గతంలో ఎప్పుడూ లేదు. పిల్లలకు మంచి మేనమామలా.. ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నాం. మనం చేయకపోతే.. ఇంకెవరు చేస్తారన్న దీంతో గోరుముద్దను చేపట్టాం. మొత్తం 15 రకాల ఆహార పదార్థాలు పిల్లలకు గోరుముద్ద అందిస్తున్నాం. వారంలో 5 రోజులపాటు ఉడికించిన గుడ్లు ఇస్తున్నాం. మూడు రోజులు చిక్కి ఇస్తున్నాం. మిగిలిన మూడు రోజులు మంగళ, గురువారం, శనివార్లో రాగి జావ ఇప్పుడు ఇస్తున్నాం.. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రామాంజినేయులు, ఎంపిడివో సాల్మన్ రాజ్, ఎంఈఓ మల్లికార్జున, అధికారులు, ఉపాధ్యాయులు, రాప్తాడు సర్పంచ్ తిరుపాలు, విద్యార్థులు తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న గోరు ముద్ద పథకం లో బాగంగా

రాగి.జావ పంపిణీ చేసిన జడ్పిటిసి ప్రభావతి

బ్రహ్మసముద్రం,మనం 21.(మనం న్యూస్): బ్రహ్మసముద్రం మండల కేంద్రము లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు జగనన్న గోరు ముద్ద పథకం లో బాగంగా 500.మంది విద్యార్థులకు జడ్ పి టి సి ప్రభావ త మ్మ గారి ఆధ్వర్యంలోరాగి జావ పంపిణీ కార్యక్రమం నిర్వహించ బడింది ఈ సందర్భంగా ప్రభావతమ్మా మాట్లాడుతూ మన ప్రియతమ నాయకుడు ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి ఎన్నో విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నారని విద్యార్థులకు ఆరోగ్యంగా ఉండటానికి ప్రస్తుత రాగిజావ పంపిణీ చేసి విద్యార్థుల ను ఆరోగ్య వంతులను చేస్తున్నారని తెలియ చేశారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు యం. మల్లికార్జున.కమిటీ చైర్మన్ .వ్యచేర్మన్ కమిటీ సభ్యులు.మరియు ఉపాధ్యాయులు.తిప్పేస్వామి.హనుమన్న.చైతన్య.హసీనా భాను. తిప్పేరుద్ర .విశ్వనాథ స్వామి.రాజేశ్వరి.తదితరులు పాల్గొన్నారు.

మర్తాడు గ్రామంలో వైద్య పరీక్షలు నిర్వహించిన డాక్టర్ క్షమింతాజ్

గార్లదిన్నె మనం న్యూస్: మండల పరిధిలోని మర్తాడు గ్రామంలో మంగళవారం వలసవచ్చిన కుటుంబాల వారిని సందర్శించడమైనది. దాదాపు 60 మంది వలస వచ్చారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి క్షమించాజ్ మాట్లాడాతు వీరందరికీ ఆరోగ్య పరీక్షలు చేయడమైనది. వడదెబ్బ లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి, ఓ ఆర్ ఎస్ ద్రావణం తీసుకోవడం వలన కలిగే ఉపయోగాల గురించి, మలేరియా, జ్వరాలు రాకుండా నీరు నిల్వ ఉంచుకోకుండా, వారానికి ఒకసారి డ్రై డే ఫ్రై డే పాటించాలని, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. గర్భవతులు, చిన్న పిల్లలకి తప్పకుండా వ్యాధి నిరోధక టీకాలు వేయించుకోవాలని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో లోకనాత్, సి హెచ్ ఓ, మార్తాడు12 సచివాలయం ఏఎన్ఎంలు జయంతి, శివమ్మ మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు

-రూ.కోటి తో 80 మినీ ట్యాంకులు నిర్మించాం

-జేజేఎం ద్వారా ఇంటింటికీ ఉచిత త్రాగునీటి కుళాయి

-ఉదిరిపికొండ నుంచి త్వరలో పైపులైన్ పనులు ప్రారంభం

-బొర్వెల్ సిస్టమ్ ట్యాంకులు ప్రారంభోత్సవంలో

మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ, మార్చి 21, మనం న్యూస్: ఉరవకొండ పట్టణంలో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి తెలిపారు. పట్టణంలోని 10 వ వార్డు, ఇందిరానగర్ లో మేజర్ పంచాయతీ ఆధ్వర్యంలో 15 ఆర్థిక సంఘం నుంచి రూ.4 లక్షల నిధుల వ్యయంతో ఏర్పాటు చేసిన బోర్వెల్ సిస్టమ్ వాటర్ ట్యాంకులను సర్పంచి లలిత, ఎంపీపీ చంద్రమ్మ, జడ్పీటీసి పార్వతమ్మ, వైస్ ఎంపీపీ నరసింహులు, ఉప సర్పంచి వన్నప్ప, పార్టీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు వీరన్న, పంచాయతీ రాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు బసవరాజు,స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి విశ్వేశ్వరరెడ్డి ప్రత్యేక పూజలు చేసి ట్యాంకులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజల దాహార్తిని తీర్చేందుకు కోట్ల రూపాయలతో అనేక పనులు చేపట్టామని ఆయన తెలిపారు. వీటిలో 2.80 కోట్లతో జలజీవన్ మిషన్ కింద ఇంటింటికి ఉచిత కుళాయిలు ఇస్తున్నామన్నారు. పంచాయితీ నిధులతో ఆయా వార్డుల్లో ఇప్పటి వరకు దాదాపు కోటి రూపాయలు ఖర్చు చేసి 80 బొర్వెల్ సిస్టం వాటర్ ట్యాంకులు ఏర్పాటు పూర్తి చేశామన్నారు. ముఖ్యంగా త్రాగునీటి సమస్య పూర్తి స్థాయిలో తీర్చేందుకు ఉదిరిపికొండ నుంచి పైపులైన్ పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని, ఆ పనులు పూర్తి అయితే పట్టణంలో త్రాగునీటి సమస్యే ఉండదని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పాదచారులూ.. జర జాగ్రత్త

- అజాగ్రత్తతో ప్రాణాలు పోగొట్టుకోకండి
- పరధ్యానంతో ప్రమాదాలకు తావివ్వకండి
- ట్రాఫిక్ రూల్స్ పాటించాలి
- టీఎస్ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, ఎండీ సజ్జనర్ హితవు



హైదరాబాద్, మార్చి 21 (మనం న్యూస్): పాదచారులు రహదారులపై వెళ్లేటప్పుడు నిత్యం అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీఎస్ఆర్టీసీ) సూచిస్తోంది. అజాగ్రత్తగా వల్ల తమ విలువైన ప్రాణాలు పొగొట్టుకోవద్దని చెప్తోంది. కొందరు పాదచారులు కనీస జాగ్రత్తలు పాటించకపోవడం వల్లే టీఎస్ ఆర్టీసీ బస్సులు ప్రమాదాలకు గురవుతున్నాయని తమ పరిశీలనలో వెల్లడయిందని తెలిపింది.ఈ ఆర్థిక ఏడాదిలో ఫిబ్రవరి వరకు రోడ్డు ప్రమాదాల్లో 283 మంది మరణించారు. అందులో 71 మంది పాదచారులు ఉండటం ఆందోళన కలిగిస్తోన్న విషయం. రోడ్డు ప్రమాదాల బారిన పడి మృతి చెందిన వారిలో 25 శాతం పాదచారులే ఉండటం గమనార్హం. ప్రమాదాలు జరిగిన తీరుపై ఇటీవల టీఎస్ఆర్టీసీ ఉన్నతాధికారులు క్షుణ్ణంగా విచారణ చేశారు. ట్రాఫిక్ రూల్స్పై సరైన అవగాహన లేకపోవడం వల్లే పాదచారులు రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారని ఈ విచారణలో వెల్లడైంది.'రోడ్డు ప్రమాదాల నివారణకు టీఎస్ఆర్టీసీ అన్ని చర్యలను తీసుకుంటోంది. దాదాపు 4 వేల మంది అద్దె బస్సు డ్రైవర్లకు ఇటీవల ప్రత్యేక శిక్షణ కూడా ఇచ్చింది. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి డిపోలనూ సేఫ్టీ వార్డెన్లను నియమించి.. ప్రమాదాల నివారణకు ఎప్పటికప్పుడు డ్రైవర్లకు అవగాహన కల్పిస్తోంది. కానీ పాదచారులు తెలిసో తెలియకో చేసే చిన్న తప్పిదాల వల్ల టీఎస్ఆర్టీసీ బస్సులు రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నాయి. అజాగ్రత్త వల్లే ఈ ప్రమాదాలు సంభవిస్తున్నాయి. రోడ్డు ప్రమాదాలు జరిగిన తీరును పరిశీలిస్తే వారికి ట్రాఫిక్ రూల్స్పై సరైన అవగాహన లేదనే విషయం స్పష్టమవుతోంది. అందుకే రహదారులపై పాదచారులు నిత్యం అప్రమత్తంగా ఉండాలి. ఏమాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించిన ప్రాణాలకే ప్రమాదం' అని టీఎస్ ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, సంస్థ ఎండీ వీసీ సజ్జనర్ హెచ్చరించారు.దేశంలో రోడ్డు ప్రమాదానికి గురవుతున్న ప్రతి ఐదుగురు బాధితుల్లో ఒకరు పాదచారులు ంటున్నారని గణాంకాలు స్పష్టం చేస్తున్నాయని తెలిపారు. ఆయా ప్రమాదాల్లో 15 నుంచి 20 శాతం మంది పాదచారులు మృత్యువాతపడుతున్నారని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో పాదచారులు ట్రాఫిక్ రూల్స్పై స్వీయ అవగాహన పెంచుకోవాలని సూచించారు. పాదచారులు అజాగ్రత్త వల్ల రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కొల్పోయి తమ కుటుంబాలకు శోకాన్ని మిగల్చవద్దని హితవు పలికారు.

వలంటీర్లకు దుస్తులు పంపిణీ చేసిన ఎంపీపీ పురుషోత్తమ రెడ్డి

చిలమత్తూరు మార్చి 21 మనం న్యూస్ వైఎస్సార్సీపీ నాయకుడు ఎంపీపీ పురుషోత్తమ రెడ్డి ఆధ్వర్యంలో ఉగాది పండుగ ను పురస్కరించుకొని మండలంలోని 292 మంది వలంటీర్లకు దుస్తులను పంపిణీ చేశారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాల అమలు కోసం వాలంటీర్ వ్యవస్థ ఏర్పాటు చేశారని ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారుదుల్లా ఉంటూ లబ్ధిదారులకు నేరుగా సంక్షేమ పథకాలను అందజేస్తున్న వాలంటీర్లకు తన వంతుగా చిరు కానుక అందిస్తున్నట్లు ఆయన తెలిపారు కార్యక్రమంలో విరపురం సర్పంచ్ లక్ష్మి పతి రెడ్డి.ఎంపీటీసీ సుధాకర్. వైఎస్ఆర్సిపి నాయకులు నాగరాజ్ స్వామి.సూరి.శ్రీనివాస్ మూర్తి . సచివాలయం సిబ్బంది కుళ్ళయ స్వామి . ప్రేమ్ .దివాకర్ తదితరులు పాల్గొన్నారు

కూరగాయల మార్కెట్, జంతు వధ శాలలకు వేలం పాటలు

ధర్మవరం. మార్చి21మనం న్యూస్ స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం దిన,వారపు కూరగాయల మార్కెట్, జంతు వధశాలలకు బహిరంగ వేలం జరిగింది. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ లింగం నిర్మల ,వైస్ చైర్మన్ లు భాగ్యలక్ష్మి, వెనుజురి నాగరాజు, మునిసిపల్ కమీషనర్ మల్లికార్జునలు పాల్గొన్నారు. దినవారపు కూరగాయల మార్కెట్, జంతు వదశాలకు వేలం పాట దారులుగా రాఘవరెడ్డి, ఇబ్రహీం, ఖాజాముద్దీన్లు పాల్గొన్నారు..దినవారపు మార్కెట్ కు గత ఏడాది రు.30 లక్షలు సర్కారు పాట కాగా అది రు.56 లక్షల 80వేలకు వేలంపాటలో పాడడం విధితమే.అదే విదంగా జంతు వధ శాలకు గతంలో రు.20 వేల సర్కారు పాట కాగా అది రు.90 వేలకు పోవడం జరిగింది.నేడు దినవారపు మార్కెట్ 35 లక్షలకు సర్కారు పాట కాగా అది రు.58 లక్షలకు హెచ్చుపాటగా ఎస్. రాఘవరెడ్డి కైవసం చేసుకున్నారు. అదేవిధంగా జంతువదశాలకు సర్కారు పాట రు.90వేలు కాగా పి. ఇబ్రహీం రు.లక్ష 5వేలకు కైవసం చేసుకున్నారు.ఈ వేలం పాటలతో గతంలో కన్నా ఈసారి కొంతవరకు మునిసిపాలిటీకి ఆదాయం పెరిగిందని మునిసిపల్ కమిషనర్ మల్లికార్జున తెలిపారు. వేలంపాట దారులకు అయన చట్టపరమైన నియమ, నిబంధనలను తెలియజేశారు.వీరు ఏప్రిల్ 1నుండి 2024 మార్చి నెలాఖరు వరకూ మాత్రమే రుసుములు వసూలు చేసుకునే హక్కును పొందుతారన్నారు.కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి ,మేనేజర్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు, మహిళా సంఘాలకు విరివిగా రుణాలు ఇవ్వాలి..

గోరంట్ల మార్చి 21మనం న్యూస్: రైతులకు పంట రుణాలు, మహిళా సంఘాలకు సబ్సిడీ రుణాలను వినివిగా ఇవ్వాలని సహకార సంఘాల సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని చైర్మన్ లిఖిత పేర్కొన్నారు, మంగళవారం గోరంట్ల ఏడిసిసి బ్యాంక్ బ్రాంచ్ ను ఆకస్మికంగా ఆమె తనిఖీ చేశారు, అలాగే రైతులు త్వరితగతిన పంట రుణాల రెన్యువల్ చేసుకోవాలని, ఎన్ పి ఏ తగ్గించాలన్నారు, అలాగే వాణిజ్య బ్యాంకులకు దీటుగా సహకార సంఘాలలో కూడా అన్ని రకాల రుణాలు ఇవ్వడం జరుగుతోందని, గోల్ లోన్, హౌసింగ్ లోన్లు, వాహన రుణాలు తక్కువ వడ్డీకే ఇవ్వడం జరుగుతుందన్నారు, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్, రైతు విభాగం జిల్లా అధ్యక్షులు పాటూరి శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో బ్యాంక్ సిబ్బంది ఆమెకు ఘనంగా సత్కరించారు, ఈ కార్యక్రమంలో మేనేజర్ చంద్రశేఖర్, సూపర్వైజర్ నరసింహులు, బ్యాంకు సిబ్బంది, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

పారిపోయినోళ్లను వదిలేసి మహిళపైనా మీ ప్రతాపం?

న్యూఢిల్లీ, మార్చి 21: దేశ సంపదను దోచుకుని విదేశాలకు పారిపోయిన వారిని ఎందుకు రప్పించడం లేదని బీజేపీ నేతలను తెలంగాణ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ప్రశ్నించారు. మహిళ అని కూడా చూడకుండా ఎమ్మెల్సీ కవితను రోజూ విచారణకు పిలిచి గంటల కొద్దీ కూర్చోబెట్టి వేధిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలను గొంతు నొక్కాలని చూస్తే జరిగే పని కాదు. ఉద్యమాల గడ్డ తెలంగాణ.. కేసులకు భయపడేది లేదు అని రాష్ట్ర మంత్రి శ్రీనివాస్ గౌడ్ తేల్చిచెప్పారు. ఢిల్లీలో మీడియాతో ఆయన మాట్లాడారు. ''నీరవ్ మోదీ, లలిత్ మోదీ, విజయ్ మాల్యా ఎక్కడున్నారు? రూ.లక్షల కోట్లు కొల్లగొట్టిన వారి కేసులను వదిలేసి రూ.100కోట్ల స్కామ్ అంటూ మహిళపై కేసులు పెడుతున్నారు. మహిళ అని చూడకుండా రోజూ విచారణకు పిలిచి వేధిస్తున్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండానే స్కామ్ అని ఎలా అంటారు? తప్పు చేయలేదు కాబట్టి కవిత భయపడటం లేదు. బీజేపీ నేతలు ఒక మహిళపై వారి ప్రతాపం చూపిస్తున్నారు. ప్రశ్నించిన వారిపైనే కేసులు పెడుతున్నారు. కేసులున్నా బీజేపీలో చేరితే వాళ్లను వదిలేస్తున్నారు'' అని శ్రీనివాస్‌గౌడ్ మండిపడ్డారు.

కిషన్ రెడ్డి బహిరంగంగా కవితకు క్షమాపణలు చెప్పాలి ఎమ్మెల్సీ కవిత తన ఫోన్లను ధ్వంసం చేశారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మంత్రి శ్రీనివాస్ గౌడ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈడీ అడిగిన ఫోన్లను కవిత విచారణకు తీసుకెళ్లారని.. ఇప్పుడు కిషన్ రెడ్డి సహా బీజేపీ నేతలు ఏం సమాధానం చెప్తారని ప్రశ్నించారు. ఎలాంటి ఆధారాలు లేకుండా కవిత తన ఫోన్లను ధ్వంసం చేశారని కిషన్ రెడ్డి ఆరోపణలు చేశారని.. ఇందుకు ఆయన బహిరంగంగా కవితమ్మకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ''మహిళలను గౌరవిస్తాం అని గొప్పలు చెప్తారు.. మరి ఇంత దారుణంగా ఎలా మాట్లాడుతారు?'' అని నిలదీశారు. 'మతి ఉండి మాట్లాడుతున్నారా.. లేక భ్రమించి మాట్లాడుతున్నారా' అని ఫైర్ అయ్యారు. ఒక ఆడబిడ్డను లేని పోని మాటలతో కించపరిచారని.. మహిళ గోప్యత, ప్రతిష్ఠ దెబ్బతినేలా వ్యాఖ్యలు చేశారని శ్రీనివాస్ గౌడ్ మండిపడ్డారు. ఈ విషయాన్ని తెలంగాణ ప్రజలు గమనించాలన్నారు. విచారణకు ముందే, ఫోన్ల విషయం ఎలా మాట్లాడారని ప్రశ్నించారు. ఇదంతా ఉద్దేశపూర్వకంగానే చేస్తున్నారని.. అడ బిడ్డపై ప్రతాపం చూపెడతారా? అంటూ ధ్వజమెత్తారు. వేల కోట్లు ఎగవేసిన లలిత్ మోడీ, విజయ్ మాల్యా, అదానీలు ఎక్కడ వెళ్లారని.. వాళ్ల స్కాంలపై విచారణలు ఏమయ్యాయని ప్రశ్నించారు. మీ మిత్రులను వదిలేసి.. తెలంగాణ ఆడబిడ్డను ఇబ్బంది పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్షల కోట్లు బ్యాంకులకు ఎగ్గొట్టిన వాళ్ళను వదిలేశారని ఆరోపించారు. ఆడపిల్ల అని కనికరం లేకుండా.. గంటలు గంటలుగా విచారణ జరిపారని పేర్కొన్నారు. ఎలాంటి ఆధారాలు లేకున్నా.. తప్పుడు ఆధారాలు సృష్టించి, అప్రతిష్ఠ పాలు చేశారని శ్రీనివాస్ గౌడ్ మండిపడ్డారు. ఉగాది పండుగ ఉందనే కనికరం కూడా లేదని.. మీకు తగిన శాస్తి, పాపం తగులుతుందని శాపనార్థాలు పెట్టారు. ప్రశ్నించే గొంతులను పిసికేస్తున్నారని.. కేంద్రాన్ని ప్రశ్నిస్తే టార్గెట్ చేస్తున్నారని పేర్కొన్నారు. సౌత్ గ్రూప్ పేరుతో దక్షిణ భారతదేశాన్ని అప్రతిష్ఠపాలు చేస్తున్నారన్నారు. దేశాన్ని కొల్లగొట్టిన వాళ్ళను ప్రజా కోర్టులో శిక్షించాలని కోరారు. కవితను కేసుల పేరుతో వేధిస్తున్నారన్న ఆయన.. తాము బెదిరింపులకు ఏమాత్రం భయపడమని తెగేసి చెప్పారు.

రాజశేఖర్ ఇంట్లో మరికొన్ని ప్రశ్నపత్రాలు..

హైదరాబాద్, మార్చి 21 (మనం న్యూస్): టీఎస్పీఎస్సీ పశ్నపత్రాల లీకేజీ కేసులో పోలీసు కస్టడీలో నాలుగో రోజు సిట్ అధికారులు నిందితులను విచారించారు. ఇవాళ్టి దర్యాప్తులో పలు కీలక అధారాలను సిట్ అధికారులు సేకరించినట్టు సమాచారం. పరీక్ష రాసిన గోపాల్, నీలేష్‌కు నీలేష్ సోదరుడు రాజేంద్రనాయక్ డబ్బులు సమకూర్చినట్టు గుర్తించారు. మేడ్చల్లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న కేతావత్ శ్రీనివాస్ ద్వారా మరికొంత నగదు ఇప్పించినట్టు సమాచారం. బడంగ్పేటలోని ప్రవీణ్ ఇంట్లో నిన్న సిట్ అధికారులు సోదాలు నిర్వహించారు. మణికొండలోని రాజశేఖరెడ్డి ఇంట్లో సోదాల సమయంలో మరికొన్ని ప్రశ్నపత్రాలను సిట్ బృందం స్వాధీనం చేసుకుంది. మార్చి 5న నీలేష్, గోపాల్ అసిస్టెంట్ ఇంజినీర్ పరీక్ష రాశారు. పేపర్ ఇచ్చినందుకు ఇద్దరు అభ్యర్థులు కానిస్టేబుల్ శ్రీనివాస్ ద్వారా రూ.14లక్షలు సమకూర్చినట్టు సిట్ అధికారులు గుర్తించినట్టు సమాచారం. నిందితురాలు రేణుకతో పాటు ఆరుగురిని హిమాయత్ నగర్లోని సిట్ కార్యాలయానికి తీసుకొచ్చి విచారించారు. ప్రవీణ్, రాజశేఖర్ ఇంకా సీసీఎస్ కార్యాలయంలోనే ఉన్నారు.

పేపర్ లీకేజీ కేసు స్టేటస్ రిపోర్టు ఇవ్వండి

ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు

హైదరాబాద్, మార్చి 21 (మనం న్యూస్): తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్పీఎస్సీ) పేపర్ లీకేజీ వ్యవహారంలో కాంగ్రెస్ నేత బల్మూరి వెంకట్ వేసిన పిటిష్ప హైకోర్టులో విచారణ జరిగింది. దర్యాప్తు సక్రమంగా జరగట్లేదనే వాదనకు పిటిషనర్ సరైన ఆధారాలు సమర్పించలేదని కోర్టు తెలిపింది. ప్రభుత్వం తరపున ఏజీ బీఎస్ ప్రసాద్ వాదనలు వినిపించారు. ''రాజకీయ దురుద్దేశంతో వేసిన పిటిషన్ ఇది. లీకేజీ కేసులో సిట్ సమగ్రంగా దర్యాప్తు జరుపుతోంది. కేవలం ఇద్దరినే అరెస్టు చేశారని పిటిషనర్లు అంటున్నారు. ఈ కేసులో ఇప్పటివరకు 9 మందిని అరెస్టు చేశారు'' అని కోర్టుకు వివరించారు.

వాదనలు విన్న ధర్మాసనం.. లీకేజీ కేసుకు సంబంధించిన స్టేటస్ రిపోర్టును సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. స్టేటస్ రిపోర్టు సమర్పణకు ప్రభుత్వానికి 3 వారాల గడువును విధించిన న్యాయస్థానం.. ఈ కేసులో కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణను ఏప్రిల్ 11కు వాయిదా వేసింది.

పేపర్ లీక్ కేసుని.. పనోళ్లతో క్లోజ్ చేసే కుట్ర చేస్తున్నారు

హైదరాబాద్, మార్చి 21 (మనం న్యూస్): పేపర్ లీకేజ్ వ్యవహారంపై టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి తాజాగా సంచలన వ్యాఖ్యలు చేశారు. తాళాల గుత్తి ఆంధ్రోడి చేతిలో పెట్టారని, సిట్ విచారణ అధికారి శ్రీనివాస్ కూడా ఆంధ్రవాడేనని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమం విద్యార్థి ఉద్యమమని, 30 లక్షల నిరుద్యోగుల గోస పట్టదా? అని మండిపడ్డారు. విచారణ సరిగ్గా జరగాలని కోరినందుకు తనకు నోటీసులు పంపారన్నారు. సిట్ అధికారి ఆంధ్ర అధికారి అయినప్పుడు రిపోర్ట్ ఎలా ఉంటుంది? ప్రశ్నించారు. తెలంగాణ కోసం కొట్లాడిన వాళ్లంతా ఎక్కడ పోయారని నిలదీశారు. సిట్ ద్వారా ఖీఖ్కిఖిఇ లీకేజ్ పూర్తిగా బయటపడదని.. సిట్ అంటే సిట్ స్టాండ్ మాత్రమేనని ఆరోపించారు. గతంలో సిట్ వేసిన కేసులన్నీ ఎక్కడపోయాయని.. డ్రగ్స్, నయీమ్ ల్యాండ్, గోల్డ్ స్టోన్ ప్రసాద్, హౌసింగ్ బోర్డు, ఎమ్మెల్యే కొనుగోలు అంశం వంటివి కేసుల విచారణలు ఏమైపోయాయని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. ఇప్పటివరకు భర్తీ చేసిన ఉద్యోగాల డీటెయిల్స్‌ని పబ్లిక్ డొమైన్‌లో పెట్టాలని తాము కోర్టులో కోరామన్నారు. గంటసేపు కోర్టులో వాదనలు జరిగాయని, ఇద్దరి తరుపున న్యాయవాదులు తమ వాదనలు వినిపించారని వివరించారు. కోర్టులో ప్రాసెస్ మొదలైందని, మూడు పేజీల రిపోర్ట్ రాశారని, ఇప్పటిదాకా సిట్ విచారించిన విషయాలు తమకు కూడా తెలపాలని కోరామన్నారు. సిట్ రిపోర్ట్ కోర్టుకు సడ్మిట్ చేయడంతో పాటు తమకు కూడా ఇవ్వాలని కోరామని తెలిపారు. పేపర్ లీకేజ్ అంశం ప్రవీణ్, రాజశేఖర్లకే పరిమితం కాదని.. చైర్మన్, సెక్రెటరీలు, శంకర్ లక్ష్మిలను బాధ్యులుగా చేర్చాలని డిమాండ్ చేశారు. టీఎస్పీఎస్సీలో ఉన్న సిస్టమ్లకు భాద్యులు ఐటీ శాఖ పరిధిలోనిదేనని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఐటీ యాక్టు ప్రకారం.. అడిట్, స్క్రూటినీ చేయాల్సింది వారేనన్నారు. పిరియాడికల్ అడిట్ చేయాలని కోరారు. ఓనర్ చైర్మన్, సెక్రెటరీ అయితే.. కాపలాదారు శంకర్ లక్ష్మి అని.. పనోళ్లు ప్రవీణ్, రాజశేఖర్లని చెప్పారు. ఈ కేసుని పనోళ్లతో క్లోజ్ చేసే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ఐటీ అంత కేటీఆర్ చేతిలోనే ఉంటుందని.. కానీ కేటీఆర్ తెలివిగా తన పరిధి కాదని తప్పించుకుంటున్నారని వ్యాఖ్యానించారు. తెలంగాణ వచ్చింది ఇందుకేనా? అని రేవంత్ రెడ్డి నిలదీశారు.

రైతుల పక్షాన ఉన్నది జగనన్న ఒక్కడే - ఆలూరు సాంబశివారెడ్డి

గార్లదిన్నే మార్చి 21మనం న్యూస్ న్యూస్: శింగనమల నియోజకవర్గంలో అకాల వర్షాలకు రైతులకు ఎక్కడా కూడా రూపాయి వచ్చే పరిస్థితి కనిపించడం లేదని రాష్ట్ర విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి అన్నారు. ముఖ్యంగా మామిడి, చీని తోటలు, వరి, మొక్కజొన్న, అరటి పంటలకు భారీ నష్టం వాటిల్లినట్టు పేర్కొన్నారు. వర్షాలు వచ్చిన దగ్గర నుంచి నియోజకవర్గంలో పంట నష్టపోయిన ప్రతి గ్రామంలో పర్యటిస్తున్నారు. ఈ నేపథ్యంలో బుక్కరాయసముద్రం మండలంలోని పొడరాళ్ళ, రేగడికొత్తూరు, బి.కొత్తపల్లి గ్రామాల్లో తిరిగారు. ఇక్కడ మొక్కజొన్న పంటకు భారీ నష్టం వాటిల్లినట్టు తెలిపారు.ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ పంట నష్టపోయిన రైతులకు ఆర్థిక సహాయం వచ్చేవరకు ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి గారు, అధికారులు అందరం కృషి చేస్తామని తెలిపారు.మన ముఖ్యమంత్రి జగనన్న రైతుల పక్షాన నిలిచే వ్యక్తి అని అందరికీ తెలిసిందేనని అన్నారు. ఎక్కడికక్కడ రైతు భరోసా కేంద్రాలు పెట్టడమే కాదు, రైతులకు పెట్టుబడులు, ఇంకా క్రాప్ ఇన్సూరెన్సులు, ఆధునిక యంత్రాలు, ఆధునిక వ్యవసాయ విధానాలపై అవగాహన సదస్సులు ఎప్పటికప్పుడు ఏర్పాటు చేస్తూ వారిని చైతన్యవంతులను చేస్తున్నారని వివరించారు.జగనన్న ముఖ్యంగా విద్య, వైద్యం, వ్యవసాయం ఈ మూడు అంశాలపై దృష్టి పెట్టారని తెలిపారు. వీటి కోసం కేటాయిస్తున్న నిధులు, అనుసరిస్తున్న విధానాలు దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటున్నాయని, ఎన్నో రాష్ట్రాలకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయని తెలిపారు. శింగనమల నియోజకవర్గంలో పంట నష్టం జరిగిన అందరం కలిసి ప్రతి రైతుకు మేలు జరిగేలా కృషి చేస్తామని తెలిపారు.

జిల్లా ఎస్పీని కలసిన అసిస్టెంట్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్

అనంతపురం. మార్చి 21 మనం న్యూస్ జిల్లా ఎస్పీ డాక్టర్ ఫక్కీరప్ప కాగినెల్లిని అసిస్టెంట్ కలెక్టర్ సురపాటి ప్రశాంత్ కుమార్ మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో కలిశారు. ప్రాక్టికల్ ట్రైనింగ్ లో భాగంగా రెండు వారాల పాటు పోలీసు స్టేషన్ల నిర్వహణ, పని తీరు, శాంతిభద్రతల పరిరక్షణ, తదితర అంశాలపై అయన అవగాహన చేసుకోనున్నారు.

అకాల వర్షంతో దెబ్బతిన్న పంటలను పరిశీలించిన జనసేన నేత

అరటి పంట రైతులకు తక్షణమే రు.2 లక్షల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్.

ధర్మవరం. మార్చి 21 మనం న్యూస్: ఉమ్మడి అనంతపురం జిల్లాలో అకాల వర్షంతో దెబ్బతిన్న పంటలను మంగళవారం జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన రెడ్డి పరిశీలించారు. నష్టపోయిన అన్నదాతలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ధర్మవరం నియోజకవర్గం పరిధిలోని తాడిమర్రి మండలం ఏకపాదం పల్లికి చెందిన ఆకుల శ్రీనివాసులు, చంద్రశేఖర్, రామాపురంకు చెందిన అల్లు చలపతి, గంతి సురేష్, కె.చలపతి,అల్లు రామాంజి నేయులు, బత్తల పల్లి మండలం అనంతసాగరం గ్రామానికి చెందిన సాకే ఈశ్వరయ్య,అదే గ్రామంలో అరటి పంటను సాగు చేస్తున్న లింగారెడ్డిపల్లికి చెందిన ఓబుల నాయుడు, సింగనమల నియోజకవర్గం నార్పల మండలానికి చెందిన మాజీ డీలర్ ఎర్రదిమ్మి వెంకట నారాయణ రెడ్డిల అరటి తోటలు దెబ్బతినడంతో వాటిని అయన పరిశీలించారు. ఈ సందర్భంగా మధుసూదన రెడ్డి మాట్లాడుతూ వందల ఎకరాల్లో చేతికి వచ్చిన పంట పూర్తిగా దెబ్బతినడంతో రైతులు తీవ్రంగా నష్టపోవడం జరిగిందన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి నష్టపోయిన అరటి రైతులకు ఎకరాకు రు.2 లక్షల చొప్పున వరి,మొక్కజొన్న రైతులకు 50 వేల రూపాయలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలన్నారు. మామిడి పంటల రైతులకు కూడా తగిన మొత్తంలో నష్టపరిహారం చెల్లించాలన్నారు.లేనిపక్షంలో జనసేన పార్టీ తరపున పోరాటం చేస్తామన్నారు.

జగనన్న గోరుముద్ద ద్వారా నేటి నుండి వారానికి 3 రోజుల పాటు రాగి జావ

వైస్ ఎంపీపీ నక్కా సౌభాగ్య ఓబులేసు

గుంతకల్లు, మార్చి 21 మనంప్రతినిధి: పామిడి మండలం దేవరపల్లి గ్రామంలోని ఎంపియుపి పాఠశాల నందు వారానికి మూడు రోజులపాటు రాగి జావా అందించే కార్యక్రమాన్ని వైస్ ఎంపీపీ నక్క సౌభాగ్య ఓబులేసు ప్రారంభించారు.వైస్ ఎంపీపీ నక్క సౌభాగ్య ఓబులేసు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జగనన్న గోరుముద్ద ద్వారా నేటి నుండి వారానికి మూడు రోజులపాటు బెల్లంతో రాగి మాల్ట్ అందించే కార్యక్రమానికి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారనీ మధ్యాహ్న భోజన పథకంలో ఇప్పటికే సమూలమార్పులు చేసి ప్రభుత్వం గోరుముద్ద ప్రతి రోజూ మెనూ మార్చి బలవర్ధకమైన, మెరుగైన, రుచికరమైన, నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తోందనీ సిఎం జగన్మోహన్ రెడ్డి దీనిపై ప్రత్యేక శ్రద్ధ వహించి స్వయంగా ఆయనే మెనూను రూపొందించారని ఐరన్, కాల్షియం వంటి పోషకాలుఅందించివిద్యార్థుల్లో రక్తహీనత,పోషకాలలోపాన్ని నివారించేందుకువారానికి మూడు రోజులు (మంగళ, గురు, శని) బెల్లంతో కూడిన రాగిజావను ఇస్తారనీ. జగనన్న గోరుముద్దలో భాగంగా ఇప్పటికే వారానికి 15 వెరైటీలు, ఐదు రోజుల పాటుగుడ్డు,3 రోజులు చిక్కీ, ఇకపై 3 రోజులు రాగిజావ కూడా మెనూలో ఉంటుందనీతెలియజేసారు. కార్యక్రమంలో స్కూల్ కమిటీ చైర్మన్ వీరాంజనేయులువైస్ చైర్మన్ నక్క గంగమ్మ స్కూల్ హెచ్ఎం ఆనందరెడ్డి భోజనంఏజెన్సీనిర్వాహకులు నక్క పెన్నోబులేసు తదితరులు పాల్గొన్నారు.

రాగి జావా ద్వారా విద్యార్థులకు మరిన్ని పోషకాలు ఎంపీపీ

అగలి,మార్చి 21,మనంన్యూస్: రాగి జావా విద్యార్థులకు మరింత పోషకాలను ఇస్తుందని ఎంపిడివో నరేంద్ర కుమార్ తెలిపారు.విద్యార్థుల భవిష్యత్ ను ఆలోచించి విద్యార్థులకు పోషకాలతో కూడిన ఆహారం అందించాలన్న ద్యేయంతో ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన రాగిజావా పథకంను అగలి మండలంలోని అన్ని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత బాలురు,బాలికల పాఠశాలలో మరియు మోడల్ స్కూల్ లో మంగళ వారం ఎంపిడివో ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీపీ ఆయన మాట్లాడుతూ ఏపీలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తున్న విషయం తెల్సిందేనాన్నారు.విద్యార్థుల చదువులు మధ్యలోనే ఆగకూడదన్న సంకల్పంతో జగననన్న గోరుముద్ద,అమ్మవడి,జగనన్న విద్య దీవెన,విద్య కానుక తదితర ఎన్నో పథకాలను అమలు పరుస్తూ అక్కడికే ఆగకుండా విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలంటే పోషకాలతో కూడిన ఆహారం అందించాలన్న తపనతో పోషకాలతో కూడిన రాగిజావా పథకాన్ని ప్రారంభించిన విషయం తెల్సిందేనన్నారు.నేటినుంచి విద్యార్థులకు రాగిజావా అందించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో నరేంద్ర కుమార్ సర్పంచ్ లక్ష్మిమ్మ హనుమత్రయప్ప ఎంపీపీ రేణుక కామరాజు మండల కో ఆప్షన్ మెంబర్ నజీర్ ఎంపిటిసిలు,పాఠశాల ఉపాధ్యాయులు,ప్రజాప్రతినిధులు,వైసిపి నాయకులు, తదితతులు విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీవారి ఆలయంలో శాస్త్రోక్తంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

- నేడు ఉగాది ఆస్థానం

తిరుమల, మార్చి 21, మనం న్యూస్: తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారిఆలయంలో నేడు ఉగాది ఆస్థానాన్ని పురస్కరించుకుని మంగళవారంకోయిల్ఆళ్వార్తిరుమంజనంశాస్త్రోక్తంగా జరిగింది. ఈ కార్యక్రమంలో టిటిడి ఈవో శ్రీ ఎవి.ధర్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయం వెలుపల ఈవో మీడియాతో మాట్లాడుతూ సంవత్సరంలో నాలుగుసార్లు ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు వచ్చే మంగళవారం కోయిల్ఆళ్వార్తిరుమంజ నంనిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఈ సందర్భంగా ఆనందనిలయం మొదలుకొని బంగారువాకిలి వరకు,శ్రీవారిఆలయం లోపల ఉప దేవాలయాలు, ఆలయ ప్రాంగణం, పోటు, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర వస్తువులను నీటితో శుభ్రంగా కడుగుతారని చెప్పారు. ఈ సమయంలో స్వామివారి మూలవిరాట్టును వస్త్రంతో పూర్తిగా కప్పుతారని, శుద్ధి అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర పరిమళ జలాన్ని ఆలయమంతటా ప్రోక్షణం చేస్తారని వివరించారు. ఈ పరిమళాన్ని మన పూర్వీకులు ఎంతో కృషి చేసి మనకు వరంగా అందించారని చెప్పారు. పరిమళం ప్రోక్షణం ద్వారా క్రిమికీటకాలు రాకుండా ఆలయం పరిశుభ్రంగా ఉంటుందని, గోడలు పటిష్టంగా ఉంటాయని తెలిపారు. స్వామివారి మూలవిరాట్టుకు కప్పిన వస్త్రాన్ని తొలగించి ప్రత్యేక పూజ, నైవేద్యం కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహిస్తారని తెలిపారు. ఉదయం 9 గంటల నుండి భక్తులకు సర్వదర్శనం ప్రారంభమవుతుం దన్నారు. మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, బుధవారం ఉగాది ఆస్థానం సందర్భంగా బ్రేక్ దర్శనాలను రద్దు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు మూరంశెట్టి రాములు,మారుతి ప్రసాద్, మధుసూదన్ యాదవ్, విజివో బాలిరెడ్డి, పేష్కార్ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

మార్చి 22న ఉగాది ఆస్థానం.....

శ్రీవారి ఆలయంలో ఉదయం 6 గంటలకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారికి మరియు విష్వక్సేనుల వారికి విశేష సమర్పణ చేస్తారు. ఉదయం 7 నుండి 9 గంటల నడుమ విమాన ప్రాకారం, ధ్వజస్తంభం చుట్టూ ఊరేగింపుగా ఆలయంలోనికి ప్రవేశిస్తారు. ఆ తరువాత శ్రీవారి మూలవిరాట్టుకు మరియు ఉత్సవమూర్తులకు నూతన వస్త్రాలను ధరింపచేస్తారు. అనంతరం పంచాగ శ్రవణం నిర్వహిస్తారు. ఉగాది ఆస్థానాన్ని బంగారు వాకిలి వద్ద ఆగమ పండితులు, అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహిస్తారు.

ప్రభుత్వ విప్లవాత్మక పథకాలతో

మెరుగైన ఆరోగ్య ప్రమాణాలు

సీఎస్ శాంతి కుమారి

వైద్యారోగ్య శాఖపై అధికారులతో సమీక్ష

హైదరాబాద్, మార్చి 21 (మనం న్యూస్): వైద్య ఆరోగ్య రంగంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన విప్లవాత్మక పథకాల వల్ల రాష్ట్ర ప్రజల ఆరోగ్య ప్రమాణాల్లో గణనీయమైన మెరుగుదల సాధించినట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వెల్లడించారు. వైద్య ఆరోగ్య శాఖపై బీఆర్కే భవన్‌లో సీఎస్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి ఎస్ఏఎం రిజ్వి, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ శ్వేతా మెహంతి, ఆరోగ్య శాఖ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్, ఓఎస్డీ డాక్టర్ గంగాధర్ తదితర ఉన్నతాధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన కంటి వెలుగు, కేసీఆర్ కిట్, కేసీఆర్ న్యూట్రిషన్ కిట్, మహిళా జర్నలిస్టులకు కాంప్రహెన్సివ్ హెల్త్ చెకప్లతోపాటు ఎన్నో విప్లవాత్మక పథకాలతో రాష్ట్ర ప్రజల ఆరోగ్య, జీవన ప్రమాణాలు మెరుగయ్యాయని తెలిపారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో 61 శాతానికి పెరిగిన ప్రసవాలు..

రాష్ట్రంలో ఇప్పటివరకు 13, 28, 808 మందికి కేసీఆర్ కిట్స్ను అందజేశామని, తద్వారా 29 .10 లక్షల మంది లబ్ది పొందారని తెలిపారు. ఈ కేసీఆర్ కిట్స్ను ఉచితంగా ప్రారంభించినప్పటి నుండి రాష్ట్రంలో సంస్థాగత ప్రసవాలు అధికం అయ్యాయని అన్నారు. ప్రస్తుతం 95 శాతం ప్రసవాలు సంస్థాగతంగా జరుగుతున్నాయని వివరించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు 30 శాతం నుండి 61 శాతానికి పెరిగాయని తెలిపారు. ప్రాథమిక వైద్య కేంద్రాల్లో ప్రసవాలను జరిపితే ప్రోత్సాహక పురస్కారాలను కూడా సిబ్బందికి అందిస్తున్నామని సీఎస్ చెప్పారు.

మంచి ఫలితాలను ఇస్తున్న కేసీఆర్ న్యూట్రిషన్ కిట్

గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారాన్ని అందచేసేందుకు గాను రాష్ట్రంలోని 9 జిల్లాల్లో ప్రయోగాత్మకంగా ప్రవేశ పెట్టిన కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ ద్వారా మంచి ఫలితాలు వస్తున్నాయని సీఎస్ స్పష్టం చేశారు. ఈ కిట్స్ వల్ల మాతా శిశు మరణాల సంఖ్య తగ్గిందన్నారు. మరి కొద్ది రోజుల్లో ఈ కేసీఆర్ న్యూట్రిషన్ ఫుడ్ కిట్స్ను అన్ని జిల్లాల్లో ప్రారంభించనున్నామని వెల్లడించారు.

ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని ఉపయోగించుకోవాలి..

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రారంభించిన ఆరోగ్య మహిళా కార్యక్రమంలో భాగంగా ఇప్పటి వరకు 5214 మంది మహిళలకు ఎనిమిది రకాల వైద్య పరీక్షలు నిర్వహించామని తెలిపారు. ప్రతీ మంగళవారం ప్రత్యేకంగా నిర్వహించే ఈ ఆరోగ్య మహిళా కార్యక్రమం క్రింద వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని రాష్ట్రంలోని మహిళలకు శాంతి కుమారి సూచించారు.

టీ డయాగ్నోస్టిక్స్ ద్వారా 49 లక్షల మందికి 8.90 కోట్ల పరీక్షలు..

దాదాపు 57 రకాల పాథాలజికల్ పరీక్షలు ఉచితంగా నిర్వహించేందుకు రాష్ట్ర రాజధాని హైదరాబాద్తో పాటు 22 జిల్లాలో ప్రారంభించిన తెలంగాణ డయాగ్నోస్టిక్స్ ద్వారా ఇప్పటివరకు 49 లక్షల మందికి 8.90 కోట్ల పరీక్షలు నిర్వహించినట్టు వెల్లడించారు. దాదాపు రెండు కోట్ల మంది ప్రజలకు తక్షణ వైద్య పరీక్షలు నిర్వహించేందుకు గాను ప్రవేశపెట్టిన 352 బస్తీ దవాఖానాల ద్వారా ఇప్పటివరకు కోటి 14 లక్షల మందికి ఓపీ ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించామని తెలిపారు. మరో 46 బస్తీ దవాఖానాలు త్వరలోనే ప్రారంభించనున్నామని తెలిపారు.

మహిళా జర్నలిస్టులకు మాస్టర్ హెల్త్ చెకప్స్

అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు రాష్ట్ర పురపాలక, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలోని మహిళా జర్నలిస్టులకు మాస్టర్ హెల్త్ చెకప్లను నిర్వహించనున్నట్టు సీఎస్ తెలిపారు. దాదాపు 56 రకాల పారామీటర్లు, 12 పరీక్షలు ఈ మాస్టర్ హెల్త్ చెకప్ ద్వారా నిర్వహిస్తామని, ఇందుకు గాను సమాచార శాఖ కార్యాలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ను సీఎస్ శాంతికుమారి ఆదేశించారు.

రైతులకు అధిక రుణాలివ్వాలి..

వ్యవసాయంలో దేశంలో తెలంగాణ అగ్రగామి

డెయిరీ రంగం బలోపేతానికి కృషి చేయాలి

బ్యాంకర్లకు మంత్రి నిరంజన్ రెడ్డి సూచన

హైదరాబాద్, మార్చి 21 (మనం న్యూస్): రైతులకు అధిక రుణాలిచ్చి ప్రోత్సహించాలని వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి బ్యాంకర్లకు విన్నవించారు. మంగళవారం హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనతి కాలంలోనే తెలంగాణ దేశ వ్యవసాయరంగంలో అగ్రగామిగా ఎదిగిందన్నారు.రాష్ట్రంలో వ్యవసాయరంగ అభివృద్ధితో పంట ఉత్పత్తులు భారీగా పెరిగాయని, అందుకు తగ్గట్లుగా ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు విరివిగా రుణాలివ్వాలని కోరారు. రాష్ట్రంలో పంటల మార్పిడికి శ్రీకారం చుట్టినట్లు వివరించారు. ఇందులో భాగంగానే ప్రభుత్వం ఆయిల్పామ్ సాగును ప్రోత్సహిస్తుందన్నారు. బ్యాంకర్లు ఆయిల్ ఫామ్ సాగుకు రుణాలు అందింలని సూచించారు.డెయిరీ రంగం బలోపేతం చేసేందుకు అధ్యయనం చేసి ప్రణాళికాబద్ధంగా సహకరించాలన్నారు. బ్యాంకులు కేవలం పట్టణాలలోని ఆస్తులు, భూములనే ప్రామాణికంగా తీసుకుంటున్నాయన్నారు. ఈ విధానాన్ని మార్చుకోవాలని సూచించారు. విదేశాలకు వెళ్లే విద్యార్థులకు ఇచ్చే విదేశీ విద్య బ్యాంకు రుణాల గరిష్ట పరిమితిని రూ.7.5 లక్షల నుంచి పెంచాలన్నారు. తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయ అనుకూల విధానాల మూలంగా గ్రామీణ ప్రాంతాల భూముల పెరిగిన ధరలను పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. 2022 – 23 సంవత్సరానికి గాను వ్యవసాయ రంగానికి బ్యాంకులు ఇచ్చే రుణాల లక్ష్యంలో 62 శాతమే పూర్తయిందని, ఈ విషయంలో బ్యాంకులు మరింత ఉదారంగా వ్యవహరించాలన్నారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావు, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, ఆర్థిక శాఖ కార్యదర్శి రొనాల్ రాస్, ఎస్ఎల్బీసీ అధ్యక్షుడు అమిత్ జింగ్రాన్, జీఎం నాబార్డ్ డాక్టర్ వై.హరగోపాల్, ఆర్బీఐ డీజీఎం కేఎస్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

కవర్లలో పాత ఫోన్లతో.. ఈడీ విచారణకు హాజరైన ఎమ్మెల్సీ కవిత

న్యూఢిల్లీ, మార్చి 21: ఢిల్లీ మద్యం కేసులో భారాస ఎమ్మెల్సీ కవిత మూడోసారి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ముందు హాజరయ్యారు. విచారణకు ఆమె రావడం వరుసగా ఇది రెండోసారి. సోమవారం 10 గంటలపాటు విచారించిన ఈడీ.. మంగళవారం కూడా రావాలని కోరడంతో కవిత విచారణకు హాజరయ్యారు. ఈడీ కార్యాలయానికి వెళ్లే ముందు ఆమె తన పాత మొబైళ్లను మీడియా ఎదుట ప్రదర్శించారు. కవర్లలో వాటిని తీసుకెళ్తున్నట్లు చూపించారు. 10 మొబైళ్లను కవిత వినియోగించారని ఛార్జీట్లో ఈడీ పేర్కొన్న నేపథ్యంలో.. విచారణకు ఆమె తన పాత ఫోన్లను తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. మరోవైపు ఈడీ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున పోలీసులను మోహరించారు. దీంతో పాటు ఢిల్లీలోని సీఎం కేసీఆర్ నివాసం వద్దకు భారీగా భారాస కార్యకర్తలు చేరుకున్నారు.

10 ఫోన్లను జమ చేస్తున్నా: ఈడీ అధికారికి కవిత లేఖ

తాను ఈడీ విచారణకు పూర్తిగా సహకరిస్తున్నానని కవిత తెలిపారు. ఈ మేరకు ఈడీ అసిస్టెంట్ డైరెక్టర్ జోగేంద్రకు ఆమె లేఖ రాశారు. ఈడీ ఆరోపించిన తన 10 ఫోన్లను ఐఎంఈఐ నంబర్లతో సహా జమ చేస్తున్నట్లు కవిత పేర్కొన్నారు. ఒక మహిళ స్వేచ్ఛకు భంగం కలిగించేలా తన మొబైల్ ఫోన్లను కోరారని.. అయినా తాను ఉపయోగించిన అన్ని ఫోన్లు జమ చేస్తున్నట్లు తెలిపారు. దర్యాప్తునకు సంబంధించిన వాస్తవ విరుద్ధమైన అంశాలను మీడియాకు ఇస్తున్నారని లేఖలో కవిత ఆరోపించారు.

తెలంగాణలో నిత్య వసంతం..

ఉగాది శుభాకాంక్షలు తెలిపిన సీఎం కేసీఆర్

హైదరాబాద్, మార్చి 21 (మనం న్యూస్): రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి కేసీఆర్ శోభకృత్ నామ ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. వ్యవసాయ సంవత్సరంగా పరిగణించే ఈ ఉగాది రైతులకు, ప్రజలకు అన్ని రంగాల్లో శుభాలను చేకూర్చాలి అని సీఎం ఆకాంక్షించారు. తాగు, సాగునీరు, పచ్చని పంటలతో తెలంగాణలో నిత్య వసంతం నెలకొంది అని తెలిపారు. వ్యవసాయ రంగ అభివృద్ధితో అనుబంధ రంగాలు, వృత్తులు బలపడి రాష్ట్రంలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పరిపుష్టమైంది. తెలంగాణ ప్రగతి దేశానికే ఆదర్శంగా నిలిచింది. శోభకృత్ నామ సంవత్సరంలో తెలంగాణతో పాటు దేశం మరింత అభివృద్ధి సాధించాలి అని కేసీఆర్ ఆకాంక్షించారు.

జీహెచ్ఎంసీ పరిధిలో 1,540 ఆశా పోస్టుల భర్తీ

గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం

హైదరాబాద్, మార్చి 21 (మనం న్యూస్): జీహెచ్ఎం) పరిధిలో నిరుద్యోగులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీపికబురు అందించింది. హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల్లో 1,540 ఆశావర్కర్ల భర్తీకి పచ్చజెండా ఊపింది. ఈ మేరకు వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి ఎస్ఏఎం రిజ్వీ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులను ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్ రావు ట్విటర్లో షేర్ చేస్తూ సీఎం కేసీఆర్ సారథ్యంలో రాష్ట్రంలో ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ బలోపేతానికి మరో అడుగు పడినందుకు హర్షం ప్రకటించారు. జీహెచ్ఎంసీ పరిధిలో 1,540 మంది ఆరోగ్య సంరక్షణ కార్యకర్తల భర్తీకి ప్రభుత్వం గ్రీన్సిగ్నల్ ఇచ్చిందని పేర్కొన్నారు. రిజ్వీ జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం.. హైదరాబాద్లో 323 పోస్టులను భర్తీ చేయనుండగా.. మేడ్చల్ జిల్లాలో 974, రంగారెడ్డి జిల్లాలో 243 మంది ఆశావర్కర్ల పోస్టులను భర్తీ చేయనున్నారు. ఈ భర్తీ ప్రక్రియను కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం జిల్లా నియామక కమిటీల ద్వారా భర్తీ చేస్తారు.

అడవులను సంరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత

మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

నిర్మల్, మార్చి 21 (మనం న్యూస్): మానవ మనుగడలో అడవుల పాత్ర ఎంతో కీలకమైందని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక, పర్యావరణ అభివృద్ధికి అడవులు ఎంతో అవసరమని తెలియజేయడమే ప్రపంచ అటవీ దినోత్సవం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రపంచ అటవీ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్మల్ జిల్లా కేంద్రంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీని మంత్రి జెండా ఊపి ప్రారంభించారు. జిల్లా అటవీ శాఖ కార్యాలయం నుంచి ప్రొఫెసర్ జయశంకర్ చౌరస్తా వరకు ఈ ర్యాలీ నిర్వహించారు. అనంతరం గండిరామన్న హరితవనంలో మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి మొక్కలు నాటారు. పార్క్‌లో మంత్రి కూడా సైక్లింగ్ చేశారు.భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందించాలనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ జంగల్ బచావో – జంగల్ బడావో నినాదంతో 2015 సంవత్సరంలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా హరితహారం కార్యక్రమాన్ని ప్రారంభించారని మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి తెలిపారు. కేవలం ఎనిమిదేండ్లలోనే 273 కోట్లకుపైగా మొక్కలను నాటి అనుకున్న లక్ష్యాన్ని అధిగమించామని పేర్కొన్నారు. తెలంగాణలో 2015 నుంచి 2021 సంవత్సరాల మధ్య పచ్చదనం శాతం 7.70% పెరిగిందని వెల్లడించారు.అడవుల పరిరక్షణ కోసం తెలంగాణ ప్రభుత్వం తీసుకొన్న చర్యల ఫలితంగా వన్య మృగాల సంఖ్య గణనీయంగా వృద్ధి చెందిందని మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి వెల్లడించారు. కవ్వాల్, అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ప్రాంతాల్లో పులుల సంఖ్య పెరిగిందన్నారు. పొరుగున ఉన్న మహారాష్ట్రలోని తడోబా–అంధేరి టైగర్ రిజర్వ్ నుంచి పులులు మన అవాసాలకు వస్తున్నాయని, ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కవ్వాల్ టైగర్ జోన్‌తో పాటు, ప్రాణహిత, పెన్‌గంగ సరిహద్దు ప్రాంతాల్లో పులుల సంచారం బాగా పెరిగిందని చెప్పారు. అడవులను సంరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, అడవులను నరికి వేస్తే భవిష్యత్ కాలంలో దుష్పరిణామాలు ఎదుర్కోవలసివస్తుందని,ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి అడవులను కాపాడుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణకు విద్యార్థుల్లో అవగాహన పెరగటం చాలా అవసరం అని, తద్వారా వారు మిగతా సమాజానికి సంధానకర్తల్లా పనిచేస్తారని అన్నారు.

పేపర్ లీక్ కేసు సీబీఐకి ఇవ్వాలి

ప్రొఫెసర్ కోదండరాం



హైదరాబాద్, మార్చి 21 (మనం న్యూస్): పేపర్ లీక్ కేసు సిట్‌కు ఇవ్వడం వల్ల ఎలాంటి లాభం లేదని.. సీబీఐకి ఇవ్వాలని ప్రొఫెసర్ కోదండరాం డిమాండ్ చేశారు. పేపర్ లీకేజ్ వ్యవహారం అనేది కేవలం ప్రవీణ్, రాజశేఖర్ది కాదని.. పేపర్ సెట్టింగ్‌కి, ప్రింటింగ్‌కు ఛైర్మన్‌ది బాధ్యత అని అన్నారు. తమకు వచ్చిన నోటీసులకు వెనక్కు తీసుకోవాలని కోరారు. సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపితే.. తమ ఆధారాలు సమర్పిస్తామని చెప్పారు. బలమైన హస్తం లేకుండా పేపర్ లీకేజ్ కాదని.. కేవలం ఇద్దరు కలిసి ఈ పేపర్ని లీక్ చేయలేదని అభిప్రాయపడ్డారు. పేపర్ లీకేజ్ని అరికట్టడం కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలని పేర్కొన్నారు. చాలా సింపుల్‌గా మెటీరియల్ ఇస్తాం, ఫుడ్ పెడతాం అంటే కుదరదన్న కోదండరాం.. ఈ వ్యవహారానికి నైతిక బాధ్యత వహిస్తూ జనార్ధన్ రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది నీళ్ళు, నిధులు, నియామకాలు వల్ల అని.. కానీ అవన్నీ దారితప్పాయని మండిపడ్డారు. దీనికి పూర్తి బాధ్యత కేసీఆర్ది అని, మొత్తం అధికారాలు ఆయన దగ్గరే ఉన్నాయని ఆరోపించారు. సొంతంగా అధికారాలు చెలాయించే అధికారం ఏ అధికారికి లేదన్నారు. నాకేం సంబంధం అంటూ తప్పించుకొనే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందరం కలిసి కొట్టాడాలి, పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ పోరాటంలో ప్రజలందరిని భాగస్వామ్యం చేయాలన్నారు. మీ పైసలు గెలుస్తాయో.. మా పోరాటాలు గెలుస్తాయో చూద్దామని సవాల్ విసిరారు.ఈ టీఎస్పీఎస్సీ ప్రశ్నాపత్రం వ్యవహారం కేవలం ఇద్దరు వ్యక్తుల సమస్య కాదన్న కోదండరాం.. అందులో పాలకులకు సంబంధం ఉందని చెప్పారు. సీఎం కేసీఆర్ కూడా ఈ లీకేజీ ఘటనకు నైతిక బాధ్యత వహించాల్సిందేనన్నారు. కేసీఆర్ సర్కార్ 30 లక్షల మంది నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతోందని ఆరోపించారు. ప్రభుత్వ అరాచకాలపై ఐక్యంగా ఉద్యమం చేసి తీరుతామని ప్రకటించారు.

మా జట్టుకు బెదిరింపులు వచ్చాయి..

అయినా అప్పుడు మేం వచ్చాం: అఫ్రిది

ఇస్లామాబాద్: ఆసియా కప్ 2023 వేదికపై సందిగ్ధత కొనసాగుతోంది. తటస్థ వేదికపై ఆడేందుకు బీసీసీఐ ఆసక్తి చూపుతుండగా.. తమ దేశంలోనే టోర్నీని నిర్వహిస్తామని పాక్ కూడా మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తోంది. అయితే, ఆసియా క్రికెట్ కౌన్సిల్ మాత్రం తుది నిర్ణయం వెలువరించలేదు. నిర్వహిస్తే పాక్‌లో పెట్టాలని లేకపోతే శ్రీలంకలోనైనా టోర్నమెంట్‌ను నిర్వహించాలని మాజీ పేసర్ షోయబ్ అక్తర్ సూచించాడు. మరోవైపు పీసీబీ మాజీ ఛైర్మన్ రమీజ్ రజా మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ వేదికను తరలించకూడదని చెప్పాడు. ఈ క్రమంలో పాక్ మాజీ కెప్టెన్ షాహిద్ అఫ్రిది మాత్రం కీలక విషయాలను గుర్తుచేశాడు. గతంలో తమ జట్టుకూ ఓ భారత అభిమాని నుంచి బెదిరింపులు వచ్చినా.. తాము వెనకడుగు వేయలేదని చెప్పాడు.''ఆసియా కప్ టోర్నీకి ఎవరు రావొద్దన్నారు..? భారత్ వద్దనుకుంది. ఆసియా కప్ కోసం టీమ్‌ఇండియా రావాలని భావిస్తే మేం చాలా జాగ్రత్తగా చూసుకుంటాం. అందులో ఎలాంటి అనుమానాలు అవసరం లేదు. మీరు భారత జట్టును పంపండి. వారిని సాదరంగా ఆహ్వానిస్తాం. ఎలాంటి ఇబ్బంది ఉండదు. గతంలో మా జట్టుకు కూడా బెదిరింపులు వచ్చాయి. తమ దేశంలోకి అనుమతించేదిలేదని ముంబయి నుంచి ఓ అభిమాని హెచ్చరించాడు. అయితే, వాటన్నింటినీ పక్కన పెట్టేసి మరీ బాధ్యతగా వ్యవహరించిన మా ప్రభుత్వం టీమ్‌ను భారత్‌కు పంపించింది. మేం వచ్చి ఆడాం. బెదిరింపులు అనేవి మా మధ్య సంబంధాలను నాశనం చేయలేవు'' అని అఫ్రిది తెలిపాడు.2005లో పాకిస్థాన్ జట్టు భారత్ పర్యటనకు వచ్చింది. అప్పుడు అద్భుతమైన జ్ఞాపకాలు ఉన్నాయని అఫ్రిది వెల్లడించాడు. ''పాకిస్థాన్‌కు భారత్ జట్టు వస్తే అద్భుతంగా ఉంటుంది. దీనివల్ల క్రికెట్లో ముందడుగు పడేందుకు సాయపడుతుంది. ఇదేమీ తరతరాల యుద్ధం కాదు. ఉత్తమ సంబంధాలు ఉండాలని మేం కోరుకుంటున్నాం. గతంలో మా జట్టు భారత్‌కు వచ్చినప్పుడు ఎన్నో మధుర జ్ఞాపకాలు ఉన్నాయి. 2005 సీజన్‌లో సిరీస్ కోసం భారత్లో పర్యటించాం. హర్భజన్, యువరాజ్తో కలిసి షాపింగ్, హోటళ్లకు వెళ్లడం బాగుంది. ఎవరూ కూడా డబ్బులు అడగలేదు. ఇదే రెండు దేశాల మధ్య ఉన్న చక్కని సంబంధాలకు నిర్వచనం'' అని షాహిద్ వివరించాడు.

దిగజారిన నాదల్.. 18 ఏళ్లలో ఇదే తొలిసారి

స్పెయన్: స్పెయిన్ బుల్.. టెన్నిస్ స్టార్ రఫేల్ నాదల్ 18 ఏళ్ల తర్వాత టాప్-10 ర్యాంకింగ్స్ నుంచి దిగువకు పడిపోయాడు. గాయం కారణంగా జనవరి నుంచి ఆటకు దూరంగా ఉన్న నాదల్ క్రమేపీ ర్యాంకింగ్స్‌లో దిగజారుతూ వచ్చాడు. తాజాగా ఇండియన్ వెల్స్ టెన్నిస్ టోర్నీ ముగిసిన తర్వాత విడుదల చేసిన పురుషుల టెన్నిస్ ర్యాంకింగ్స్‌లో నాదల్ 13వ స్థానంలో నిలిచాడు.కాగా 2005లో తొలిసారి టెన్నిస్లో టాప్-10లోకి ఎంటర్ అయిన నాదల్ అప్పటినుంచి 18 ఏళ్ల పాటు టాప్-10లోనే కొనసాగాడు. ఒక రకంగా ఇన్నేళ్లపాటు టాప్-10లో కొనసాగడం కూడా నాదల్కు రికార్డే. గతంలో 209 వారాల పాటు నెంబర్వన్గా ఉండి చరిత్ర సృష్టించిన నాదల్ ఐదుసార్లు నెంబర్వన్ ర్యాంక్తో ఏడాదిని ముగించాడు. నాదల్ తర్వాత జిమ్మీ కానర్స్ 15 ఏళ్ల పాటు టాప్-10లో కొనసాగాడు. ప్రస్తుతం నాదల్, జొకోవిచ్తో కలిసి 22 గ్రాండ్స్లామ్ టైటిల్తో సంయుక్తంగా కొనసాగుతున్నాడు.ఈ ఏడాది ఆస్ట్రేలియన్ ఓపెన్లో రెండో రౌండ్లో వెనుదిరిగిన నాదల్ అనంతరం తుంటి గాయం బారిన పడ్డాడు. గాయం నుంచి నుంచి కోలుకున్న నాదల్ వచ్చే నెలలో జరగనున్న మాంటే కార్లో టెన్నిస్ టోర్నమెంట్లో బరిలోకి దిగే అవకాశం ఉంది. ఈ టోర్నీలో నాదల్కు మంచి రికార్డు ఉంది. ఇప్పటివరకు 11సార్లు మాంటే కార్లో టైటిల్ నెగ్గిన నాదల్ ఓపెన్ శకంలో 2005 నుంచి 2012 వరకు వరుసగా ఎనిమిది సార్లు టైటిల్ నెగ్గి చరిత్ర సృష్టించాడు.ఇక ఇండియన్ వెల్స్ టోర్నీలో విజేతగా నిలిచిన స్పెయిన్ యువ సంచలనం కార్లోస్ అల్కరాజ్ ప్రపంచ టెన్నిస్ ర్యాంకింగ్స్లో నెంబర్వన్గా అవతరించాడు.ఇండియన్ వెల్స్ ఓపెన్ ఏటీపీ మాస్టర్స్-1000 టోర్నీలో 19 ఏళ్ల అల్కరాజ్ తొలిసారి విజేతగా అవతరించాడు. పురుషుల సింగిల్స్ ఫైనల్లో టాప్ సీడ్ అల్కరాజ్ 6-3, 6-2తో ప్రపంచ ఐదో ర్యాంకర్ డానిల్ మెద్వెదెవ్ (రష్యా)పై గెలుపొందాడు.ఈ టోర్నీకి ముందు సెర్బియా స్టార్ జొకోవిచ్ టాప్ ర్యాంక్లో ఉన్నాడు. కోవిడ్ టీకా వేసుకోని విదేశీయులకు అమెరికాలో ప్రవేశం లేకపోవడంతో జొకోవిచ్ ఈ టోర్నీకి దూరం కావాల్సి వచ్చింది. 7,160 పాయింట్లతో జొకోవిచ్ రెండో ర్యాంక్కు పడిపోయాడు. సోమవారం మొదలైన మయామి ఓపెన్ టోర్నీలోనూ అల్కరాజ్ విజేతగా నిలిస్తేనే నంబర్వన్ ర్యాంక్ను నిలబెట్టుకుంటాడు. లేదంటే ఏప్రిల్ 3న విడుదల చేసే ర్యాంకింగ్స్లో జొకోవిచ్ మళ్లీ టాప్ ర్యాంక్ను దక్కించుకుంటాడు.

మరో 10 రోజుల్లో క్రికెట్ పండుగ..

ఆన్‌లైన్‌లో టికెట్లు ఇలా బుక్ చేసుకోవచ్చు

న్యూఢిల్లీ: ఐపీఎల్-2023 సీజన్‌కు కౌంట్‌డౌన్ మొదలైంది. మరో 10 రోజుల్లో క్రికెట్ పండుగ ప్రారంభంకానుంది. డిఫెండింగ్ ఛాంపియన్స్ గుజరాత్ టైటాన్స్, చెన్నై సూపర్ కింగ్స్ మధ్య మార్చి 31న జరిగే మ్యాచ్‌తో ఐపీఎల్ 16వ ఎడిషన్ ప్రారంభమవుతుంది. మార్చి 31 నుంచి మే 28 వరకు జరిగే ఈ క్రికెట్ సంబరంలో మొత్తం 70 మ్యాచ్‌లు జరుగనున్నాయి. ప్రతి జట్టు సొంత మైదానాల్లో 7 మ్యాచ్‌లు ఆడనుండటంతో ఈసారి మ్యాచ్‌లను ప్రత్యక్షంగా వీక్షించేందు భారీ సంఖ్యలో అభిమానులు మైదానాలకు తరలిరావచ్చని నిర్వహకులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో టికెట్లకు భారీగా డిమాండ్ పెరుగనుంది. దీంతో అభిమానులు టికెట్ల కోసం ముందుగానే ఎగబడుతున్నారు.ఈ సీజన్‌కు సంబంధించి ఆన్‌లైన్‌లో బుకింగ్ సేవలను పేటీఎమ్ ఇన్‌సైడర్.ఇన్, బుక్ మై షో, టికెట్‌జీనీ సంస్థలు అందిస్తున్నాయి. ఆయా ఫ్రాంచైజీల అధికారిక వెబ్‌సైట్ల ద్వారా కూడా టికెట్లు బుక్ చేసుకోవచ్చు. టికెట్ల ధరలు రూ. 500 నుంచి ప్రారంభమయ్యే అవకాశం ఉంది (వెన్యూని బట్టి టికెట్ ధర నిర్ణయించబడుతుంది). వెబ్‌సైట్ లేదా సంబంధిత యాప్‌ల ద్వారా టికెట్లను కొనుగోలు చేయవచ్చు. బుకింగ్ కన్ఫర్మేషన్ అయిన 72 గంటల తర్వాత టికెట్ హార్డ్ కాపీని ఆన్‌లైన్‌లోనే పొందవచ్చు.

'యో-యో' టెస్టుపై సెహ్వాగ్ కీలక వ్యాఖ్యలు

అప్పుడు దాన్ని తప్పనిసరి చేసిఉంటే.. చాలా మంది దిగ్గజాలు ఫెయిలై ఉండేవాళ్లు

న్యూఢిల్లీ: ఆటగాళ్ల ఫిట్‌నెస్‌కు ప్రాధాన్యతనిస్తూ.. 'యో-యో' టెస్టును ఇటీవల బీసీసీఐ తిరిగి ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. దీంతోపాటు ఎంపిక ప్రక్రియలో డెక్సా(బోన్ స్కాన్ టెస్టు)ను తప్పని సరి చేసింది. అయితే ఈ పరీక్షలపై మాజీ డ్యాషింగ్ ఓపెనర్ సెహ్వాగ్ మరోసారి విమర్శలు గుప్పించాడు. తాము క్రికెట్ ఆడే సమయంలో యో-యోను తప్పనిసరి చేసి ఉంటే.. చాలా మంది దిగ్గజ ఆటగాళ్లు టీమ్‌ఇండియాలో భాగమయ్యేవారు కాదని పేర్కొన్నాడు. 'యో-యో టెస్టులో విఫలమైతే.. టీమ్‌లో మీకు చోటు దక్కదు. మా సమయంలో ఇలాంటి పరీక్షలు పెట్టి ఉంటే.. చాలా మంది దిగ్గజాలు ఫెయిల్ అయ్యేవాళ్లు. దీంతో వారు టీమ్‌ఇండియాకు దూరమయ్యేవారు' అంటూ సెహ్వాగ్ ఓ ఛానల్‌తో మాట్లాడుతూ అన్నాడు. 'మేం క్రికెట్ ఆడే సమయంలో.. నైపుణ్యాలపైనే దృష్టి ఉండేది. మ్యాచ్‌లను ఎవరు గెలిపిస్తారు.. ? ఎవరు బాగా రాణిస్తారు లేదా ఎవరు ఎక్కువ పరుగులు చేస్తారు? ఇలాంటి విషయాలపైనే దృష్టి ఉండేది. మీకు బాగా పరుగెత్తే వారు కావాలంటే..వారిని మారథాన్లలో నడిపించండి. ఆటగాళ్లంతా నైపుణ్యాలు మెరుగుపర్చుకోవడం పై దృష్టి పెట్టాలని.. జిమ్‌లలో వెయిట్ లిఫ్టింగ్‌లపై కాదని సెహ్వాగ్ సూచించాడు. జిమ్‌లలో చేసే కసరత్తులతో గాయాలబారిన పడే అవకాశముందని చెప్పాడు. 'మా సమయంలో బౌలింగ్, బ్యాటింగ్, ఫీల్డింగ్ ఏదైనా.. ప్రాక్టీస్ చేయడం, నైపుణ్యాలను మెరుగుపర్చుకో వడంపైనే దృష్టి ఉండేది. కెరీర్ను ఉత్తమంగా తీర్చిదిద్దుకునేం దుకు జిమ్ ముఖ్యమైనదే.. అయితే అది ఒక్కొ క్కరికి భిన్నంగా ఉంటుంది. మీ శరీరం సహక రిస్తే చేయండి. మీకు ఇతర సమస్యలు ఉంటే.. జిమ్కు పరిమితులు విధించండి. నైపుణ్యాలే ఇక్కడ ముఖ్యం' అంటూ సెహ్వాగ్ తన అభిప్రాయాలను తెలిపాడు.

ఓటమితో ముగింపు.. ఆర్సీబీకి తప్పని నిరాశ

ముంబయి: వుమెన్స్ ప్రీమియర్ లీగ్‌లో భాగంగా ముంబై ఇండియన్స్ తమ లీగ్ దశను విజయంతో ముగిస్తే.. ఆర్సీబీ మాత్రం ఓటమితో ఇంటిబాట పట్టింది. ఇప్పటికే ప్లేఆఫ్ బెర్తులు ఖరారు కావడంతో మ్యాచ్‌కు పెద్దగా ప్రాధాన్యం లేకుండా పోయింది. అయినప్పటికి గెలుపుతో టోర్నీని ముగిద్దామని భావించిన ఆర్సీబీ వుమెన్స్‌కు నిరాశే ఎదురైంది. 129 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ముంబై ఇండియన్స్ 16.3 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి టార్గెట్‌ను అందుకుంది. తొలి వికెట్‌కు హేలీ మాథ్యూస్(24 పరుగులు), యస్తికా బాటియా(30 పరుగులు) 50 పరుగులు జోడించి జట్టుకు శుభారంభం అందించారు. అయితే స్వల్ప వ్యవధిలో ఇద్దరు ఔట్ అవ్వడం.. ఆ తర్వాత ముంబై వరుసగా వికెట్లు కోల్పోవడంతో ఆర్సీబీ ట్రాక్ ఎక్కినట్లే కనిపించింది. కానీ అమేలియా కెర్(31 నాటౌట్).. పూజా వస్త్రాకర్(19 పరుగులు) కీలక భాగస్వామ్యం ఏర్పరిచి జట్టును గెలిపించింది.ఆర్సీబీ బౌలింగ్‌లో కనికా అహుజా రెండు వికెట్లు తీయగా.. శ్రేయాంక్ పాటిల్, ఎల్లిస్ పెర్రీ, మేఘన్, ఆశా శోభనా తలా ఒక వికెట్ తీశారు. ఈ విజయంతో హర్మన్ సేన 8 మ్యాచ్లో ఆరు విజయాలతో 12 పాయింట్లతో టాప్ స్థానాన్ని సుస్థిరం చేసుకుంది. ఇక ఆడిన ఎనిమిది మ్యాచ్లో కేవలం రెండు విజయాలు మాత్రమే అందుకున్న ఆర్సీబీ పాయింట్ల పట్టికలో నాలుగో స్థానంలో నిలిచింది.అంతకముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఆర్సీబీ వుమెన్ నిర్ణీత 20 ఓవర్లలో ఎనిమిది వికెట్ల నష్టానికి 125 పరుగులు చేసింది. గుజరాత్ జెయింట్స్తో మ్యాచ్లో 36 బంతుల్లో 99 పరుగులతో విధ్వంసం సృష్టించిన సోఫీ డివైన్ మ్యాచ్లో డకౌట్గా వెనుదిరిగింది. ఎల్లిస్ పెర్రీ 29 పరుగులు, రిచా ఘోష్ 29 పరుగులు, స్మృతి మంధార 24 పరుగులు చేశారు. ముంబై ఇండియన్స్ వుమెన్ బౌలర్లలో అమేలియా కెర్ మూడు వికెట్లు తీయగా.. నట్-సివర్ బ్రంట్ రెండు, ఇసీ వాంగ్, సయికా ఇషాకీ చెరొక వికెట్ తీశారు.

ఫ్రాన్స్ ఫుట్‌బాల్ టీమ్ నూతన కెప్టెన్‌గా ఎంబాపె



ఫ్రాన్స్: ఫ్రాన్స్ ఫుట్బాల్ జట్టు నూతన కెప్టెన్గా పారిస్ సెయింట్-జర్మెన్ క్లబ్ ఫార్వర్డ్ ఆటగాడు కైలియన్ ఎంబాపె ఎంపికయ్యాడు. వ్యక్తిగత కోచ్ డిడియర్ డెష్చాంప్స్తో సంప్రదింపుల తర్వాత ఎంబాపే ఫ్రెంచ్ ఫుట్బాల్ టీమ్ పగ్గాలు చేపట్టేందుకు అంగీకరించాడు. ఈ విషయాన్ని ప్రముఖ ఫ్రెంచ్ దినపత్రిక ఇవాళ (మార్చి 21) వెల్లడించింది.దశాబ్దానికి పైగా ఫ్రాన్స్ కెప్టెన్‌గా వ్యవహరించిన లోరిస్ 2022 వరల్డ్ కప్ ఫైనల్లో అర్జెంటీనా చేతిలో ఓటమి అనంతరం కెప్టెన్సీకి రాజీనామా చేశాడు. లోరిస్ ఈ ఏడాది జనవరిలో ఫ్రాన్స్ సారథ్య బాధ్యతల నుంచి తప్పుకున్నప్పటి నుంచి ఆ స్థానం ఖాళీగా ఉండింది. తాజాగా ఎంబపే కెప్టెన్సీ చేపట్టేందుకు అంగీకరించడంతో చాలా రోజుల నెలకొన్న సందిగ్ధతకు తెరపడింది.మరోవైపు ఫ్రాన్స్ జట్టుకు వైస్ కెప్టెన్ ఎంపిక కూడా జరిగింది. సెంటర్ బ్యాక్ ప్లేయర్ రాఫేల్ వరేన్ స్థానంలో అటాకర్ ఆంటోనియో గ్రెజిమెన్ ఫ్రాన్స్ వైస్ కెప్టెన్గా నియమితుడయ్యాడు. వరల్ కప్ ఓటమి నేపథ్యంలోనే రాఫేల్ వరేన్ కూడా వైస్ కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పుకున్నాడు.కాగా, 66 మ్యాచ్లో ఫ్రాన్స్ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన 24 ఏళ్ల ఎంబాపె.. గత వరల్డ్కప్లో అద్భుతమైన ఆటతీరుతో ఫ్రాన్స్ను ఫైనల్కు చేర్చాడు. ఫైనల్లోనే రెచ్చిపోయిన ఎంబాపె హ్యాట్రిక్ గోల్స్ సాధించినప్పటికీ ఫ్రాన్స్ గెలవలేకపోయింది. ఫ్రాన్స్ 2018 వరల్డ్కప్ సాధించడంలోనూ ఎంబాపె కీలకపాత్ర పోషించాడు. ఎంబాపె కెప్టెన్గా తొలి మ్యాచ్ను యూరో 2024 క్వాలిఫయర్స్లో నెదర్లాండ్స్ ప్రత్యర్థిగా ఆడతాడు.

'ఆస్కార్'కు అందుకే వెళ్లలేదు..

తాను నిర్మించిన 'ఆర్ఆర్ఆర్' చిత్రంలోని 'నాటు నాటు' పాటకు 'ఆస్కార్' వరించినా ఆ వేడుకకు నిర్మాత డీవీవీ దానయ్య హాజరుకాకపోవడంపై ఇటీవల పలువదంతులు తెరపైకి వచ్చాయి. చిత్ర బృందం ఆయన్ను పట్టించుకోవడం లేదంటూ కొన్ని వెబ్‌సైట్లు కథనాలు రాశాయి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న దానయ్య ఆ వార్తలను ఖండించారు. తాను కనిపించకపో యినా తన పేరు వినిపిస్తే చాలనుకుంటానని, వ్యక్తిగతంగా పబ్లిసిటీ అంటే నచ్చదని, అందుకే ఆస్కార్‌కు వెళ్లలేదని స్పష్టం చేశారు. అనంతరం, రాజమౌళితో కలిసి చేసిన ప్రయాణాన్ని గుర్తుచేసుకున్నారు. ''2006 నుంచి రాజమౌళితో జర్నీ చేస్తున్నా. ఆ సమయంలోనే ఓ సినిమా చేయండంటూ కొంత మొత్తాన్ని అడ్వాన్స్‌గా ఇచ్చా. కొంతకాలం తర్వాత.. ''మర్యాద రామన్న' సినిమాని నిర్మిస్తారా?' అని ఆయన అడిగారు. నేను వద్ద ంటూనే భారీ బడ్జెట్ చిత్రాన్ని రూపొందించాలన్న మనసులో బయటపెట్టా. 'బాగా ఆలస్యమవుతుంది. ప్రస్తుతానికి రెండు సినిమాలు కమిట్ అయి ఉన్నా' అని ఆయన బదులిచ్చారు. దానికి నేను అంగీకరించా. అలా వచ్చింది ఈ 'ఆర్ఆర్ఆర్'. అటు నందమూరి ఫ్యామిలీ, ఇటు మెగా ఫ్యామిలీ హీరోలను కలిపి సినిమా చేసినందుకు రాజమౌళికి నేను రుణపడి ఉంటా. ఆయన కమిట్‌మెంట్ ఉన్న వ్యక్తి'' అని పేర్కొన్నారు.'ఆర్ఆర్ఆర్'కు ప్రముఖ హీరో చిరంజీవి కొంత పెట్టుబడి పెట్టారంటూ వచ్చిన వార్తలపై స్పందిస్తూ.. అవన్నీ రూమర్సేనంటూ తీవ్రంగా ఖండించారు. అలాంటి న్యూస్ ఎలా రాస్తారో అర్థంకాదన్నారు. తాను ఆ చిత్రాన్ని సుమారు రూ.400 కోట్ల బడ్జెట్ పెట్టి నిర్మించానని, ఫలితం విషయంలో చాలా సంతోషంగా ఉన్నానని తెలిపారు. 'ఆస్కార్' వేడుకకు హాజరయ్యేందుకు రూ. కోట్లు ఖర్చుపెట్టారనే విషయంపై మాట్లాడుతూ.. అందుకు తాను ఎలాంటి ఖర్చు చేయలేదని, రాజమౌళి ఖర్చు పెట్టారో లేదో తెలియదన్నారు. ఎక్కువమంది ప్రేక్షకులకు చేరేందుకు సినిమాను ఇక్కడ ప్రచారం చేసినట్టే రాజమౌళి అమెరికాలో ప్రమోట్ చేశారని అభిప్రాయపడ్డారు.

పబ్లిసిటీ ఇన్‌ఛార్జ్ ప్రమోద్ కుమార్ కన్నుమూత!

సీనియర్ పబ్లిసిటీ ఇన్ ఛార్జ్ వీరమాచనేని ప్రమోద్ కుమార్ (87) విజయవాడలో మంగళవారం కన్నుమూశారు. 38 సంవత్సరాల సినీ ప్రస్థానంలో ఆయన 300లకు పైగా చిత్రాలకు పబ్లిసిటీ ఇన్‌ఛార్జ్‌గా వ్యవహరించారు. అందులో 31 సినిమాలు శతదినోత్సవం జరుపుకున్నాయి. అలానే నటుడిగా కొన్ని చిత్రాలలో అతిథి పాత్రలు పోషించారు. మోహన్ బాబు 'దొంగ పోలీస్'తో పాటు 'గరం మసాలా' చిత్రాన్ని మిత్రులతో కలిసి నిర్మించారు. అలానే 'సుబ్బయ్య గారి మేడ' పేరుతో ఓ నవల రాశారు. ఆయన తన సినిమా అనుభవాలను 'తెర వెనుక తెలుగు సినిమా' పేరుతో గ్రంథస్థం చేశారు. ఇది రాష్ట్ర ప్రభుత్వ నంది పురస్కారానికి ఎంపికైంది. వ్యక్తిగా, కొడుకుగా, భర్తగా, తండ్రిగా ఆయన తన బాధ్యతలను నిర్వర్తించారని, తమ వంశ చరిత్ర విశిష్టతను అక్షరాలోకి మార్చి గ్రంథస్థం చేశారని ప్రమోద్ కుమార్ తనయుడు శ్రీనివాస్ రాయ్ తెలిపారు. ప్రమోద్ కుమార్‌కు ఓ కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

మనం సినిమా

రాజమౌళి నన్ను అవమానించాడు.. అలనాటి తార కాంచన వ్యాఖ్యలు

ప్రస్తుతం ఎక్కడ చూసిన రాజమౌళి పేరే వినిపిస్తోంది. ప్రపంచం మొత్తం ఆర్ఆర్ఆర్ గురించే చర్చించుకుంటున్నారు. దర్శకధీరుడు రాజమౌళి తెరకెక్కించిన ఆర్ఆర్ఆర్‌కు ఆస్కార్ అవార్డు రావడంతో సర్వత్రా ప్రశంసలు కురిపిస్తున్నారు. ఆర్ఆర్ఆర్‌ను రాజమౌళి తెరకెక్కించిన విధానం.. హీరోలుగా ఎన్టీఆర్, రామ్ చరణ్ నటనను పాన్ ఇండియా హిట్‌గా నిలిపింది. ఇప్పుడు ప్రపంచం మొత్తం రాజమౌళిని ప్రశంసిస్తుంటే అలనాటి అందాల తార కాంచన జక్కన్నపై సంచలన ఆరోపణలు చేశారు. రాజమౌళి తనను అవమానించాడని ఆమె ఆరోపించారు. ఒకప్పుడు అందాల తారగా కాంచన మెప్పించారు. ఎన్నో అద్భుతమైన సినిమాల్లో కాంచన నటించి అలరించారు. ప్రస్తుతం అడపాదడపాలు చేస్తున్నారు. ముఖ్యంగా విజయ్ దేవరకొండ నటించిన అర్జున్ రెడ్డిలో ఆమె నటించారు.తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. బాహుబలి కోసం రాజమౌళి నన్ను సంప్రదించారు. చిన్న పాత్రే అన్నారు. నేను సరే అని ఐదు లక్షలు రెమ్యునరేషన్ అడిగాను.. నాకు 5 లక్షలు ఇవ్వడానికి రాజమౌళి ఆలోచించాడు. ఆయనకు అది పెద్ద అమౌంట్ కాదు. కానీ నాకు ఇవ్వడానికి ఆలోచించాడు. అమౌంట్ ఎక్కువ అని భావించి నన్ను వద్దు అన్నాడు. అది భారీ అమౌంట్ కాదు కానీ తన లాంటి వాళ్లకు ఇస్తే సేవలు చేసుకుంటాము కదా అని ఆమె అన్నారు. అదే అమౌంట్ వయసైపోయిన హీరోలకు ఇస్తారు కదా.. అదే నాలాంటి వారికి కూడా ఇవ్వొచ్చు కదా.. నేను మిమల్ని విమర్శించడం లేదు. నాలాంటి ఆర్టిస్టుల కష్టాలను ఉద్దేశించి చెప్తున్నా అని అన్నారు కాంచన.

'కథ వెనుక కథ' విడుదల వాయిదా!

విశ్వంత్ దుద్దుంపూడి, శ్రీజిత గౌష్, శుభ శ్రీ ప్రధాన తారాగణంగా రూపొందిన చిత్రం 'కథ వెనుక కథ'. కృష్ణ చైతన్య దర్శకత్వంలో సంస్థ దండమూడి బాక్సాఫీస్ బ్యానర్‌పై అవనీంద్ర కుమార్ ఈ చిత్రాన్ని నిర్మించారు. క్రైమ్ సస్పెన్స్ థ్రిల్లర్ జోనర్‌లో రూపొందిన ఈ చిత్రాన్ని మార్చి 24న రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. అయితే ఇప్పుడు 'కథ వెనుక కథ' చిత్రం విడుదల వాయిదా పడింది. ఈ విషయాన్ని సహ నిర్మాత సాయి గొట్టిపాటి చెబుతూ, ''మా కథ వెనుక కథ చిత్రాన్ని మార్చి 24న రిలీజ్ చేయాలనుకున్నాం. అయితే కొన్ని అనివార్య కారణాలతో సినిమా రిలీజ్‌ను వాయిదా వేశాం. త్వరలోనే మంచి రిలీజ్ డేట్ చూసుకుని రిలీజ్ డేట్ అనౌన్స్ చేసి ప్రేక్షకుల ముందుకు తీసుకు వస్తాం'' అన్నారు.

చనిపోయే వరకూ కమెడియన్‌గానే ఉంటా: బ్రహ్మానందం

కృష్ణవంశీ దర్శకత్వంలో రూపొందిన సినిమా 'రంగమార్తాండ'. ఈ సినిమా ఉగాది కానుకగా రేపు (మార్చి 22) ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో బ్రహ్మానందం మాట్లాడారు. తాను చనిపోయేవరకూ కమెడియన్‌గానే అలరిస్తుంటానని చెప్పారు. కామెడీ బ్రాండెడ్ బ్రహ్మానందంగా ఉండడానికే తాను ఇష్టపడతానని తెలిపారు. ''బ్రహ్మానందం స్క్రీన్‌పై కనిపిస్తే, నవ్వడం అనేది కామన్ పాయింట్ అయిన రోజుల్లో కృష్ణవంశీ, ప్రకాశ్‌రాజ్ కలిసి మా ఇంటికి వచ్చారు. ఎవరైనా సరే నేల విడిచి సాము చేయకూడదు. నేను ఎన్ని వందల సినిమాలు చేసినా, ఎంత బాగా నవ్వించినా, నేను ఎప్పటికీ కమెడియన్‌నే. ఆ పరిధి దాటి నేను రాకూడదు. వచ్చినా చూడరు. సీరియస్‌గా నటించినా నవ్వే రోజులివి. అలాంటి పరిస్థితుల్లో జాతీయ అవార్డు అందుకున్న ఇద్దరు వ్యక్తులు వచ్చి నాకు ఒక పాత్ర గురించి చెబుతున్నారంటే నేను షాకయ్యా. ఇదొక అరుదైన అవకాశమని నేను ఫీలయ్యా. ఒక రోజు ప్రకాశ్‌రాజ్ ఫోన్ చేసి, 'అన్నయ్యా.. ఈ రోజు మీరు బాగా నటించారు. ఇప్పుడు మిమ్మల్ని అభినందించకుండా ఉంటే, ఆ కళామతల్లికి ద్రోహం చేసినట్లే' అని అన్నాడు. ప్రకాశ్‌రాజ్ అంతటి నటుడు నేను తర్వాత ఎప్పుడైనా కనిపిస్తే 'మీరు బాగా చేశార'ని చెప్పొచ్చు. కానీ, ప్రత్యేకంగా ఫోన్ చేసి అభినందించటం మామూలు విషయం కాదు. కృష్ణవంశీ కూడా అంతే. ఒక రోజు భోజనం కూడా తినే సమయం ఇవ్వకుండా ఒక పెద్ద సీన్ సింగిల్ టేక్‌లో చేయాలని చెప్పాడు. 'బ్రహ్మానందానికి ఈ పాత్ర ఇచ్చి కృష్ణవంశీ చెడగొట్టాడు' అని జనం ఎక్కడ అంటారేమోనని నా భయం. దాంతోనే ఒళ్లు దగ్గర పెట్టుకుని చేశా. ప్రకాశ్‌రాజ్ నటిస్తుంటే, ఒక్కోసారి సాధారణ ప్రేక్షకుడిలా చూస్తూ ఉండిపోయేవాడిని. మళ్లీ తేరుకుని షాట్‌లోకి వచ్చేవాడిని. ఏది ఎంతవరకూ కావాలో కృష్ణవంశీ, ప్రకాశ్‌రాజ్‌లకు బాగా తెలుసు. ప్రతి క్యారెక్టర్ ఆర్టిస్ట్ వీళ్లను చూసి నేర్చుకోవాలి. ఇందులో ఎలాంటి టెక్నికల్ షాట్స్ ఉండవు. జీవితాన్ని చూసినట్లు ఉంటుంది.'' అని బ్రహ్మానందం అన్నారు.ఇక తాజాగా విడుదలైన 'రంగమార్తాండ' ట్రైలర్ అందరినీ ఆకట్టుకుంటోంది. ఇందులో బ్రహ్మానందం తన నట విశ్వరూపాన్ని చూపారు. 'ఒంటరి జననం.. ఏకాకి మరణం' వంటి డైలాగులతో కంటతడి పెట్టించారు. ఎమోషన్స్‌తో నిండిపోయిన ఈ ట్రైలర్‌తో సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. భావోద్వేగాలకు పెద్దపీట వేస్తూ తెరకెక్కించిన ఈ సినిమాలో రమ్యకృష్ణ, ప్రకాశ్ రాజ్ ప్రధానపాత్రల్లో నటించారు. మరాఠీ భాషలో విడుదలై సూపర్ హిట్‌గా నిలిచిన 'నటసామ్రాట్' సినిమాను తెలుగులో 'రంగమార్తాండ' పేరుతో రీమేక్ చేశారు. ఈ సినిమాకు మ్యూజిక్ మ్యాస్ట్రో ఇళయరాజా సంగీతాన్ని అందించారు.

సెలబ్రిటీలపై అసత్య ప్రచారం..

సైబర్ క్రైమ్‌లో సినీనటి హేమ ఫిర్యాదు

సెలబ్రిటీలను టార్గెట్ చేస్తూ కొన్ని యూట్యూబ్ ఛానెళ్లు అసత్య ప్రచారం చేయడంపై సినీనటి హేమ మండిపడ్డారు. ఈ మేరకు యూట్యూబ్ ఛానెళ్లపై ఆమె సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మూడేళ్ల క్రితం వివాహ వార్షికోత్సంలో తన భర్తతో ఉన్న ఫొటోలు, వీడియోను ఇప్పుడు మరోసారి పోస్టు చేసి ఫేక్ థంబ్నైల్స్ పెట్టి అసత్య ప్రచారం చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. సెలబ్రిటీలను టార్గెట్ చేస్తూ అసత్య ప్రచారం చేస్తున్న యూట్యూబ్ ఛ